సూర్య
దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
శుక్రవారం | 15 | నవంబర్ | 2024 | పేజీలు : 23



## మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ మహిళా సభ్యురాలు లొంగుబాటు

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




3 లో



# కమనీయం... కార్తీకం!

నేడు కార్తీక పౌర్ణమి

ముస్తాబైన ఆలయాలు

దీపారాధన, ప్రత్యేక పూజలకు సన్నద్ధం

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, నవంబర్ 14: కార్తీక మాసం పవిత్రమైనది. దీపావళి తరువాత అదే స్థాయిలో జరుపుకునే పండుగ కార్తీక పౌర్ణమి. ఈ మాసంలో పూజలు, దాన ధర్మాలు, దీపారాధనలు, పురాణ శ్రవణంతో జన్మ జన్మల పాపాలు హరింప జేస్తాయని ప్రతీతి. శుక్రవారం నిర్వహించే కార్తీక పౌర్ణమికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఆలయాలు ముస్తాబయ్యాయి. దీపారాధనకు ప్రత్యేక పూజలు నిర్వహించేందకు అన్ని ఏర్పాట్లు చేశారు మిగతా 2లో..

---

ప్రత్యేక రథంలో

## గుట్ట పైకి వెంకన్న

ప్రారంభమైన బుగులోని జాతర



5 లో



## గ్రామాలలో అక్రమ పత్తి కొనుగోలు

వ్యాపారి నిలువు దోపిడి

క్వింటాల్ కు 20 కిలోల మోసం తిరగబడిన రైతులు

పోలీసులకు అప్పగించిన రైతులు

చిట్యాల, నవంబర్ 14 మేజర్ న్యూస్: రైతుల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుంటున్న వ్యాపారులు ఇదే అదనుగా పత్తి కొనుగోలలో మోసాలకు పాల్పడుతున్న ఒక వ్యాపారిని అడ్డుకున్న ఘటన గురువారం మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. గత నెల రోజులుగా మిగతా 2లో..

## కాజీపేట ఫాతిమా బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలన

'వేగంగా నిర్మాణ పనులు పూర్తి చేయాలి

'వరంగల్ ఎంపి డా కడియం కావ్య



5 లో

## కార్తీక మాసంలో పెరిగిన అయ్యప్ప మాల ధారణలు

కన్నెస్వామి మాలధారణలతో సందడిగా అయ్యప్ప ఆలయం



2 లో

# కలెక్టర్ ను కలిసిన నూతన అదనపు కలెక్టర్



మహబూబాబాద్ టౌన్, నవంబర్ 14,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా నూతన అదనపు కలెక్టర్ (రెవెన్యూ)గా కె.వీర బ్రహ్మాచారి బాధ్యతలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్క పులాబొకె ను అందజేశారు. గతంలో కె.వీర బ్రహ్మాచారి జయ శంకర్ భూపాలపల్లి, మెదక్, సూర్యాపేట, రెవెన్యూ డివిజనల్ అధికారిగా, నల్లగొండ జడ్పీ సీఈవోగా పనిచేశారు.

## కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్‌లు పారదర్శకత, బాధ్యత పాటించాలి

### అదనపు కలెక్టర్ అశోక్ కుమార్



భూపాలపల్లి రూరల్ నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య:ధాన్యం కొనుగోలులో కేంద్రాల ఇన్చార్జు పారదర్శ కత, బాధ్యత పాటించాలని అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ తెలిపారు.గురువారం అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ మల్హార్ మండలం, కొండంపేట కాటారం మం డలం, శంకరంపల్లి గ్రామాల ల్లో ధాన్యం కొనుగోలు కేం ద్రాలను తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్‌కు , రైతులకు విక్రయాల్లో పాటించాల్సి జాగ్రత్తలపై పలు సూచనలు చేశారు.రైతులు ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎదుర్కొనే సమస్య లను తెలుసుకోవాలని సూచించారు. కొలతలు నాణ్యత ప్రమాణాలను కచ్చితంగా పాటించడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రైతులు పంట ఉత్పత్తులు సురక్షితంగా విక్రయించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆయన ఆదేశించారు.ఈ తనిఖీలో జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## స్టెనో, టైపిస్ట్ పోస్ట్ కు దరఖాస్తు చేసుకోవాలి

దేవరుప్పుల నవంబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య):జనగామ జిల్లా కోర్టులో స్టెనో టైపిస్ట్ పోస్టుకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ పేర్కొంది. జిల్లా కోర్టులో జనరల్ కేటగిరిలో స్టెనోకం టైపిస్టు పోస్టు ఒకటి ఉన్నట్లు తెలిపారు. ఈ పోస్టుకు అర్హతలుగా డిగ్రీ ఆరట్స్ లేక సైన్స్ లేక కామర్స్ లేక లా చేసి ఉండాలన్నారు. 2024 సెప్టెంబరు ఒకటవ తేదీ నాటికి 34 సంవత్సరాలలోపు వయసు కలిగి ఉండాలని, అదేవిధంగా సాంకేతిక విద్యార్థులుగా షార్ట్ హ్యాండ్ లో, టైపు రైటింగ్ లోను, దాంతో పాటుగా కంప్యూటర్ పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. ఇతర వివరాలకు జిల్లా కోర్టు వెబ్ సైట్ ను పరిశీలించాలని, దరఖాస్తులు అందించేందుకు ఈనెల 20వ తేదీ ఆఖరి గడువుగా పేర్కొంటూ దరఖాస్తులు త్వరితగతిన పోస్ట్ ద్వారా గాని కొరియర్ ద్వారా గాని చైర్మన్, డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, న్యాయ సేవా సదన్, జిల్లా కోర్టు, జనగామ. చిరునామాతో అందించాలన్నారు.

# కమనీయం.... కార్తీకం!

మొదటి పేజీ తరువాయి..

గురువారం ఉమ్మడి జిల్లాలోని పలు కూడళ్ల వద్ద ఉసరి కాయలు, గుమ్మడి కాయలు, దీపంతలు, వత్తులు, బంతి , చేమంతి , గులాబీ పూలు, తదతర పూజా సామాగ్రి అమ్మకాలు జోరుగా సాగాయి.


**దీపారాధన, ప్రత్యేక పూజలకు సన్నద్ధం..**

కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపారాధన, ప్రత్యేక పూజలకు ఆలయ కమిటీలు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. కార్తీక పౌర్ణమి రోజు సత్యనారాయణ వ్రతాలు ఆలయాల్లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. కార్తీక పౌర్ణమి రోజు సత్యనారాయణ స్వామి వ్రతాన్ని చేసుకుంటే శుభం కలుగుతుందని భక్తులు భావిస్తారు. అంతేకాకుండా కార్తీక పౌర్ణమి వ్రతం గొప్ప వ్రతాల్లో ఒకటి గా ప్రసిద్ధి. చలిమిడి చేస్తారు. వేపుడు బియ్యం కాని, అటుకులు కానీ నైవేద్యంగా ఉపయోగిస్తారు. బలి చక్రవర్తి ఓ సారి శరీరమంతా మంటలు పుట్టాయి. అయితే ఆ రోజు ఆయన సంస్థాన వైద్యులు , ప్రత్యేక పురోహితులు సలహా మేరకు కార్తీక మాసం నాడు శివున్ని పూజించగా బలి చక్రవర్తి మంటలు పూర్తి గాతగ్గి పోయాయట. ఆ రోజు నుండి కార్తీక పౌర్ణమి వ్రతం ఆచరణలో ఉందని చెబుతారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా తులసీ కల్యాణం శుభ ప్రదమని చెబుతారు. కల్యాణ స్వరూపిణి, తులసి వల్ల వాతావరణం పవిత్రంగా ఉంటుంది. పాపి ఆలోచనను తొలగిస్తుంది. తులసి నారాయణుకి అత్యంత ప్రియం. తులసి వివాహం జరిపితే ఇంట్లిల్లి పాది సుఖ: శాంతులతో వర్ధల్లుతుంది.

# గ్రామాలలో అక్రమ పత్తి కొనుగోలు

మొదటి పేజీ తరువాయి..

మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలో పత్తి కొనుగోలుతో ఒక వ్యాపారి రైతులను నట్టేట ముంచుతున్నాడు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం క్వింటాల పత్తికి మద్దతు ధర రూ.7600 ఉండగా గ్రామాలలో దళారులు కింటాకు రూ.6 వేల నుంచి 6500 పెట్టి కొనుగోలు చేసి దోపిడీ చేస్తున్నారు. గ్రామంలో ఇప్పటి వరకు సుమారు వందలాది మంది రైతుల వద్ద పత్తి కొనుగోలు చేశాడు. రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకున్న ఆ వ్యాపారి కొనుగోలులో ఒక క్వింటాకు 24 కిలోలు తరుగు తీస్తూ మోసాలకు పాల్పడుతున్నారు. ఈ క్రమంలో గురువారం ఓ రైతు వద్ద పత్తి వ్యాపారి





కొనుగోలు చేస్తుండగా అనుమానం వచ్చిన రైతు మళ్లీ తూకం వేయగా క్వింటాకు 24 కిలోల మోసం జరిగినట్లు గుర్తించారు. దీంతో పలు రైతులకు విషయం చెప్పగా రవాణాకు సిద్ధంగా ఉన్న పత్తి వాహనాన్ని గాలి తీసి పోలీసులకు సమాచారం అందించారు. ఘటన స్థలికి వెళ్లిన పోలీసులు అక్రమ పత్తిపత్తి కొనుగోలు దారుడు జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం గుండ్లపడు గ్రామానికి చెందిన తూర్పాటి అశోక్ ను అదుపులో తీసుకున్నారు. ఈ విషయంపై స్థానిక పోలీసులను వివరణ కోరగా ఎస్సై శ్రావణ్ కుమార్ రేగొండ మండలం బుగులోని జాతర విధులలో ఉన్నందున పూర్తి సమాచారం తెలియ రాలేదు.

# కార్తీక మాసంలో పెరిగిన అయ్యప్ప మాల ధారణలు

**కన్నెస్వామి మాలధారనలతో సందడిగా అయ్యప్ప ఆలయం**

**రోజు రోజు పెరుగుతున్న అయ్యప్ప మాలదారులు**

**భగవంతున్ని స్మరించే దీక్షలు జీవితంలో భాగం కావాలి**

**ఆలయ వ్యవస్థాపకులు బ్రహ్మశ్రీ టి.ఆర్.బాలసుబ్రహ్మణ్యశర్మ**

వరంగల్ ప్రతినిధి నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం కార్తీక మాసంలో నూతన కన్నే స్వాములతో పాటు స్వామి మాలధారణలు గణనీయంగా పెరిగాయని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి ఆశ్రమ వ్యవస్థాపక నిర్వాహకులు బ్రహ్మశ్రీ టి.ఆర్.బాలసుబ్రహ్మణ్య శర్మ అన్నారు. నగరంలోని రంగసాయిపేట శ్రీ భద్రకాళి ఆలయం సమీపం లోని శ్రీ ధర్మశాస్త్ర గో సంరక్షణ చారిటబుల్ ట్రస్ట్ అయ్యప్ప భక్త సేవా శ్రమమం ఆలయంలో అయ్యప్ప స్వాములకు కార్తీకమాసం మాలధారణలు జరిగాయి. ప్రధాన అర్చకులు నిర్వాహకులు గణపతి శర్మ ఆధ్వర్యములో సుప్రభాతసేవ, ఆవుపాలు విశేష ద్రవ్యములచే అభిషేకం అలంకరణ,





నిత్యపూజ, మహా మంగళ కర్పూర నీరాజనం, మంత్రపుష్పం ఇత్యాధి పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామి ఆశ్రమ వ్యవస్థాపక నిర్వాహకులు బ్రహ్మశ్రీ టి.ఆర్.బాలసుబ్రహ్మణ్య శర్మ కన్నె స్వామితో మాల ధారణ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి దీక్షకు జ్యోతికి సంబంధం లేకుండా అయ్యప్ప మాలలు వేసుకుంటున్నారని అయ్యప్ప దీక్షకు శుభసూచకం అన్నారు. ఈ క్రమంలో స్వాములు మాలలు వేసుకుని తమ దీక్షలు పూర్తిచేసుకుని శబరి యాత్రకు వెళ్లి వస్తారని అప్పుడే వారి దీక్ష కంకణం పూర్తి అవుతుందని తెలిపారు. ఇప్పటినుంచి అయ్యప్ప స్వామి జ్యోతి కోసం డిసెంబర్ చివరి వారం వరకు మాల ధారనలు వేసుకోవచ్చుని ప్రస్తుతం వేసుకున్న మాల ధారణలో అధికంగా కొత్త స్వాములు రావడం చూస్తుంటే ఈసారి అయ్యప్ప స్వాములు ఎక్కువగా వేసుకున్నారని అన్నారు. భక్తులు ప్రతి సంవత్సరం అయ్యప్ప మాల వేసుకొని మండల దీక్షను నియమ నిబద్ధతతో భక్తి శ్రద్ధలతో పూర్తి చేసి అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని కోరుకున్నారు.



### గ్రూప్ 3 పరీక్ష నిర్వహణ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



భూపాలపల్లి రూరల్ నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: గ్రూప్ 3 పరీక్ష నిర్వహణపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ.గురువారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో పరీక్ష నిర్వహణకు విధులు కేటాయించిన డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూటు అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులతో ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 7 గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 17 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 3707 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరువుతున్నట్లు తెలిపారు. 17 మంది పరిశీలకులు, 34 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు, ఒక బయోమెట్రిక్ సూపర్ వైజర్ ను నియమించినట్లు తెలిపారు. ఈ నెల 17, 18 తేదీల్లో జరుగనున్న ఈ పరీక్ష 17వ ఉదయం, మధ్యాహ్నం ఉంటుందని, ఉదయం 8.30 గంటల నుండి, మధ్యాహ్నం 2 గంటల నుండి అభ్యర్థులను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతిస్తారని తెలిపారు.ప్రశాంత వాతావరణం కోసం అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ సమావేశంలో పరీక్ష జిల్లా నోడల్ అధికారి విజయలక్ష్మి, పోలీస్ నోడల్ అధికారి కిషన్, కో ఆర్డినేటర్ వెంకన్న, ఆర్టిఓ సంధాని, విద్యుత్తు శాఖ ఎస్ ఈ మల్చూర్, ఆర్డీఓ మంగిలాల్, కలెక్టరేట్ ఏఓ ఖాజా మోహినుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



### సీనియర్ జర్నలిస్ట్ ని పరామర్శించిన మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోధాభాస్కర్

నెల్లికుదురు నవంబర్ 14 మేజర్ న్యూస్(సూర్య): మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్టుచంద్రమౌళి కిడ్నీ సమస్యతో హైదరాబాదులోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారనితెలిసిగురువారం మాల మహానాడు జాతీయ కార్యదర్శి అశోదా భాస్కర్,మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు.అనంతరంఅశోధా భాస్కర్ మాట్లాడుతూ గత కొద్ది సంవత్సరాలుగామండలంలో అందరికీ సుపరిచితమైనవ్యక్తి అకస్మాత్తుగా అత్యవసర చికిత్సపొందవలసి రావడం దురదృష్టకరమని,అతని చికిత్స నిమిత్తం మండలంలోని ప్రముఖులు సహాయం చేయాలనిఅన్నారు.వారికి సహాయం చేయడం వల్ల కుటుంబానికి మేలు చేసిన వాళ్లమవుతామని అన్నారు.త్వరగా చికిత్స పూర్తి చేసుకొని ఇంటికి తిరిగి రావాలని ఆకాంక్షించారు.

# వికారాబాద్ కలెక్టర్ పై దాడి హేయమైన చర్య



### జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వడ్డేబోయిన శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ

### భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన

### నిరసన లో పాల్గొన్న జిల్లా ఉద్యోగులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్ 14,మేజర్ న్యూస్(సూర్య): వికారాబాద్ కలెక్టర్ శ్రీ ప్రత్ జైన్, ఇతర అధికారులపై దాడులు హేయమైన చర్య అని జిల్లా ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ వడ్డబోయిన శ్రీనివాస్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం, రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్, ట్రెస్సా, టీఎన్జీవోస్, పంచాయతీరాజ్ సెక్రటరీల సంఘం అన్ని ఉద్యోగ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహించారు.నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం పనిచేస్తున్న ఉద్యోగులపై దాడులు చేయడం మంచి పద్ధతి కాదని అన్ని వర్గాల వారితో ఉద్యోగులు సమన్వయంతో కలిసి పనిచేస్తున్నారని, జాయింట్ యాక్షన్ కమిటీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ అన్నారు.ఇలాంటి సంఘటనలు



పునరావృతం కాకుండా ఉద్యోగులందరూ ఐకమత్యంతో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ చైర్మన్ వడ్డబోయిన శ్రీనివాస్, జేఏసీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ రఫీ, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు భగవాన్ రెడ్డి, టీజీవో ఉపాధ్యక్షులు వేముల సురేష్, తాసిల్దారులు పవన్ కుమార్, రాజు, విజయ, నారాయణమూర్తి, భద్రకాళి, టీజీవో ప్రధాన కార్యదర్శి కొప్పు ప్రసాద్, టీజీవో సోమ్లా , రాజేంద్రప్రసాద్, నరసింహస్వామి, నాగ బ్రహ్మాచారి,పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ రంజిత్, ట్రెజరీ వెంకన్న, అన్ని విభాగాల ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ

# మహిళా సభ్యురాలు లొంగుబాటు

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ఖానాపురం నవంబర్ 14 సూర్య మేజర్ న్యూస్ : నిషేదిత సి.పి.ఐ మావోయిస్టు పార్టీ స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలు,దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ ,సౌత్ సబ్ జోనల్ బ్యూరోగా పనిచేస్తున్న కొడి మంజుల (46) ఆలియాస్ నిర్మల వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఎదుట గురువారం లొంగిపోయారు.ఈ లొంగుబాటుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ వివరాలు వెల్లడిస్తూ వరంగల్ జిల్లా,ఖానాపూర్ మండలం,బుధరావుపేట గ్రామానికి చెందిన కొడి మంజుల ఆలియాస్ నిర్మల తన తండ్రి అప్పటి పీపుల్స్వార్ దళానికి సానుభూతిపరుడిగా పనిచేయడంతో పాటు, అన్నయ్య కొడి కుమార స్వామి ఆలియస్ ఆనంద్, దగ్గర బంధువు కొడి వెంకన్న ఆలియాస్ గొపన్న నర్సంపేట దళ కమాండర్గా పనిచేసి ఇరువురు ఎదురుకాల్పుల్లో మరణించారు. వీరి మరణంతో పాటు, పీపుల్స్వార్ గ్రూప్ సిద్ధాంతాలకు ప్రభావితమైన కొడి మంజుల పదవ తరగతిలోనే తన చదువును మధ్యలోనే నిలిపివేసి 1994 సంవత్సరం, జనవరి నెలలో సిపిఐ(ఎం.ఎల్) పీపుల్స్వార్ గ్రూప్, నర్సంపేట దళంలో చేరి ఆజ్ఞాతంలోకి వెళ్ళింది. అప్పటి నుండి కొడి మంజుల 1996 సంవత్సరంలో చేర్యాల దళం పనిచేగా, 1999 సంవత్సరంలో నర్సంపేట దళ కమాండర్ పెరం బుచ్చయ్య అలియాస్ సురేందర్ను వివాహం చేసుకుంది. ఇదే సంవత్సరంలో ఏరియా కమిటీ మెంబర్గా బాధ్యతలు చేపట్టడంతో పాటు, కొడి మంజుల భర్త సురెందర్ 2000 సంవత్సరంలో పోలీసుల ఏదుట లొంగిపోయినాడు. కొడి మంజుల 2001 సంవత్సరంలో మాచర్ల ఏసోబు ఆలియాస్ జగన్ సారథ్యంలో ప్రెస్ టీం ప్రొటెక్షన్ ప్లాటూన్లో ఒక సంవత్సర కాలం పనిచేసి 2002 సంవత్సరంలో మహదేవపూర్ డిప్యూటీ దళ కమాండర్గా పనిచేసిన ఇదే సంవత్సరంలో డివిజినల్ కమిటీ మెంబర్ కుకటి వెంకటి ఆలియాస్ రమేష్తో వివాహమయింది. వైద్య చికిత్స కొసం మరో దళ సభ్యురాలితొ కల్సి భూపాల్పల్లి ప్రాంతానికి వచ్చిన కొడి మంజులను భూపాల్పల్లి పోలీసులు 2002, డిసెంబర్ 24వ తేదిన అరెస్టు చేసి జైలు తరలించారు. 2004 జైలు నుండి విడుదలైన కొడి మంజుల మరో మారు తిరిగి పీపుల్స్వార్ గ్రూప్తో సంబంధాలు కొనసాగిస్తూ ఆజ్ఞాతంలోకి వెళ్ళి మహదేవపూర్ దళ సభ్యురాలిగా బాధ్యతలు చేపట్టింది. 2005లో మహదేవపూర్,చేర్యాల,



మహారాష్ట్ర సిరోంచ డిప్యూటీ కమాండర్గా పనిచేసింది. 2007లో మణుగూరు దళకమాండర్గా పనిచేస్తున్న కొడి మంజుల మావోయిస్టు పార్టీ నాయకత్వం అదేశాల మేరకు దండకారుణ్య స్పెషల్ జోనల్ కమిటీ పరిధిలో ఏరియా కార్యదర్శి, వైద్య బృందానికి బాధ్యురాలిగా 2011 వరకు పనిచేసింది. 2012 దర్బా డివిజనల్ కమిటీ సభ్యురాలిగా పనిచేసి,మరోమారు పార్టీ అధిస్టానం అదేశాల మేరకు 2017లో బస్తార్ డివిజనల్ కమిటీ సభ్యురాలిగా బదిలీ చేయడంతో పాటు, మెబైల్ పోలిటికల్ స్కూల్ బాద్యురాలిగా పనిచేసి.2022లో స్పెషల్ జోనల్ కమిటీ సభ్యురాలిగా కొడిమంజుల బాధ్యతలు చేపట్టింది. కొడి మంజుల పాల్పడిన నేరాలుకొడిమంజల తెలంగాణ, ఛత్తీస్గడ్ ప్రాంతాల్లో పాల్పడిన నేరాల్లో నిందితురాలు. ఇందులో ప్రధానంగా 2013 సంవత్సరంలో దర్బా డివిజన్ పరిధిలోని జీరంఘాటి ప్రాంతంలో పోలీసులపై మావోయిస్టులతో కల్సి చేసిన దాడి చేసి 27 మంది పోలీసులను హత్య చేసిన సంఘటనతో పాటు, చిట్యాల నర్సంపేట, ఏటూరునాగారం, నెక్కొండ పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీసులపై జరిపిన కాల్పుల్లో కొడి మంజుల నిందితురాలు.2021 సంవత్సరంలో కొవిడ్కు గురైవ్వడంతో పాటు, పలు ఆరోగ్య సమస్యలు కారణంగా ఉద్యమంలో పాల్గోడంలోశరీరం సహకరించకపోవడం.అలాగే తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న పురావాస పథకాల ద్వారా ప్రశాంతవంతమైన వాతావరణంలో తన కుటుంబ సభ్యులతో జీవించే కారణంగా కొడిమంజుల లొంగిపోతున్నట్లుగా పోలీస్ కమిషనర్ ప్రకటించారు. ప్రభుత్వం ప్రకటించిన 20లక్షల రూపాయల రివార్డు చెక్కును పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా లొంగిపోయిన కొడిమంజులకు అందజేసారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ, సీఐ, ఎస్ఐ తదితరులు ఉన్నారు.

# ఓటరు నమోదు, సవరణల క్యాంపెయిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి



## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

జనగామ అర్బన్, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: ఈనెల 23, 24న నిర్వహించే ప్రత్యేక ఓటర్ నమోదు సవరణల క్యాంపెయిన్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వానా భాషా అన్నారు. గురువారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో ఎస్ఎస్ఆర్ 2025 కి సంబంధించిన కీలక నవీకరణలపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2024 ఫిబ్రవరిలో 7,48,570 మంది ఓటర్లతో పోలిస్తే ప్రస్తుతం జిల్లాలో 7,57,982 ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఇటీవల 9, 10వ తేదీల్లో నిర్వహించిన ఓటరు నమోదు క్యాంపెయిన్ లో జిల్లాలోని పోలింగ్ కేంద్రాలకు 505 దరఖాస్తులు వచ్చాయని వివరించారు. ఈ నెల 23, 24వ తేదీల్లోనూ ప్రత్యేక ఓటరు నమోదు క్యాంపెయిన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. కొత్త ఓటర్ల నమోదు, సవరణలు చేసుకోవచ్చని, బీఎల్ఓలు ఆయా పోలింగ్ కేంద్రాల్లో అందుబాటులో ఉంటారని, జిల్లా ప్రజలందరూ ఈ క్యాంపెయిన్ ను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు టీచర్స్ ఎంఎల్సి నియోజకవర్గంలో 1,067 దరఖాస్తులు అందగా, వాటిలో 819 దరఖాస్తులను ఆమోదించా మన్నారు. ఈ నెల 23న ముసాయిదా జాబితాను విడుదల చేసి, వచ్చే నెల డిసెంబరు 12వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎస్ఎస్ఆర్ 2025 కోసం సమగ్రమైన, ఖచ్చితమైన ఓటర్ల జాబితాను రూపొందించడంలో సహకరించాలని వివిధ పార్టీల ప్రతినిధులను కోరారు. సమావేశంలో ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి. భాస్కర్, సీపీఎం పార్టీ ప్రతినిధి జోగు ప్రకాష్, బీఆర్ఎస్ పార్టీ ప్రతినిధి రావెల రవి, టీడీపీ పార్టీ ప్రతినిధి అజయ్ కుమార్, భాజపా పార్టీ ప్రతినిధి ఏ. విజయ్ భాస్కర్, బీఎస్పీ ప్రతినిధి ఎం. చంద్రశేఖర్, ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ కళాశాల,వైద్యశాల లను సందర్శించిన కలెక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి, నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య):పట్టణ శివారులో నూతనంగా నిర్మించిన ప్రభుత్వ కళాశాల , ఆసుపత్రి ప్రాంగణాన్ని గురువారం జిల్లా కలెక్టర్ సత్య శారద దేవి సందర్శించారు. మందులు , రియాజెంట్లు, ల్యాబ్ కిట్ల లభ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు ఆఫ్లైన్ తరగతులు ప్రారంభించేందుకు అవసరమైన బాలికలు, బాలుర హాస్టల్, లెక్చర్ హాళ్లు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. ఆప్, ఐపీ సదుపాయా ల్లోని లోటుపాట్లపై వైద్యులతో చర్చించారు. అన్ని లోపాల గురించి సవివరమైన నివేదిక ఇవ్వాలని సంభందిత అధికారులను ఆదేశించారు. కొత్తగా ఏర్పాటైన వైద్య కళాశాల, ఆసుపత్రిలోని సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ హామీ ఇచ్చారని ప్రిన్సిపల్ మోహన్ దాస్ తెలిపారు. ఈ కార్యక్రమం లో జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, సిపిఓ గోవిందరాజన్, డిఆర్డీఓ కౌసల్యాదేవి, ఆర్డీఓ ఉమారాణి,వైద్యులు, పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి తిరుగుతూ ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలి

**-జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్14,మేజర్ న్యూస్ (సూర్య): ప్రతి ఇంటికి తిరుగుతూ ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించాలనిజిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలో జరుగుతున్న సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి తిరగాలని,సేకరించిన సమాచారం ఆన్లైన్ డాటా ఎంట్రీ నమోదు కోసం ఇప్పటికే డాటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణ ఇవ్వడం జరిగిందని, జిల్లావ్యాప్తంగా సుమారు (973) మంది ఆపరేటర్లు సిద్ధంగా ఉన్నారని, కంప్యూటర్స్,ల్యాప్ టాప్స్, సమకూర్చుకోవడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం సూచించిన ప్రకారం వివరాలు పక్కగా నమోదు చేయాలన్నారు.జిల్లాలో దాన్యం, పత్తీ కొనుగోలు కేంద్రాల సంబంధిత అధికారులు కొనుగోళ్లలో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. గురువారం కొత్తగూడ మండలం కేంద్రంలో గిరిజన కార్పొరేషన్ ద్వారా కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించడం జరిగిందన్నారు.తొర్రూరు మండల కేంద్రం లో బాలాజీ ఇండస్ట్రీస్ లో కాటన్ కొనుగోళ్ల ను జిల్లా మార్కెటింగ్ అధికారి సందర్శించడం జరిగిందని తెలిపారు.గ్రూప్ 3, పరీక్షల నిర్వహణ కోసం నియమించిన ప్రత్యేక అధికారులు సంబంధిత కేంద్రాలలో వసతుల, ఏర్పాట్లు ను తనిఖీ చేసినట్లు తెలిపారు. కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహించిన సమావేశం లో జెడ్పీ సీఈవో పురుషోత్తం, డిప్యూటీ సి ఓ నర్మద, డిపిఓ హరి ప్రసాద్, డాటా ఎంట్రీ ఆపరేటర్స్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రూప్ 3 పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

## జిల్లా నుండి పరీక్ష కు 10919 అభ్యర్థులు

## అభ్యర్థుల కు ఫ్రీ బస్ సౌకర్యం : జిల్లా కలెక్టర్ సత్య శారద



వరంగల్ ప్రతినిధి నవంబర్14 మేజర్ న్యూస్(సూర్య): తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్( టీఎస్పీఎస్సీ) ఆధ్వర్యంలో నవంబర్ 17,18 తేదీలలో నిర్వహిస్తున్న గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు.గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ పరిధిలో గ్రూప్ 3 పరీక్షల నిర్వహణకు రీజినల్ కోఆర్డినేటర్ చంద్రమౌళి ఆధ్వర్యంలో పరీక్ష కేంద్రాల చీఫ్ సూపర్డెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు,రూట్ ఆఫీసర్లు,ఫ్లయింగ్ స్క్వాడ్, అబ్జర్వర్లు కు పిపిటి ద్వారా శిక్షణ, అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శారద మాట్లాడుతూ గ్రూప్ 3 పరీక్షను ప్రశాంతంగా,సమర్థవంతంగా నిర్వహించుటకు అందరూ కోఆర్డినేషన్ తో పని చేయాలని, పరీక్ష నిర్వహణ కు సంబంధిత శాఖ అధికారులకు టీపీఎస్సీ నిబంధనల మేరకు ఏర్పాట్లు చేయవలసిందిగా ఆదేశించడమైనది.ప్రతి పరీక్ష కేంద్రంలో నిరంతరం కరెంట్,నీటి వసతి,అందేలా చూడాలని, విద్యార్థులు సెల్ ఫోన్లు,బ్యాగులు పెట్టుకోవడానికి ఒక ప్రత్యేకమైన కౌంటర్లు ఏర్పాటు చేయాలని అన్నారు.పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థులకు ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు.నవంబర్ 17 ,18 తేదీలలో పరీక్షను ఉదయం 10:00నుండి మధ్యాహ్నం 12:30 వరకు,మధ్యాహ్నం 3.00 గంటల నుండి 5. 30 వరకు పరీక్ష నిర్వహించబడుతుందని తెలిపారు.మధ్యాహ్నం నిర్వహించే పరీక్ష సాయంత్రం 5:30 వరకు ఉంటుందని,అందుకు ప్రతి పరీక్ష కేంద్రాలలో లైటింగ్ ఉండే విధంగా చీఫ్ సూపర్డెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు.పరీక్ష రాసే అభ్యర్థులు ఒక రోజు ముందుగా పరీక్ష కేంద్రాన్ని చూసుకోవాలని,ప్రతి అభ్యర్థి 8 గంటలకల్లా పరీక్ష కేంద్రం చేరుకునే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని, ఆర్టీసీ ఆధ్వర్యంలో ప్రత్యేకించి బస్సులు ఆయా రూట్లలో అభ్యర్థుల కోసం ఆర్టీసీ బస్సులను సెంటర్ కు చేరే విధంగా చూడాలని ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.మండలాలలో గ్రూప్ 3పరీక్ష రాసే అభ్యర్థులకు తెలియజేసే విధంగా ఆయా మండల తాసిల్దార్లు గ్రామపంచాయతీ లెవల్లో తెలిసే విధంగా చూడాలని సూచించారు.జిల్లా నుండి గ్రూప్ 3 పరీక్ష రాసేందుకు10919 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని,అందుకుగాను 28 సెంటర్లలో ఏర్పాట్లు చేయడం జరిగిందని ,28 మంది చీఫ్ సూపర్డెంట్లు, 32 మంది పరిశీలకులు,82 మంది బయోమెట్రిక్ ఇన్విజిలేటర్లు , ఐదుగురు రూట్ ఆఫీసర్లు, 28 మంది డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులను నియమించడం జరిగిందని కలెక్టర్ అన్నారు.టిఎస్పిఎస్ రీజినల్ కోఆర్డినేటర్ బత్తిని చంద్రమౌళి మాట్లాడుతూ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్ల చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో డిసిపి రవీందర్,అదనపు కలెక్టర్ ఇంచార్జ్ విజయలక్ష్మి,డిసిపి ( అడ్మిన్) రవి, ఏసిపి వరంగల్ నందిరామ్ నాయక్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శ్రీకాంత్ ,సూపరింటెండెంట్ కే విశ్వ ప్రసాద్,సంబంధిత శాఖ అధికారుల పాల్గొన్నారు.



# విద్యా, వైద్య రంగాలకు పెద్ద పీట

## ఎమ్మెల్యే గండ్ర, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య:జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం, చెల్పూర్ లో 1.56 కోట్ల వ్యయంతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య భవనాన్ని జిల్లా కలెక్టర్ స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలు విద్యా, వైద్య రంగాలకు పెద్ద పీట వెయ్యనున్నట్లు, జిల్లా ప్రజలు వైద్య సేవలకు వరంగల్, హైదరాబాద్ వంటి నగరాలకు వెళ్లకుండా నాణ్యమైన, మెరుగైన కార్పోరేట్ వైద్య సేవలు అందుబాటులోకి తెచ్చిన్నట్లు తెలిపారు. ప్రమాదాలకు గురైన వ్యక్తులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు ట్రామా కేంద్రం ఏర్పాటు చేయనున్నట్లు, జిల్లా కేంద్రంలోని ప్రధాన ఆసుపత్రికి మూడో అంతస్థు నిర్మాణానికి 7 కోట్ల రూపాయలు మంజూరు అయినట్లు తెలిపారు.చెల్పూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రయివేట్ భవనంలో ఉందని, ఈ ప్రాంత ప్రజల అభీష్టం మేరకు శాశ్వత భవనము నిర్మించినట్లు తెలిపారు. ఆసుపత్రికి ప్రహరీ, వైద్యులు





స్థానికంగా నివాసం ఉండేందుకు నివాస గృహం నిర్మాణం చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం దాదాపు 60 సంవత్సరాలు నుండి సేవలు అందిస్తున్నదని శాశ్వత భవనం నిర్మించుకోవడం ,మరుగుదొడ్లు, తదితర మౌలిక సౌకర్యాలు కల్పనకు 1.50 కోట్లు మంజూరు చేయనున్నట్లు తెలిపారు. ప్రధాన ఆసుపత్రిలో సిటీ స్కానింగ్, ఎంఆర్ఐ సేవలు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. చదువుకున్న వ్యక్తి ఎక్కడైనా జీవించగలడని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు వైద్య సేవలు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యా, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు,నిర్మాణంలో ఉన్న ఆసుపత్రి భవనాలు నిర్మాణము పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ప్రధాన ఆసుపత్రిలో డ్రగ్ స్టోర్ నిర్మించామని అన్నారు. వైద్య సేవలపై బాగా ఫోకస్ చేయాలని సూచించారు. ఆశాలు క్షేత్రస్థాయిలో ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ వైద్య సేవలు అందించాలని తెలిపారు. ఇమ్యూనైజేషన్ కార్యక్రమాలను నూరు శాతం పూర్తి చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో ఆశాల సేవలు చాలా ముఖ్యమైనవి అన్నారు. ఏఎన్సీ రిజిస్ట్రేషన్స్ సకాలంలో చేస్తూ గర్భిణీ లకు వైద్య సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ మధుసూదన్, ఆసుపత్రి వైద్యురాలు స్వాతి, సింగిల్ విండో చైర్మన్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రత్యేక రథంలో గుట్ట పైకి వెంకన్న

## ప్రారంభమైన బుగులోని జాతర



రేగొండ, నవంబర్14(మేజర్ న్యూస్ సూర్య): జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి శివారులో ఏటా కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర అంగరంగ వైభవంగా జరుగుతుంది. భక్తుల కొంగుబంగారంగా విరాజిల్లుతున్న బుగులోని వెంకటేశ్వర స్వామి గురువారం ప్రత్యేక పల్లకి సేవలో గుట్టపైకి చేరారు. గుట్ట కింద ఉన్న ఇప్ప చెట్టు చుట్టూ తిరిగి గుట్టకు చేరడంతో జాతర ప్రారంభమైంది. వంశీ అర్చకుడు కుర్మాచలం వెంకటేశ్వర్లు ఇంట్లో కొలువైన స్వామివారిని ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక పూజలును నిర్వహించారు. స్వామి వారి ఉత్సవ విగ్రహాలను ప్రత్యేక రథం లో మేళ తాళాలు, డప్పు చప్పులతో, కోలాటాల నడుమ ఊరేగింపుగా జాతర ప్రాంగణానికి తరలించారు. ఊరేగింపుగా వెళుతున్న స్వామివారికి భక్తులు అడుగడుగునా మంగళ హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి నీరాజానాలు పలికారు. సాయంత్రం గుట్ట కింద ఉన్న శివాలయం ప్రాంగణంలో అలివేలు మంగ పద్మావతి లతో స్వామివారి వివాహ వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాన్ని చూడడానికి మండలంలోని పలు గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం సతీ సమేతంగా స్వామివారిని కొండ సోరికలో మెరిసిన ప్రాంతానికి చేర్చారు. స్వామివారి రాకతో గుట్ట పైన ఉన్న గండ దీపాన్ని వెలిగించారు. దీంతో ప్రకృతి రమణీయత ఉట్టిపడేల గుట్టలకు కార్తీక పౌర్ణమి కాంతులు అలుముకున్నాయి. పచ్చని ప్రకృతి పౌర్ణమి కాంతులు, విద్యుత్ వెలుగుల నడుమ బుగులోని కొండలు భక్తులను అలరించేందుకు సిద్ధమయ్యాయి. ఈ కార్యక్రమాలలో సుంకు జితేందర్, సుంకరి అనిత, కాంగ్రెస్ నాయకులు నిమ్మల విజేందర్, పల్నాటి శ్రీనివాస్, ఆకుతోట తిరుపతి, మండల తిరుపతి, చల్లగురుగుల సుదర్శన్, గంట గోపాల్, కట్ల చిన్ని, పలదుగుల మల్లయ్య, రొంటల రఘుపతి, గడ్డం మహేష్, మశిరగని రంజిత్, పరిష సురేష్ తది తరులు పాల్గొన్నారు.

# కాజీపేట ఫాతిమా బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలన

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ నగర సమగ్రాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రత్యేక చొరవతో త్వరలోనే నగర రూపురేఖలు మారనున్నాయని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య అన్నారు. గురువారం పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులతో కలిసి బ్రిడ్జి నిర్మాణం కోసం వచ్చిన మెటీరియల్ ను పరిశీలించారు. అనంతరం అధికారులతో కలిసి బ్రిడ్జి స్లాబ్ నమూనా, రైల్వేట్రాక్ పై నిర్మించే పనులను మ్యాపింగ్ ద్వారా పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మీడియతో మాట్లాడుతూ....ఎన్నో ఏళ్ల కళగా ఉన్న కాజిపేట బ్రిడ్జి పనులు వేగంగా జరుగుతున్నాయని, మార్చి నెలలో బ్రిడ్జి అందుబాటులో వస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ల కృషితో నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు. బ్రిడ్జి నిర్మాణం మెటీరియల్ చతిస్గడ్ రాష్ట్రం నుండి తీసుకురావడం జరిగిందన్నారు. వారం రోజుల్లో పూర్తి మెటీరియల్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ నెల 21



వ తేదీన రైల్వే జీఎం ని కలసి పెండింగ్ లో ఉన్న రైల్వే సమస్యలతో పాటు కాజీపేట రైల్వే బస్టాండ్ ఏర్పటుకు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నం పెట్టే రైతులు తరుగు పేరుతో మోసం చేస్తే ఊరుకునేది లేదు

## ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే

నెల్లికుదురు నవంబర్ 14 మేజర్ న్యూస్(సూర్య): దేశానికి అన్నం పెట్టే



రైతును తరుగు పేరుతోమోసం చేస్తేఊరుకునేది లేదని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు. గురువారం మండల కేంద్రంతో పాటురామన్నగూడెంప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, కాచికల్ గ్రామాంలోఐకెపిప్రభుత్వ వరిధాన్యం కొనుగోలు కేంద్రాలనుమునిగేలవేడు గ్రామంలో సిరివెన్నెల మహిళ గ్రామ సంఘం వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసినవరి ధాన్యం కొనుగోలు కేంద్రాలనుఎమ్మెల్యే మురళి నాయక్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలోనే రైతులు ధాన్యాన్ని కొనుగోలు చేసి ప్రభుత్వ మద్దతుధరను పొందాలని అన్నారు.రైతుల బాగు కోసంనిరంతరం కృషి చేసేది కాంగ్రెస్ ప్రభుత్వం అనిఅన్నారు.వరంగల్ రైతు డిక్లరేషన్సభలో రాహుల్ గాంధీ మాట ప్రకారం ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ఇస్తుందని,రైతులెవ్వరు దళారులను నమ్మి మోసపోవద్దని అన్నారు.గతంలో ఏ ప్రభుత్వమైనా ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయలేదనిఆ ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని అన్నారు.వాతావరణాన్ని దృష్టిలో పెట్టుకొనిఅధికారులు ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలనిఅన్నారు.ఈ కార్యక్రమంలోతొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి,పిఏసిఎస్ చైర్మన్లుకాసం లక్ష్మి చంద్రశేఖర్ రెడ్డి,గుండ వెంకన్న ముదిరాజ్,తహసిల్దార్ కోడిచింతల రాజు, ఎంపీడీవోబాలరాజు,అగ్రికల్చర్ ఏ డి ఏశ్రీనివాస్, ఏవోయాస్మిన్,డిసిసి



ఉపాధ్యక్షులుబాలాజీ నాయక్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కాసం లక్ష్మారెడ్డి,సీఈఓలుబంధారపు యాదగిరి,కత్తుల వెంకన్న,వివిధ గ్రామాలకాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## సిద్ధార్థలో బాలల దినోత్సవ వేడుకలు



చెన్నారావుపేట నవంబర్ 14 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హైస్కూల్ లో చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం పాఠశాల ఆవరణలో చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు జక్కుల జగదీశ్వర్, వల్ల వేణు, దామెర గణేష్, కొండపర్తి కృష్ణమోహన్, మేడి రమేష్, చేరాలు, వెంకటేశ్వర్లు, బద్రు, వీరాచారి, నవీన్, బాలరాజు, కళ్యాణ్, విష్ణు, కవిత, స్వప్న, రమాదేవి, దివ్య జ్యోతి, రోజా రాణి, పద్మ, జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో వ్యక్తికి సమాజ సేవ శిక్ష

వరంగల్ లీగల్: నవంబర్ 14 :మేజర్ న్యూస్ (సూర్య) మద్యం సేవించి వాహనాన్ని నడిపిన ఆడెపు రాజేందర్ కు రెండు రోజులు సమాజ సేవ చేయాలని శిక్ష విధిస్తూ ఇక్కడి రెండవ శ్రేణి న్యాయమూర్తి కే.రాజశేఖర్ రెడ్డి గురువారం తీర్పు వెలువరించారు. వివరాలు ఇలాఉన్నాయి. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో నగర పోలీసు కమిషనర్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ సిఐ పి. నాగబాబు ఆధ్వర్యంలో బుధవారం పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల్లో పైన పేర్కొన్న వాహనదారుడు మద్యం సేవించి వాహనం నడుపుతుండగా పోలీసులకు దొరికిపోయాడు. శ్వాస పరీక్ష నిర్వహించిన అనంతరం సదరు వ్యక్తి అధిక మోతాదు మద్యం సేవించి వాహనం నడుపుతున్నట్లుగా నిర్ధారణ అనంతరం కేసు నమోదు చేసిన పోలీసులు గురువారం కోర్టులో హాజరు పరిచారు. విచారణ అనంతరం సదరు వ్యక్తి అధిక మోతాదులో మద్యం సేవించి వాహనం నడపడం నేరం గా పేర్కొంటూ రెండు రోజులు సమాజ సేవ చేయాలని న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. కోర్టు ట్రాఫిక్ కానిస్టేబుల్ బి. కుమార్ సదరు వ్యక్తిని కోర్టులో హాజరు పరచగా, న్యాయమూర్తి విధించిన శిక్షను అమలుపరిచే క్రమంలో ఆ వ్యక్తిని కాజీపేట సర్కిల్ మున్సిపల్ కమీషనర్ ముందు హాజరు పరిచారు.

# కోట గుళ్ళు అభివృద్ధిలో
# ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

**ఆలయ శిల్ప సంపదను భావితరాలకు అందించాలి**

**జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్**

**ఆలయం పేరుతో ముద్రించిన బ్యాగుల ఆవిష్కరణ**





గణపురం (రూరల్) నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: కోటగుళ్ళు అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ అన్నారు. కార్తిక మాస ఉత్సవాలలో భాగంగా ఆయన గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయం పేరుతో ముద్రించిన బ్యాగులను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాకే తలమానికంగా ఉన్న కోటగుళ్ల ఆలయ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆలయ శిల్ప సంపదను భావితరాలకు అందించాలన్నారు. ఆలయం దినదినాభివృద్ధి చెందుతుందని రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఆవిష్కరణ అనంతరం కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆవిష్కరణ కార్యక్రమంలో కోటగుళ్ల పరిరక్షణ కమిటీ సభ్యులందరూ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి


చిట్యాల, నవంబర్ 14 మేజర్ న్యూస్: క్రమ శిక్షణతో చదువు లో రాణిస్తూ ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీదేవి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలల దినోత్సవం వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ బి శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత విలువలతో కూడిన ఉన్నతమైన లక్ష్యాలను చేరుకోవాలని కోరారు. అనంతరం కళాశాలలో స్వయం పరిపాలన దినోత్సవం జరిపారు. ప్రిన్సిపాల్ గా కళ్యాణి లెక్చరర్లుగా అభిలాష్, నిరంజన్, రోహిత్, విజయ్ కుమార్, విగ్నేష్, సాత్విక్, శ్రీశాంత్, ప్రియాంక, శ్రీవాణి, అక్షయ, రమ్య, సౌమ్య, తేజ, అభిజ్ఞ, నవ్య, శ్రీనివాస్, లోకేష్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ యుగంధర్, లెక్చరర్లు కరుణాజీ, సురేష్, రమేష్, బాలకృష్ణ, తిరుమల్ రావు, ఉమాదేవి, రమేష్, రాజు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.




# విద్యార్థినిలు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

**బాలల హక్కులను పరిరక్షించేది రాజ్యాంగమే**

**బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి**





ధర్మసాగర్ నవంబర్ 14 (మేజర్ న్యూస్): విద్యార్థినులు ఆత్మవిశ్వాసం పెంపొందించుకొని విద్యతో సమాజంలో ముందడుగు వేయాలని బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మి అన్నారు. గురువారం ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలో(రఘునాథపల్లి) నిర్వహిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకులబాలికల పాఠశాల, బాలికల కళాశాల విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడారు. బాలల హక్కులను పరిరక్షించేది రాజ్యాంగమే అని ఆమె రాజ్యాంగాన్ని రచించిన అంబేద్కర్ పూజ్యనీయుడని ఆమె అంబేద్కర్ ఇచ్చే సరైన నివాళి సరైన గౌరవం చదివే అని ప్రతి విద్యార్థిని చదువులో రాణించి అంబేద్కర్ ఆశయ సాధన వైపు నడవాలని అన్నారు.ఆట, పాటలతో క్రమశిక్షణ అలవర్చుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలి.గురువారం ధర్మసాగర్ మండలం కరుణాపురం గ్రామంలో నిర్వహిస్తున్న (రఘునాథపల్లి )వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, జూనియర్ కళాశాల లో ప్రత్యేక అధికారి కళాశాల ప్రిన్సిపాల్ గురుబ్రహ్మమ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిధిగా బి.సి.కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మీ పాల్గొని విద్యార్థులుదేశించి మాట్లాడారు.భారత మాజీ ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహిస్తున్న బాలల దినోత్సవం వేడుకలలో జవహర్ లాల్ నెహ్రూ, మహాత్మా జ్యోతిబా పూలే, సావిత్రి బాయి పూలే చిత్రపటాలకు పూలమాలలు సమర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వలన చేసి సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా బి.సి.కమిషన్ సభ్యురాలు మాట్లాడుతూపూలే కుటుంబం బాలికల విద్య కొరకు విశేష కృషి సల్పిన మహనీయులన్నారు.సమాజ హితానికి అంకిత భావంతో పనిచేశారన్నారు.బాలల హక్కులను పరిరక్షించేది రాజ్యాంగమే నని, ఆ రాజ్యాంగాన్ని రచించిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కు రుణపడి ఉన్నామన్నారు.ఆ మహానుభావులు కల్పించిన హక్కులే నేటి బాలికల విద్యకు దోహద పడిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులాల అభ్యున్నతికి చర్యలు తీసుకుంటుందని, ప్రత్యేకంగా మెనూ చార్జీలు పెంచారని, ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.పూర్వం బాలికల పుట్టుకను అడ్డుకునే వారని, ఆడపిల్లల విద్య ఆమడ దూరంలో ఉండేదని, నేటి సమాజం ఎంతో చైతన్యం వంతమయిందన్నారు.మహిళల పట్ల అడుగడుగునా అసమానతలతో, అత్యాచారాలతో నేటి సమాజం ఉందని, ప్రభుత్వం భద్రత కల్పించి గురుకులం పేరుతో క్రమశిక్షణ తో కూడిన నాణ్యమైన విద్య అందిస్తున్నందున ఈ అవకాశాలను అందిపుచ్చుకుని ఉన్నతంగా ఎదగాలన్నారు.చీమ జీవనాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. రాణి రుద్రమ దేవి జన్మించిన పోరాటాల గడ్డ అని, సమ్మక్క,సారాలమ్మ లు సాధారణ మహిళలే అయినా పోరాటంతో వీర వనితలై గిరిజనులకు బాసటగా నిలిచి అమరులైనందున దేవతలు గా కొలుస్తున్నామన్నారు. తెలంగాణ ధీర వనిత గా చాకలి ఐలమ్మ కీర్తి ప్రతిష్టలు పొందారని, భారత ప్రధానిగా ఇందిరా గాంధీ, భారత రాష్ట్రపతి గా ద్రౌపతి ముర్మ్ లు వనిత లేనన్నారు.ఆటపాటలతో కొనసాగే విద్య మానసికంగా, ఆరోగ్యంగా ఎదుగుదల నిస్తుందని,. బాల్యం ఎంతో అపురూప మైనదన్నారు.పాజిటివ్ దృక్పథంతో ముందడుగు వేయాలన్నారు. తనవంతు సహకారం అందిస్తామన్నారు. సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులని, బాలికలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలన్నారు.ఈ సందర్భంగా ప్రతి ఒక్కరికి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.బాలికల చే ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.అంతకుముందు బాలికల కొరకు ఏర్పాటు చేసిన ఫస్ట్ఎయిడ్ బాక్స్ ప్రారంభించారు. అదే విధంగా పిల్లల అభిప్రాయాలను తెలుపుటకు ఏర్పాటు చేసిన బాక్స్ ను ప్రారంభించారు.తదుపరి భోజనశాలను పరిశీలించి ఆహారపదార్థాలను పరిశీలించారు. బాలికలకు పౌష్టికాహారం అందించాలన్నారు.అనంతరం వివిధ అంశాలలో పోటీలలో గెలుపొందిన బాలికలకు బహుమతులు అందజేశారు. యోగా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ రామ్ రెడ్డి ఆర్ సి ఓ రాజకుమార్ శాయంపేట జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ జ్యోతి, జ్యోతి బా బాలికల పాఠశాల జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టిజిపిఎస్సీ గ్రూప్-3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**'హనుమకొండ జిల్లాలో 83 పరీక్ష కేంద్రాలు**

**'అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి**

**'అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో పరీక్ష కేంద్రం కు రావాలి**

**'హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య**

హనుమకొండ ప్రతినిధి,నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: టీజీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అధికారులను ఆదేశించారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్



హాలులో రెవెన్యూ, పోలీస్, విద్య, ఆర్టీసీ, విద్యుత్, వైద్య ఆరోగ్య, తదితర శాఖల అధికారులతో గ్రూప్ -3 పరీక్షల నిర్వహణపై సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ తేది 17.11.2024 న ఉదయం 10.00 గంటల నుండి(పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) మధ్యాహ్నం12.30గంటల వరకు పేపర్1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష, సాయంత్రం 3.00 గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ -2 హిస్టరీ, పాలిటి అండ్ సొసైటీ పరీక్ష ( పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందన్నారు.అదేవిధంగా తేదీ 18.11.2024 న ఉదయం 10. 00 గంటలనుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష( పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని కలెక్టర్ తెలిపారు. టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షలు సజావుగా, ప్రశాంతంగా జరిగేలా పకడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. నిర్దేశించిన సమయం తర్వాత అభ్యర్థులెవరిని పరీక్షా కేంద్రంలోకి అనుమతించరని తెలిపారు. హనుమకొండ జిల్లాలో 33,456 మంది అభ్యర్థులు టీజీపీఎస్సీ గ్రూప్3 పరీక్ష రాస్తున్నారని వీరి కోసం 83 కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు (జీ) నలుపు/నీలం బాల్ పాయింట్ పెన్నులు (జీజీ) పెన్సిల్ ఎరేజర్ (జీజీజీ) హాల్ టికెట్ను దానిపై అతికించిన ఫోటో (జీ౧) ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో ఐడి కార్డ్ని మాత్రమే పరీక్ష హాల్లోకి తీసుకెళ్లాలన్నారు. అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే రాయాలన్నారు. సెల్ఫోన్, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి



లేదన్నారు. ట్రాఫిక్ దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. పరీక్ష జరిగేటప్పుడు ఎలాంటి అంతరాయంగా విద్యుత్ సరఫరా చేయాలని, పరీక్ష ఎంట్రెన్స్ గేట్, పరీక్ష కేంద్రాలు టేబుల్, చేర్స్ సానిటైజ్ చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ జామ్ కాకుండా చూడాలన్నారు, పరీక్షా కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ బాక్స్, ఏఎన్ఎం, మందులను అందుబాటులో ఉంచాలన్నారు.కార్యక్రమం లో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, ఆర్టిసి. ఆర్.ఎం. ధరమ్ సింగ్, ఎన్పిడిసిఎల్ ఎస్ఈ వెంకటరమణ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖ అధికారి గోపాల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నతస్థాయి

**గ్రంథాలయాలు చదువుల నిలయాలు**

**ప్రతి రోజూ పుస్తకాలు చదవడం అలవాటు చేసుకోవాలి**

**పిల్లల దినోత్సవానికి ప్రత్యేకత ఉంది**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**

ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 14 (మేజర్ న్యూస్): గ్రంథాలయం చదువల నిలయంఅని, ప్రతి రోజూ పుస్తకాలు చదవడంఅలవాటు చేసుకోవాలనీ, జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా పిల్లల దినోత్సవం జరుపుకోవడానికి ప్రత్యేకత ఉందని, ప్రతి ఒక్కరు చదువుకొని మంచి జీవితాన్ని పొందాలని జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని లైబ్రరీ కార్యాలయంలో 57వ జాతీయ గ్రంథాలయం దినోత్సవం సందర్భంగా వారం రోజులపాటు జరిగే వివిధ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. జిల్లా గ్రంథాలయ అధ్యక్షులు బానోతు రవిచంద్రతో కలిసి జ్యోతి ప్రజలను చేసి వారోత్సవాలను ప్రారంభించారు. జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదవారి కుటుంబంలో పుట్టినందుకు పిల్లలు సంతోషించి మంచి భవిష్యత్తును ఎంచుకోవాలనీ సూచించారు. దేశానికి స్వాతంత్రం వచ్చిన సమయంలో దేశంలోని ప్రజలు కడుపేదరికంలో ఉంటూ తినడానికి తిండి దొరకక అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో జవహర్లాల్ నెహ్రూ పిల్లలు చదువుకోవడానికి పలు కార్యక్రమాలను ప్రారంభించడంతో ఈరోజు పిల్లల దినోత్సవం జరుపుకోవడం జరుగుతుందని అన్నారు. విద్యార్థినీ, విద్యార్థులు 22 సంవత్సరాల లోపు ఉన్నత చదువులు చదివి మంచి జీవితాన్ని ఎంచుకోవాలని, చిన్నతనంలో ఎవరికి ఏమి తెలియదని పుస్తక పటన ద్వారానే అన్ని విషయాలు తెలుసుకోగలుగుతారని సూచించారు. మంచి అవకాశాలను వృధా చేసుకోకుండా మంచి మనిషిగా మెదులుతూ పదిమందికి సహాయపడే




కార్యక్రమాలు నిర్వహించాలని, పిల్లలు తమ తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని అన్నారు. తాను సైతం ఒక చిన్న పల్లెటూరు గ్రామంలో జన్మించాలని తమ తల్లిదండ్రులు పూజ సామాగ్రి అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న సమయంలో పాత పుస్తకాలను ముందు వేసుకుని పలు విషయాలు తెలుసుకొని నేడు ఈ స్థాయికి చేరుకున్నానని పిల్లలకు గుర్తు చేశారు. తమ తల్లిదండ్రులు సైతం పెద్దగా చదువుకోలేదని తాను చిన్నప్పటి నుండే ఇంగ్లీష్ మాట్లాడుకోవడం నేర్చుకున్నానని, మంచి చదువులు చదివితే ఏదైనా సాధించడం సాధ్యమవుతుందని అన్నారు. తాను చదువుకుంటున్న సమయంలో విద్యా బోధన చేయడానికి ఇలాంటి అవకాశాలు లభించకపోయేదని, నేడు ఉన్నత చదువులు చదువుకోవడానికి అనేక అవకాశాలు మెరుగుపడ్డాయని అన్నారు. జిల్లా కేంద్రంలో నూతన గ్రంథాలయ భవనం నూతన హంగులతో నిర్మించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. విద్యార్థినీ, విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమములో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి అలివేలు, ప్రజాప్రతినిధులు, గ్రంథాలయ సిబ్బంది, యువతి, యువకులు, విద్యార్థినీ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.







**కలెక్టరేట్ లో మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో**

## ఉచిత వైద్య శిబిరం

**హన్మకొండ కలెక్టర్ పి ప్రావిణ్యా**



హనుమకొండ ప్రతినిధి,నవంబర్ 14, మేజర్ న్యూస్: హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో హంటర్ రోడ్డు లోని మెడికవర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కలెక్టరేట్ ఉద్యోగుల కోసం మెడికవర్ ఆసుపత్రి ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమని, ఆసుపత్రి యాజమాన్యం వైద్య సేవలను అందించేందుకు ముందుకు రావడం పట్ల అభినందనలు తెలిపారు. వైద్య శిబిరాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ వివిధ కారణాల వల్ల ప్రపంచ వ్యాప్తంగా మధుమేహ బాధితుల సంఖ్య పెరుగుతూ ఉందని అన్నారు. మధుమేహానికి సంబంధించి వైద్య సేవలు అందుబాటులోకి వచ్చాయని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో లభించే మందులను మధుమేహ బాధితులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మెడికవర్ ఆసుపత్రి మెడికల్ విభాగం సూపరింటెండెంట్ నవీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఉచిత వైద్య శిబిరాన్ని కలెక్టరేట్లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి సంబంధించిన వైద్యులు వైద్య శిబిరానికి వచ్చిన ఉద్యోగులను పరీక్షించి మందులను అందజేశారు. జనరల్ మెడిసిన్, బిపి, షుగర్, కార్డియాలజీ, ఆర్థో, నెఫ్రాలజీ వైద్య సేవల ప్రత్యేక వైద్యుల ఆధ్వర్యంలో ఉద్యోగులకు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి. గణేష్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ గిరీష్ లోయ, డాక్టర్ పూర్ణచంద్, డాక్టర్ శ్రవణ్ కుమార్, డాక్టర్ రత్న కార్తిక్, సిబ్బంది, పాల్గొన్నారు.




## పర్యాటక ప్రదేశాలు సందర్శన యాత్ర

### పర్యాటన విశిష్టతను తెలిపేందుకే విద్యార్థులకు టూర్

### జెండా ఊపి యాత్రను ప్రారంభించిన కలెక్టర్ పి ప్రావిణ్య

హనుమకొండ ప్రతినిధి, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పర్యాటక ప్రదేశాల విశిష్టతను, అవగాహన కల్పించేందుకు తెలంగాణ దర్శిని ద్వారా పర్యాటక ప్రాంతాల సందర్శన కార్యక్రమాన్ని చేపట్టినట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. జాతీయ బాలల దినోత్సవం నేపథ్యం లో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా హనుమకొండ ప్రభుత్వ మర్కజి పాఠశాల విద్యార్థులకు ప ర్యాటక ప్రదేశాల సందర్శనకు వెళ్లే బస్సును కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. పలు పర్యాటక ప్రాంతాల సందర్శనకు వెళ్లేందుకు విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన బస్సును కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశాల ప్రకారం తెలంగాణ దర్శిని కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా యువ టూరిజం క్లబ్ ను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. చారిత్రక, పర్యాటక ప్రదేశాల సందర్శన విద్యార్థులకు ఎంతో అవసరం అని చెప్పారు. చుట్టుప క్కల ఉన్న పర్యాటక, వారసత్వ సంపద, సాంస్కృతిక గురించి విద్యార్థులు నేర్చుకోవాలనే ఉద్దేశంతో ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పర్యాటక ప్రదేశాలను సందర్శించడం వలన వాటి సాంస్కృతిక, వారసత్వ సంపద ప్రాముఖ్యతను తెలుసుకుంటారని, దీనివల్ల అవగాహన పెంపొందుతుందన్నారు.పర్యాటక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన తెలంగాణ దర్శిని కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన యువ టూరిజం క్లబ్ ద్వారా పాఠశాల విద్యార్థులు ఖిలా వరంగల్, కుష్ మహల్, పురావస్తు శాఖ మ్యూజియం, భద్రకాళి, వేయి స్తంభాల దేవాలయాలను సందర్శిస్తారని, వీటిని గైడ్ ద్వారా విద్యార్థులకు వివరిస్తారని తెలిపారు. కార్యాచరణ ప్రణాళికలో భాగంగా రానున్న రోజుల్లో అన్ని పాఠశాలలకు, కళాశాలలకు ఇలాంటి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భం గా విద్యార్థులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలను జిల్లా కలెక్టర్ ప్రావిణ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి వాసంతి, జిల్లా పర్యాటక శాఖ అధికారి ఎం.శివాజీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రామారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రూప్-3 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లాలో 9 కేంద్రాల్లో పరీక్షకు 2173 హాజరు కానున్న అభ్యర్థులు**

**అభ్యర్థులు ఉదయం 8:30 గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలి**

**అభ్యర్థులు ఒరిజినల్ ఐడీలతో పరీక్ష కేంద్రంకు రావాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్**




ములుగు, సూర్యప్రతినిధి నవంబర్ 14 (మేజర్ న్యూస్): టీజీపీఎస్సీ గ్రూప్ -3 పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులకు సూచించారు. గురువారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో టిజీపీఎస్సీ గ్రూప్-3 పరీక్షల నిర్వహణపై చీఫ్ సూపరింటెం డెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్స్, డిపార్ట్మెంటల్ అధికారులతో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావుతో కలసి ట్రైనింగ్ కమ్ కోఆర్డినేషన్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విధులు కేటాయించిన సిబ్బంది ఉదయం 7గంటలకు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. జిల్లాలో 9 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని, 2173 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరువు తున్నట్లు తెలిపారు. 9 మంది పరిశీలకులు, చీఫ్ సూపరింటెండెంట్స్ 9, ఫ్లైయింగ్ స్క్వాడ్స్ 3 , డిపార్ట్మెంటల్ అధికారులు 10, ఇన్విజిలేటర్లు, ఫ్లోర్ ఇన్విజిలేటర్లు 120 లను నియమించినట్లు తెలిపారు. కాన్ఫిడెన్షియల్ మెటీరియల్ పోలీస్ ఎస్కార్ట్ భద్రతతో తరలించడానికి క్లోస్డ్ వాహనాలు ఏర్పాటుతో పాటు ఇద్దరినీ రూటు అధికారులను నియమించామని తెలిపారు. 8మంది దివ్యాన్గ అభ్యర్థులు పరీక్ష కు హాజరవుతున్నారని వారికి ఇంటర్మీడియట్ విద్యార్హత కలిగిన వారిని స్క్రైబ్స్ గా నియమించనున్నట్లు తెలిపారు. దివ్యాన్గులకు ప్రత్యేక గదిని కేటాయించాలని, వారికి అదనంగా 50 నిమిషాలు సమయం ఇవ్వాల్సి ఉందని అన్నారు. పరీక్ష పూర్తి అయ్యేవరకు అభ్యర్థులను బయటికి పంపొద్దని ఆదేశించారు. బయోమెట్రిక్ హాజరు తీసుకోవాలని సూచించారు. ప్రతి 30 నిమిషాలకు బెల్ కొట్టాలని, ముగింపుకు 5 నిమిషాల ముందు వార్కింగ్ బెల్ కొట్టాలని సూచించారు. జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాలకు ఎలాంటి విద్యుత్ అంతరాయం లేకుండా నిరంతర సరఫరా చేయాలని విద్యుత్ అధికారులకు సూచించారు. సురక్షిత మంచినీరు సరఫరా చేయాలన్నారు. అత్యవసర వైద్య కేంద్రం ఏర్పాటు చేయాలని వైద్యాధికారికి సూచించారు. పరీక్షా కేంద్రాల్లోకి అభ్యర్థులను నిశిత పరిశీలన తదుపరి అనుమతించాలని, తనిఖీ కొరకు పురుషులకు, మహిళలకు ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. పరీక్షా కేంద్రంలోకి సెల్ ఫోన్స్, ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రం ముందర, చీఫ్ సూపరింటెండెంట్ హాలు, పరీక్షా కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతి అధికారులు పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించి ఎలాంటి వ్యర్థాలు, పేపర్లు లేకుండా పరిశుభ్రం చేయాలని అన్నారు. ప్రశాంత వాతావరణం కోసం అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, అలాగే పరీక్షా కేంద్రం పరిసరాల్లోని జిరాక్స్ కేంద్రాలను మూసేయ్యాలని సూచించారు. పరీక్ష సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు పకడ్బందీగా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు.అనంతరం ఏర్పాట్లు పై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. నవంబర్ 17న ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పేపర్1 (జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్) పరీక్ష (పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9.30 గంటలకు మూసివేస్తారు), సాయంత్రం 3గంటల నుండి 5.30 గంటల వరకు పేపర్ -2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్ష (పరీక్ష కేంద్రం గేట్లు మధ్యాహ్నం 2.30 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని, నవంబర్ 18న ఉదయం10 గంటలనుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పేపర్-3 ఎకానమీ అండ్ డెవలప్మెంట్ పరీక్ష (పరీక్షా కేంద్రం గేట్లు ఉదయం 9 గంటలకు మూసివేస్తారు) ఉంటుందని కలెక్టర్ తెలిపారు. టిజిపిఎస్సి గ్రూప్ -3 పరీక్షలు సజవుగా, ప్రశాంతంగా జరిగేలా పగడ్బందీగా చర్యలు చేపట్టాలని సూచించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు ఉదయం 8:30 గంటల వరకు పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. అభ్యర్థులు ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా చెల్లుబాటు అయ్యే ఒరిజినల్ ఫోటో కార్డ్ని మాత్రమే పరీక్ష హాల్లోకి తీసుకెళ్లాలి. అన్ని సమాధానాలు బాల్ పాయింట్ పెన్ (నీలం/నలుపు)తో మాత్రమే వ్రాయాలి. సెల్ఫోన్, చేతి గడియారాలు, క్యాలిక్యులేటర్ తో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదన్నారు. అభ్యర్థులు టీజీపీఎస్సీ సూచనలు పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపాల్ మల్లేశం, కలెక్టరేట్ సూపర్ ఇండెంట్ శివ కుమార్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, రూట్ ఆఫీసర్స్, తదితరులు పాల్గొన్నారు.



# నేటి బాలలే రేపటి పౌరులు

### జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా

### ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

జనగామ అర్బన్, నవంబర్ 14 ,మేజర్ న్యూ సూర్య: నేటి బాలలే రేపటి పౌరులని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని కోర్టు వద్ద గల బాల సదనంలో మహిళా, పిల్లలు దివ్యాంగులు, వయోవృద్ధులు, బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో జిల్లా సంక్షేమ అధికారిణి డి.ఫ్లొరెన్స్ అధ్యక్షతన జాతీయ బాలల దినోత్సవ వేడుకలను






ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా చిన్నారులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చాచా నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని అందుచేత ఆయన పుట్టిన రోజును జాతీయ బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. పిల్లలందరూ చదువు కుంటేనే ఇంట్లో, సమాజంలో గౌరవం లభిస్తుందన్నారు. అందులోనూ ఆడపిల్లలు ఖచ్చితంగా చదువుకోవాలన్నారు. నేటి బాలలే



రేపటి పౌరులని, వారి అభ్యున్నతికి పాటుపడాలని, బాలల హక్కులను కాపాడాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే కాదు అందరమూ కూడా బాలల హక్కులు సామాజిక బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. అనంతరం సదనం బాలికలతో కలిసి కేక్ కట్ చేశారు గేమ్స్, ఎస్సే రైటింగ్, డ్రాయింగ్, సింగింగ్ కాంపిటీషన్స్ లో గెలుపొందిన పిల్లలకు బహుమతులు అందజేశారు. బాలబాలికల అభివృద్ధిలో తమ వంతు సహాయం అందించుటకు సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. అంతకు ముందు ఎకనామిక్ రీహాబిలిటేషన్ పథకం (ఆర్థిక ప్రోత్సాహం) కింద దివ్యాంగ లబ్దిదారులకు మండలానికి ఒకటి చొప్పున, మున్సిపాలిటీ ఒకటిగా మొత్తం 13 మందికి రూ. 50,000 చెక్కులను కలెక్టర్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి డి.ఫ్లొరెన్స్, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారి ఎల్.రవికాంత్, సిడబ్ల్యుసి చైర్పర్సన్ ఉప్పలయ్య, మెంబర్ శ్రీలత, కవిత, బాలసదనం సూపర్డెంట్ వెరోనికా, ఐసీపీఎస్ సిబ్బంది స్వప్న రాణి, చిల్డ్రన్ హోమ్ బాలసదనం సిబ్బంది స్రవంతి, కృష్ణవేణి, బాలసదనం పిల్లలు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు బాల కిశోర్ ఆర్థిక సహాయం



గీసుగొండ నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య)విశ్వనాథపురం గ్రామానికి చెందిన బాగాది సాంబయ్య, వాంకుడోతూ నంద ఇటీవల అనారోగ్యంతో మరణించారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ జిల్లా నాయకులు, ప్రజా సేవకులు అల్లం బాలకిషోర్ రెడ్డి పంపిన ఆర్థిక సహాయాన్ని అల్లం మర్రెడ్డి , వరంగల్ జిల్లా కాంగ్రెస్ నాయకులు వీరగొని రాజ్ కుమార్ మృతుల కుటుంబాలకు అందచేశారు.కార్యక్రమంలో మాదాసి రాంబాబు, మండల పార్టీ ఉపాధ్యక్షులు జన్ను రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు వాంకుడోత్ బద్రు,దునికి కొమురయ్య,వాంకుడోత్ తిరుపతి, సాయిలి స్వామి,చల్లా కృష్ణారెడ్డి, వాంకుడు రమేష్,గుగులోతు రాజు, మాడిశెట్టి క్రాంతి,భుక్యా వెంకట్, వాంకుడోత్ సురేందర్,మాలోతు బద్రు,భాగాతి రాజు,బాగతి సాంబయ్య, లక్వత్ రాజు,దునికి చేరాలు,జన్ను ఎల్లయ్య,పసునూరి అనిల్ ,వాంకుడోత్ సుక్య, అక్కినపల్లి ప్రశాంత్,జన్ను స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# నేటి బాలల చేతుల్లో దేశ భవిష్యత్తు



పరకాల, నవంబర్ 14, సూర్య న్యూస్: నేటి బాలల చేతుల్లోనే దేశ భవిష్యత్తు ఉందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళిలు అన్నారు. గురువారం పరకాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నవ భారత నిర్మాణ భారత దేశ మొట్ట మొదటి ప్రధాన మంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ 135వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో పసుల విజయ, కౌన్సిలర్ ఒంటేరు చిన్న సారయ్య, కౌన్సిలర్ మడికొండ సంపత్ కుమార్, బొచ్చు మోహన్, కట్టయ్య, భద్రయ్య, లక్కం వసంత, దామ రాణి రుద్రమ , గోవిందు కుమార్, లక్కం శంకర్, బొచ్చు రవి, గొట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ల నమోదుకు చైతన్యవంతం చేయాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య



హనుమకొండ ప్రతినిధి,నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: అర్హత కలిగిన వారిని ఓటర్లుగా నమోదు చేసుకునేలా చైతన్యవంతం చేయాలని హనుమ కొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు.గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో స్వీప్ ఆధ్వర్యంలో ఓటర్లను చైతన్యపర్చడం, భాగ స్వామ్యం చేయడం పై ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలో జిల్లా లోని వివిధ ప్రభుత్వ, గురుకుల పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొని ఆకట్టుకునేలా ఓటు చైతన్యంపై ముగ్గులు వేశారు.విద్యార్థినులు ఓటరు చైతన్యం పై వేసిన ముగ్గులను అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ముగ్గులతో పాటు వాటి చుట్టూ ఓటు హక్కు, దాని ప్రాముఖ్యతపై రాసిన వివరాలను విద్యార్థినులను కలెక్టర్ అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ స్వీప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓటరు చైతన్య కార్యక్రమాలలో భాగంగా ముగ్గుల పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థినులు ఓటరు చైతన్యంపై ఆకట్టుకునేలా ముగ్గులను వేశారని అన్నారు. అందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి ఓటు ప్రాముఖ్య తను తల్లిదండ్రులు, బంధువులు, చుట్టుపక్కలవారికి తెలియజేయాలన్నా రు. ఓటు హక్కు కలిగిన ఓటర్లు ఎన్నికలలో ఓటు వేసేవిధంగా చైతన్యం తీసుకురావాల న్నారు. ఈ సందర్భంగా స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు చైతన్యం, నూతన ఓటర్ల నమోదుకు చేపడుతున్న కార్యక్రమాలను నోడల్ అధికారి శ్రీనివాస్ కుమార్ వివరించారు. ఓటరు చైతన్యం పై ఆకట్టుకునేలా ముగ్గులు వేసిన విద్యార్థినులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో విద్యాలత, ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ నారాయణ, డిప్యూటీ తహసీల్దార్లు విఠలేశ్వర్, శ్యామ్ కుమార్, ఇతర అధికారులు, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థినులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.






# సి సి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన తాజా మాజీ ఉపసర్పంచ్ అనిల్

జఫర్ గడ్, నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని తీగారం గ్రామంలో హనుమాన్ టెంపుల్ నుండి వెన్నపూస వెంకయ్య ఇంటి వరకు స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి మంజూరి అయిన 5 లక్షల రూపాయలతో నిర్మించనున్న సిసి రోడ్ పనులను గురువారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జిట్టబయిన గోపాల్ ఆధ్వర్యంలో తాజా మాజీ ఉపసర్పంచ్ కలకోట అనిల్ ప్రారంభించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ నిధులు మంజూరు చేసినందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మాత్యులువరంగల్ జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి, స్టేషన్ ఘనపూర్ స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరికి, రాష్ట్ర పిసిసి ప్రధాన కార్యదర్శిస్టేషన్ ఘనపూర్ ఇంచార్జి సింగపురం ఇందిరాకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ రామకృష్ణ, వర్క్ ఇన్స్పెక్టర్ నాగరాజు, సీనియర్ నాయకులు గోనె యాదగిరి, అనుముల సంపత్, కడారి బిక్షపతి, కలకోట స్వామి, సముద్రాల కుమారస్వామి సింగపురం అశోక్, నర్సింగోజు రాఘవులు ఎన్నకూస గట్టుమల్లు తౌటి శంకరయ్య తౌటి హరి గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళా




స్టేషన్ ఘనపూర్, నవంబర్14,మేజర్ న్యూస్(సూర్య):బాలలదినోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం తాటికొండ గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వయు పరిపాలనా దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భౌగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి విద్యాబోధన చేయడం జరిగింది. ప్రధానోపాధ్యయురాలుగా భానుప్రియ, ఇతర విద్యార్థులు సబ్జెక్ట్ టీచర్లుగా వ్యవహరించారు . ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయుడు కొడరాజేంధర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమము నిర్వ హించుట వలన విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు పెంపొంది వారిలో వ్యక్తి గత క్రమశిక్షణ పట్ల అవగాహనా పెరుగు తుందని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు రుద్ర, లింగమూర్తి, రంజిత్ శ్రీనివాస్, శ్రీనివాస్,గిరెడ్డి ప్రమోద్ రెడ్డి సల్లవుద్దిన్ రవింధర్, మురళి, వీరబ్రహ్మం కృపమ్మ . రవి తదితరులు పాల్గొన్నారు.

# జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో జవహర్ లాల్ నెహ్రూ జయంతి

ఖానాపూరం నవంబర్ 14, సూర్య మేజర్ న్యూస్ : జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జడ్పిహెచ్ఎస్ బుధరావుపేట పాఠశాలలో మాదిరి పోలింగ్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె ఆరిఫ్ హుస్సేన్ సభ అధ్యక్షులుగా వ్యవహరించారు.డి.శ్రీదేవి ఎంఈఓ ఖానాపురం ,విశిష్ట అతిథిగా సిహెచ్ రఘుపతి ఎస్సై ఖానాపురం విచ్చేయగా, గౌరవాధ్యక్షులుగా రేణుక పాఠశాల చైర్మన్ హాజరై ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి పలువురు తన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఎంఈఓ డి. శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ నాయకులను ఆదర్శంగా తీసుకొని అన్ని రంగాలలో ముందంజలో ఉండాలని కోరారు. విద్యార్థులంతా మంచి క్రమశిక్షణతో పట్టుదలతో శ్రద్ధాసక్తులతో విద్యను అభ్యసించి సమాజానికి మంచి పౌరులుగా ఎదగాలన్నారు అలాగే ఈ మాదిరి పోలింగ్ మీకు ఎంతో ఉపయోగపడుతుందని ఎస్సై రఘుపతి సూచించడం జరిగింది. పాఠశాల విద్యార్థి నాయకులుగా పి.సాయి చరణ్ 67 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు మరియు పాఠశాల ఉప నాయకులుగా 42 ఓట్ల మెజారిటీతో ఎస్ చరణ్ గెలుపొందడం జరిగింది. పోతుగంటి




వెంకటేశ్వర్లు మరియు ఎస్.కె మదర్ హుస్సేన్ సార్ మాదిరి ఎన్నికలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం భద్రయ్య, సహనాజ్ బేగం ,సారంగపాణి, శ్రీనివాస్,కే సురేష్,జి సారయ్య, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి




## న్యాయమూర్తి సాయికుమార్

వరంగల్ లీగల్: నవంబర్ 14 :మేజర్ న్యూస్ (సూర్య) చెడు వ్యసనాలకు దూరంగా ఉండి, మంచి వారితో స్నేహం కొనసాగించాలని వరంగల్ జిల్లా న్యాయ సేవా సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి ఎం సాయి కుమార్ అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా గురువారం వరంగల్ లోని బాలుర పరిశీలక గృహాన్ని (జువైనల్ హోమ్) సందర్శించారు. ఈ సందర్భంగా తొలుత చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి, చిన్నారులతో కేక్ కట్ చేయించిన అనంతరం బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జువైనల్ హోమ్ లో ఉన్న బాలుర తోమాట్లాడుతూ. తెలిసీ, తెలియని వయసులో చేసిన తప్పులు తిరిగి పునరావృతం చేయకుండా,చట్ట వ్యతిరేక పనులకు స్వస్తి చెప్పి, క్రమశిక్షణతో కూడిన జీవనాన్ని కొనసాగిం చాలని, మంచి మిత్రులతో సహవాసం చేయాలని, చెడు స్నేహం చేయరాదన్నారు. ఇకనైనా చట్టవ్యతిరేకమైన పనులను మానివేసి, సమాజంలో మంచి గుర్తింపు తెచ్చుకునేలా వ్యవహరించాలని, తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చేలా నడుచుకోవాలన్నారు.

ఈ క్రమంలో బాలుర పరిశీలక గృహంలో పరిసర ప్రాం తాలను, రిజిస్టర్ లను, ఆహార సరుకులను, రోజువారి ఆహార నియమావళిని, ఔషధాలను, సి.సి. కెమెరాలను న్యాయమూర్తి తనిఖీ చేసి పరిశీలించారు. నిత్యం పరిసరాలను, గదులను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. బాలురకు అందిస్తున్న వసతులు, ఆహార పదార్థాల నాణ్యత ను అడిగి తెలుసుకున్నారు. ఎటువంటి సహాయ సహకారాలకైన, బాలురు ఎవరైన న్యాయ సేవాధికార సంస్థలను సంప్రదించి, తగిన సహాయం పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఆర్.సురేష్, జువైనల్ హోమ్ సూపరింటెండెంట్ వి. శ్రీదేవి, జువైనల్ బోర్డు మెంబర్లు యం.సుభాష్, డా.గోపికా రాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

చిట్యాల, నవంబర్ 14 మేజర్ న్యూస్: మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదిన వేడుకల సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు, అంగన్ వాడి కేంద్రాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలోని కసుర్బా బాలికల విద్యాలయం, మోడల్ పాఠశాల కళాశాలలో ప్రభుత్వ, ఉన్నత పాఠశాల, జూకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, కాకతీయ ప్రైవేట్ ఉన్నత పాఠశాల అంగన్ వాడి కేంద్రాలలో జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పాఠశాల బాలికలతో స్వయం పరిపాల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా పి ఎల్ వి ఆరేపల్లి తిరుపతి పాల్గొని మాట్లాడుతూ బాల బాలికలకు ఉన్న హక్కులు కాపాడుకోవాలని హక్కుల కాపాడుట కోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. జూకల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు రాధాకృష్ణ ట్రేడర్స్ ఆధ్వర్యంలో చాడ సుదర్శన్ రెడ్డి, ప్రతిభా పాట పోటీ నిర్వహించి 18 షటిల్ బ్యాట్లు, 50 జనరల్ నాలెడ్జ్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ సుమలత మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్, జూకలు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు గిరగాని కృష్ణ, పంచిక భగవాన్ రెడ్డి, కాకతీయ పాఠశాల కరస్పాండెంట్ ఎండి రాజ్ మహమ్మద్, అంగన్ వాడి సూపర్ వైజర్ జయప్రద టీచర్లు పుల్ల భాగ్యలక్ష్మి, రజిత తదితరులు పాల్గొన్నారు.





## నిషేధిత పొగాకు ఉత్పత్తులు పట్టివేత

నర్సంపేట నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): పట్టణంలోని శాంతినగర్ కు చెందిన గుల్లపెల్లి రమేష్ నిషేధిత పొగాకు ఉత్పత్తులు విక్రయిస్తున్నాడని సమాచారం మేరకు గురువారం స్థానిక ఎస్సలు తన సిబ్బందితో రమేష్ ఇంట్లో తనిఖీ లు చేయగా రమేష్ వద్ద 33,990 / రూపాయల విలువ గల నిషేధిత పొగాకు ఉత్పత్తులు లభించినట్లు స్థానిక ఎస్సలు రవికుమార్ , అరుణ్ లు తెలిపారు. వెంటనే వాటిని స్వాధీనపరచుకొని గుల్లపెల్లి రమేష్ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్ లు మాట్లాడుతూ ఎవరైనా పేకాట ,గంజాయి,రేషన్ బియ్యం, నిషేధిత పొగాకు ఉత్పత్తులు ,సంబంధిత రవాణా వంటి చట్ట వ్యతిరేకమైన పనులు చేసినట్లయితే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# మాజీ ప్రధాని నెహ్రూ సేవలు మరువలేనివి

### ఘనంగా చాచా జయంతి ఉత్సవాలు నిర్వహించిన కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య):మాజీ ప్రధాని నెహ్రూ దేశానికి చేసిన సేవలు మరువలేనివని పట్టణ కాంగ్రెస్ నాయకులు అన్నారు. గురువారం భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ 135 వ జయంతి సందర్భంగా పట్టణంలోని ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న స్థానిక మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ , జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్ రావు, మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్ మాట్లాడుతూ భారతదేశానికి స్వతంత్రం తీసుకురావడంలో





గాంధీ మహాత్ముని సహచరునిగా అందించిన సేవలు అందరికీ ఆదర్శమని,ఇంగ్లాండులో ఉన్నత చదువులు చదివి న్యాయ శాస్త్రములో పట్టా పొంది దేశ స్వతంత్ర ఉద్యమంలో ముఖ్య పాత్ర పోషించి జైలు జీవితాన్ని అనుభవించి, స్వతంత్ర అనంతరం భారతదేశ తొలి ప్రధానిగా బాధ్యతలు చేపట్టి ఆనాటి భారత దేశ పరిస్థితులకు అనుకూలంగా నిరక్షరాస్యత నిర్మూలనకు, సమాజంలో సమానత్వాన్ని నెలకొల్పించడానికి ఆయన మరణించే వరకు దేశానికి సేవలందించారని అన్నారు. ఈనాటి బాలలే రేపటి భావి భారత పౌరులని భావించిన జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజును మనదేశంలో బాలల దినోత్సవం గా జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ ఎలకంటి విజయకుమార్,నాయకులు ఎర్ర యాకూబ్ రెడ్డి, చింతల సాంబ రెడ్డి, ములకల సాంబయ్య,నూనె పద్మ, మాదాసి రవి, పాలాయి రవికుమార్, మహమ్మద్ మసూద్, పేరం బాబురావు, కొల్లూరి మధుకర్, ఆడెపు రమ, తక్కెల పెల్లి ఉమా, కొయ్యడి సంపత్, రామగొని సుధాకర్,తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా 71వ అఖిల భారత సహకార సంఘం వారోత్సవాలు

### జెండా ఆవిష్కరించిన ఎంఎల్ఏ గండ్ర

రేగొండ,నవంబర్14(మేజర్ న్యూస్ సూర్య): మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార కేంద్రం ఆవరణలో పిఎసిఎస్ చైర్మన్ విజ్జన్ రావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన 71వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతుల పక్షపాతి అని భారత దేశంలోనే ఏకకాలంలో 2 లక్షల రూపాయల రుణమాఫీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని అన్నారు. సహకార సంఘాల ద్వారా రైతులకు జరిగే లబ్ది గురించి తెలియజేయడానికి ప్రభుత్వం అఖిల భారత సహకార వారోత్సవాలను నిర్వహిస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్జన్ రావు , ఎన్ ఎస్ ఆర్ సంస్థల అధినేత నాయినేని సంపత్ రావు, జిల్లా వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గుటోజు కిష్టయ్య, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ఇప్పకాయల నరసయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకులు కొలెపాక ప్రసంగి, మోడెంఉమేష్ గౌడ్, కేశిరెడ్డి ప్రతాపరెడ్డి, మైస బిక్షపతి, పున్నం రవి, మాజీ జెడ్పిటిసి పత్తి వినోద ప్రభాకర్, కొలెపాక సాంబయ్య, బొట్ల మధు,గంజి రజనీకాంత్, పాల్గొన్నారు.

## నేటి బాలలే రేపటి పౌరులు

### ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు




కాటారం, నవంబర్ 14, మేజర్ సూర్య న్యూస్: నేటి బాలలే రేపటి పౌరులు అని ఆదర్శ విద్యా సంస్థల చైర్మన్ జనగామ కరుణాకర్ రావు అన్నారు. బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాలలలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో విద్యాభ్యాసం కొనసాగిస్తే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని అన్నారు. విద్యార్థులు ఫ్యాషన్ పరేడ్, సాంస్కృతి కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ కార్తీక్ రావు, ప్రిన్సిపాల్ కృషిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రామపంచాయితీ ఎన్నికల్లో

# బీజేపీ సత్తా చాటాలి

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు - గుజ్జ సత్యనారాయణ

గీసుగొండ నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): రానున్న గ్రామపంచాయితీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను అత్యధిక స్థానాల్లో గెలిపించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుజ్జ సత్యనారాయణ బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు.గురువారం మండలంలోని కోటగండి వద్దనున్న బీజేపీ వరంగల్ జిల్లా కార్యాలయంలో మండల సభ్యత్వ నమోదు వర్క్ షాప్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,గీసుగొండ ఎన్నికల రిటర్నింగ్ అధికారి గుజ్జ సత్యనారాయణ రావు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం లోని ప్రతి పోలింగ్ బూత్ లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన సంక్షేమ పథకాలను సామాన్యులకు వివరిస్తూ ఒక్కొక్కరు కనీసం 100 మందిని పార్టీ లో చేరేట్లుగా కృషి చేసి,మండలంలో అత్యధికంగా క్రియాశీల సభ్యత్వం తీసుకొని,వచ్చే పంచాయతీ ఎన్నికల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులు గెలిచేలా ప్రతీ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జాన్ విక్రమ్, ప్రధాన కార్యదర్శి కొంగర రవికుమార్, ఆకుల వెంకన్న బాలరాజు, కోట శివ, శ్రీనివాస్ బూత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేయాలి



### జిల్లా ఉపాధ్యక్షుడు సోమిడి వెంకటరెడ్డి

స్టేషన్ ఘనపూర్,నవంబర్14, మేజర్ న్యూస్(సూర్య):భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేస్తే రానున్న ఎన్నికల్లో బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు సోమిడి వెంకట్ రెడ్డి అన్నారు.జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో మండలాధ్యక్షుడు సట్ల వెంకటరమణ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాబోవు స్థానిక ఎన్నికలను దృష్టిలోపెట్టుకుని ప్రతి కార్యకర్త నిబద్ధతతో పని చేయాలన్నారు. ఇచ్చిన బాధ్యతలను సమర్ధవంతంగా నిర్వర్తించే నాయకులను పదవులు వరిస్తాయని పేర్కొన్నారు.పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు.అనంతరం మండల ప్రధాన కార్యదర్శి నునావత్ రాజు నాయక్ సోదరి వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్రనాయకులు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, బొజ్జపల్లి సుభాష్ , పార్లమెంట్ కో-కన్వీనర్ ఇనుగాల యుగేంధర్రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ అయిలోని అంజిరెడ్డి,జిల్లా దళితమోర్చా అద్యక్షుడు రడపాక ప్రదీప్ , చిల్పూర్ మండలాధ్యక్షుడు గంటె ఉపేందర్ , మండల యువమోర్చా అధ్యక్షుడు మంద రాజేష్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు కందిమల్ల క్రిష్ణమూర్తి, మండల ఓబీసి మోర్చా ప్రధాన కార్యదర్శి ఆకుల నవీన్ గౌడ్ , వైట్ల రమేష్ , నారబోయిన శ్రీనివాస్, ఎన్.సాంబరాజు, ఎం.సందీప్, అయ్యప్ప కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

ఖానాపూరం నవంబర్ 14,సూర్య మేజర్ న్యూస్ : దబ్బీర్ పేట జడ్పిఎస్ఏచ్ పాఠశాల విద్యార్థిని,విద్యార్థులకు క్విజ్,ఉపన్యాస, పాటలు,డాన్స్ పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. అలాగే బాలల దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.వెంకటరామ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులు, నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశలో కృషి చేయాలి అన్నారు. మొదటిప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా ఈనాటి బాలల దినోత్సవం జరుపుకుంటున్నాం ఇటువంటి మహానుభావుల జీవిత చరిత్రలను పట్టిస్తూ వారి ఆదర్శ మార్గంలో పయనించాలన్నారు. ఎంతోమంది మహానుభావులు తమ తమ జీవితంలో సఫలీకృతులయ్యారంటే వారు ఆచరించినటువంటి మార్గం, వాళ్లు పాటించినటువంటి సమయపాలన,వారు పాటించినటువంటి మార్గదర్శకం, అలవర్చుకుంనటువంటి క్రమశిక్షణ అన్నారు. మిఠాయిలు పంచడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భౌతిక శాస్త్రం బోధకులు కిష్టయ్య,గణిత శాస్త్రం బోధకులు మదన్, జీవశాస్త్ర బోధకులు లింగారెడ్డి, సాంఘిక శాస్త్ర బోధకులు రాజశేఖర్,ఆంగ్లం బోధకులు పెండం భాస్కర్,తెలుగు బోధకులు లింగమూర్తి , హిందీభాష బోధకులు జి.సుధాకర్,గ్రామస్తులు,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ చూపాలి

## విద్యార్థులకు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ పై అవగాహన కల్పించాలి

## వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి ఆర్ఎంవో విజయ్



వర్ధన్నపేట నవంబర్ 14(మేజర్ న్యూస్ సూర్య): విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు శ్రద్ధ చూపాలని వర్ధన్నపేట ఏరియా ఆసుపత్రి ఆర్ ఎం ఓ విజయ్ సూచించారు. చిల్డ్రన్స్ డే సందర్భంగా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డెంటల్ వైద్యులు భరత్ రెడ్డి, అపర్ణల ఆధ్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్ఎంవో విజయ్ కుమార్ హాజరై హెల్త్ క్యాంపును ప్రారంభించారు అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాద రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆర్ ఎం ఓ డాక్టర్ విజయ్ కుమార్ మాట్లాడుతూ మొదటగా చిన్న పిల్లలకు పిల్లల దినోత్సవ శుభాకాంక్షలు తెల్పి చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్ ఎం మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుండి విద్యార్థులకు ఆరోగ్యం పై అవగాహన కల్పించడం శుభసూచకం అన్నారు. విద్యార్థుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాలలో హెల్త్ క్యాంపులు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. దంత వైద్య నిపుణులు భరత్ రెడ్డి, అపర్ణలు మాట్లాడుతూ చిన్నపిల్లలు నోటి పరిశుభ్రతను పాటించాలన్నారు పాల దంతాలు దంత క్షయానికి గురికావటం సాధారణం అన్నారు. ప్రాథమిక దశలో పాల దంతాల వ్యాధులను గుర్తించటం వల్ల శాశ్వత దంతాలకు ముప్పు ఉండదు అని చిన్నతనంలోనే దంత సమస్యల పట్ల పెద్దలు దంత వైద్యుని వద్ద చూపిస్తే శాస్త్రీయ దృక్పథం అలవడుతుందన్నారు చాలా మంది. పిల్లలకు పిప్పిపళ్లు, పాలపళ్ళ సముచ్ఛాలు, చిగుళ్ల సమస్యలు గుర్తించామని వారిని ఏరియా హాస్పిటాలకు రిఫర్ తీసుకుని వైద్యం అందించటం జరుగుతుంది.అని ప్రతీ ఒక్కరూ దంత పరీక్షలు చేసుకునేటట్లు ప్రోత్సహించాలని కోరారు. పిల్లల వైద్య నిపుణులు శైలజ మాట్లాడుతూ విద్యార్థులకు చిన్నతనంలో నుండే గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించడం ద్వారా భవిష్యత్తులో ఎలాంటి అగైత్యాలు జారుగాకుండా జాగ్రత్తలు తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. బ్రేక్ ఫాస్ట్ (అల్పాహారం) పల్లలకు బ్రెయిన్ ఫుడ్ అని, ఉదయమే బ్రేక్ ఫాస్ట్ చేయడం వల్ల కళ్ళు తిరిగి పడిపోవడం లాంటి సమస్యలు అధిగమించవచ్చు అన్నారు. పౌష్టిక ఆహారం తీసుకునేటట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బ్యులా బెట్రీస్, రాజ కుమారి, అనిత, రహీం, శ్రీనివాస్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.





## నూతనంగా ఎన్నికైన వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ను సన్మానించిన మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) నాయకులు



వర్ధన్నపేట నవంబర్14(మేజర్ న్యూస్ సూర్య); వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా ఎన్నికైన నరకుడు వెంకటయ్య ని మాదిగల ఐక్య సంక్షేమ సంఘం (మాస్) నాయకులు మిద్దెపాక రవీందర్, జన్ను రాములు మారపల్లి ఎల్లయ్య, వల్లందాస్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్లు తినిపించారు. మండల మార్కెట్ కమిటీ చైర్మన్ గా మాదిగ జాతికి మొట్టమొదటిసారి అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం ఈ సందర్భంగా మండలంలోని మాదిగల జాతి పక్షాన పెద్ద ఎత్తున సమావేశం ఏర్పాటు చేసి ఘనంగా సన్మానించుకుంటామని తెలిపారు.

# గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



భూపాలపల్లి రూరల్ నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య:57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా గురువారం జిల్లా కేంద్రలోని గ్రంథాలయంలో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ జ్యోతి ప్రజ్వలన చేసి సరస్వతీ చిత్రపటానికి, భారత ప్రథమ ప్రధానమంత్రి నెహ్రూ చిత్రపటానికి, గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలవేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు పోటీ పరీక్షలకు సిద్ధపడే విజ్ఞానము గ్రంథాలయాలలో ఉంటుందని అన్నారు.ప్రతిరోజు గ్రంథాలయానికి వెళ్లి కావాల్సిన సమాచారాన్ని సేకరించి తమ లక్ష్యాన్ని చేరుకోవాల్సినదిగా ఆయన సూచించారు. నూతనంగా నిర్మాణంలో ఉన్న గ్రంథాలయ భవనం 60 రోజుల్లో పూర్తి చేసి గ్రంథాలయ భవనం ప్రారంభోత్సవం చేసి పాఠకులకు అందుబాటులోకి తీసుకొస్తామని హామీ ఇచ్చారు. అతిథి గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్చార్జి విజయలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థిని, విద్యార్థులు తమ తరగతి పుస్తకాలనే కాకుండా జాతీయ నాయకుల పుస్తకాలు, వ్యక్తిత్వ వికాస పుస్తకాలు, కథల పుస్తకాలు చదివి జ్ఞానాన్ని పెంపొందించుకోవలసినదిగా సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గండ్ర హరీష్ రెడ్డి, గ్రంథాలయ కార్యదర్శి శ్రీమతి శ్రీలత, జిల్లా పరీక్షల విభాగపు అసిస్టెంట్ కార్యదర్శి శనిగిరపు భద్రయ్య, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్, గ్రంథాలయ సిబ్బంది చంద్రమౌళి, శారద, రవీందర్, రాకేష్, మంజుల, వివిధ పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు కల్పన , సర్వోత్తమ్ రెడ్డి, చంద్రమౌళి తదితరులుపాల్గొన్నారు.

## సిపిఎం కురవి మండల కార్యదర్శిగా మల్లెడి కోటయ్య



కురవి నవంబర్ 14,మేజర్ న్యూస్ (సూర్య):సిపిఎం కురవి మండల కార్యదర్శిగా బలపాల గ్రామానికి చెందిన మల్లెడి కోటయ్య ఎన్నికయ్యారు. బుధవారం రాజోలు గ్రామంలో జరిగిన సిపిఎం కొరివి మండల ఎనిమిదవ మహాసభలో నూతన కమిటీని 13 మందితో ఎన్నుకున్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆకుల రాజు సమక్షంలో కోటయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కమిటీ సభ్యులుగా నల్లపు సుధాకర్, పిట్టల వెంకన్న, నాలం వెంకన్న, రాయల మనోహర్, కడియం సత్యం, జక్కుల మల్లయ్య, పోతుగంటి మల్లయ్య, కట్ల కృష్ణయ్య, తగరం తిరుపతి, మాలోత్ కిషన్, కొమ్ము మంజులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కోటయ్య మాట్లాడుతూ మండలంలో ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను నిర్వహిస్తామని, రాబోయే కాలంలో పార్టీని మరింత పటిష్టం చేసి ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.

## ఇనుగుర్తి ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



ఇనుగుర్తి, నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ పాఠశాలలో గురువారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.భారతదేశ తొలి ప్రధాని పండిత్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జంగా రూపా రాణి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఇదే కార్యక్రమంలో విద్యార్థులకు ఇంగ్లీషు ఒకబ్లరీ పై పరీక్ష పోటీలు నిర్వహించారు.పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ,ద్వితీయ స్థానాలు పొందిన విద్యార్థిని,విద్యార్థులకు కొట్టం రాద బహుమానాన్ని ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో అమ్మ యాకయ్య,ప్రణయ్, నారాయణ,ప్రవీణ్,యాదగిరి,సమ్మిరెడ్డి,కౌసర్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడినవిద్య విద్యార్థులకుఉజ్వల భవిష్యత్తును ఇస్తుంది

### ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి

### ఘనంగా బాలలదినోత్సవ వేడుకలు



నెల్లికుదురునవంబర్14మేజర్ న్యూస్(సూర్య) విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందిస్తే వారి భవిష్యత్తుఉజ్వలంగఉంటుందనిఎంపీ యు పి ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి అన్నారు.గురువారం మండలంలోని నర్సింహులగూడెంలోనిఎంపీ యుపిఎస్ పాఠశాలలోచాచా నెహ్రూ పుట్టినరోజు వేడుకలలో భాగంగా బాలల దినోత్సవాన్ని పాఠశాల హెచ్ఎం పద్మావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి,పాఠశాలకు గ్రీన్ బోర్డు బహుకరించినదాతలను శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.అనంతరం హెచ్ఎం తో కలిసిగ్రీన్ బోర్డ్ దాతలు వెంకటేశ్వర్లు ఉప్పలయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే నాణ్యమైన విద్య అందుతుందని,పాఠశాలకు ఎల్లప్పుడూ మా సహాయ సహకారాలు అందిస్తామని అన్నారు.బాలల దినోత్సవం వేడుకలలో విద్యార్థులు వివిధ వేషధారణలతోఅలరించినందుకుప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులుసిహెచ్ హరినాథ్ బాబు,బి శ్రీనివాస్,టి సుకన్య,సిహెచ్ రమేష్,శ్రీనివాస్,ఎస్కే సయ్యద్,మమత తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ వారోత్సవాలు



### అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదు

### అన్నదాతలకు అండగా ఉంటాం

### సింగిల్ విండో చైర్మన్ మూల మధుకర్ రెడ్డి

బయ్యారం నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా,బయ్యారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంలో, సహకార సంఘ వారోత్సవాలు ఘనంగా ప్రారంభించారు.ఈ వారోత్సవాలను పురస్కరించుకొని సహకార సంఘ సభ్యులు, డైరెక్టర్లు రైతుల ఆధ్వర్యంలో, సహకార సంఘ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి జెండాను ఆవిష్కరించి రైతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం రైతులందరికీ వ్యవసాయ నిమిత్తం, లాంగ్ టర్మ్, షార్ట్ టర్మ్ లోన్లతో పాటు మండలంలోని రైతంగానికి ప్రయోగాత్మకంగా,నాణ్యమైన ఎరువులు రసాయనాలు అందిస్తూ రైతుల మన్నలను పొందుతుందని వారన్నారు. అలాగే మండలంలోని రైతాంగానికి మార్కెట్లో నిర్ణయించిన ధరలకంటే తక్కువ ధరలకే క్రిమిసంహారక మందులను రైతులకు అందుబాటులో తెచ్చి రైతుకు సేవతో కూడిన వ్యాపారం చేస్తూ రైతులకు ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. అంతే కాకుండా పట్టణ కేంద్రాల్లో దొరికే వివిధ రకాల రసాయన ఎరువులు గ్రామాల్లో ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు రవాణా ఖర్చు లేకుండా సమయం కలిసొచ్చేలా ఎలాంటి అంగు అర్బడాలు లేకుండా నాణ్యమైన విత్తనాలు ఎరువులు గ్రామాలలో లభిస్తునడంతో రైతులు సొసైటీ మీద నమ్మకంతో ఉత్సాహంగా కొనుగోలు చేస్తున్నారని తెలియజేశారు. రైతు అభివృద్ధి విషయంలో రాజీ పడే ప్రసక్తే లేకుండా రైతాంగానికి మరింత చేరువ కావాలని ఉద్దేశంతో సహకార సంఘం సబ్ సెంటర్ ను గంధంపల్లి, కొత్తపేట ప్రాంతంలో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య చేత సబ్ సెంటర్ ను ప్రారంభించి రైతాంగానికి అన్నివేళలా అందుబాటులో ఉంటూ వారికి నాణ్యమైన విత్తనాలు ఎరువులు మొదలైనవి ఏర్పాటు చేసి రైతన్న అభివృద్ధి పథంలో నడపడమే మా ధ్యేయమని వారన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘ డైరెక్టర్లు, సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు..




# కందికొండ జాతర బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పి సుధీర్ రాం నాథ్ కేకన్

### దొంగలపై ,ఆకతాయిలపై నిఘా ఉంచాలి

### అవాంచనీయ సంఘటనలు జరుగకుండా జాగరూకతతో వ్యవహరించాలి

### భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో జాతరను జరుపు కోవాలి





కురవి,నవంబర్ 14,మేజర్ న్యూస్ (సూర్య):నేడు కందికొండ జాతరకు వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాం నాథ్ కేకన్ అన్నారు. కురవి మండలంలోని కందికొండ గుట్ట దిగువ బాగాన జరిగే జాతర ప్రదేశాన్ని గురువారం ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పరిశీలించారు. జాతర బందోబస్తు గురించి పోలీసులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ దొంగలపై ,ఆకతాయిలపై నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు.ఇప్పటికే పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించినట్లు తెలిపారు. జాతరలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా తగు జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలిపారు.జాతరకు వచ్చే యువత పోలీసులకు సహకరించాలన్నారు. ట్రాఫిక్ సమస్య ఏర్పడకుండా వాహనదారులు, భక్తులు పోలీసులకు పూర్తిగా సహకరించాలన్నారు. పోలీసులు ఏర్పాటు చేసిన వన్‌వేలను వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో తొర్రూర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్,ఎస్.బి ఇన్స్పెక్టర్ చంద్ర మౌళి, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శంకర్ నాయక్,సీరోల్ ఎస్. ఐ నగేష్ ఆర్. ఐ భాస్కర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మురళి నాయక్



ఇనుగుర్తి, నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్ననాగారం గ్రామంలో గురువారం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మురళీ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రలలోనే రైతులు ధాన్యం అమ్మకాలు జరిపి ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని అన్నారు.రైతును రాజు చేయడమే లక్ష్యంగా పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ తెలంగాణ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం ప్రతి క్వింటాకు 500 రూపాయల బోనస్ ను ఇస్తుందని అన్నారు.ఇక భారతదేశానికి ఆనాడు రైతులకు లక్ష రుణమాఫీ,నేడు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానిదే అని అన్నారు.ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రైతులు తీసుకొచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సిబ్బందిని ఆదేశించారు. వాతావ రణంలో జరుగుతున్న మార్పులను దృష్టిలో పెట్టుకొని అధికారులు త్వరగా ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సూచించారు.కొనుగోలు కేంద్రాలలో ఎవరైనా మోసాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,డిసిసి ఉపాధ్యక్షులు,మండల పార్టీ అధ్యక్షులు,యూత్ మండల అధ్యక్షులు,గ్రామ అధ్యక్షులు,మాజీ సర్పంచ్లు, ఎంపిటిసిలు,వార్డు మెంబర్లు,కార్యకర్తలు,అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# గంజాయి, ఇతర డ్రగ్స్‌ను రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు





**-రూ.1,28,93,000 విలువగల గంజాయి దగ్ధం**

**-జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,నవంబర్ 14,మేజర్ న్యూస్(సూర్య): గంజాయి, ఇతర డ్రగ్స్‌ను రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హెచ్చరించారు.మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా సీజ్ చేయబడిన ఒక కోటి ఇరవై ఎనిమిది లక్షల తొంబై మూడు వేల రూపాయలు (1,28,93000/-) విలువైన గంజాయిని పోలీసులు దగ్ధం చేశారు.కాకతీయ మెడిక్లీన్ ఏజెన్సీ, ఊర్సుగుట్ట, హన్మకొండలో మహబూబాబాద్ జిల్లా డ్రగ్ డిస్పోసల్ కమిటీ సభ్యులు అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నైయ్య, డిఎస్పీ తిరుపతి రావు సమక్షంలో 515 కేజీ 720 గ్రాముల గంజాయి దహనం చేశారు.మహబూబాబాద్ జిల్లా పోలీసులు జిల్లావ్యాప్తంగా గత కొంతకాలంగా నిర్వహించిన వివిధ దాడుల్లో పట్టుబడిన భారీ మొత్తంలో గురువారం ధ్వంసం చేశారు.కాలిపోయిన గంజాయి విలువ 1,28,93000/- ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న పోలీస్ స్టేషన్లో నమోదు అయినా 24 కేసులలో మొత్తం 515 కిలోల,730 గ్రామ్స్ గంజాయి స్వాధీనం చేసుకున్నామన్నారు. గంజాయి, ఇతర డ్రగ్స్‌ను రవాణా చేసిన వారిపై కఠిన చర్యల తీసుకుంటామని తెలిపారు.గంజాయి దగ్ధం చేయు కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, డిఎస్పీ తిరుపతి రావు,డిసి ఆర్ బి సీఐ సత్యనారాయణ, సీఐ దేవేందర్, డోర్నకల్ సీఐ రాజేష్,గూడూరు సీఐ బాబు రావు,బయ్యారం సీఐ రవి లు పాల్గొన్నారు.

# హామీల అమలులో రేవంత్ సర్కార్ వైఫల్యం



**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామ్మోహన్ రెడ్డి**

**పాలకుర్తి నియోజకవర్గ కన్వినర్ పూసాల. శ్రీమాన్**

తొర్రూర్ నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య )రాష్ట్రంలో అధికారం కోసం కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి అనేక హామీలు గ్యారంటీలు ఇచ్చి ఏడాది కావస్తున్నా ఈనాటికీ హామీల అమలులో రేవంత్ రెడ్డి సర్కారు పూర్తిగా వైఫల్యం చెందిందని,అతి కొద్ది కాలంలోనే తీవ్ర ప్రజా వ్యతిరేకతను మూటగట్టుకొని అభాసుపాలు అవుతోందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి తెలిపారు.ఈరోజు తొర్రూరు లో స్థానిక పార్టీ కార్యాలయంలో బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ సభాధ్యక్షతన ఏర్పాటు చేసిన బీజేపీ సంస్థాగత పర్వం-వర్క్‌షాప్ లో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగా రాం మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం విజయవంతంగా పూర్తి కావొస్తున్నదని, బూత్ కమిటీల నియామకం త్వరగా పూర్తి చేసి అనంతరం మండల, జిల్లా అధ్యక్షుల నియామకం ఈనెలాఖరులో జరుగుతుంది అని తెలిపారు.ప్రజాస్వామ్య బద్దంగా,పార్టీ రాజ్యాంగానుసారంగా ప్రతీ మూడేళ్లకోసారి సంస్థాగతంగా ఎన్నికలు నిర్వహించడం బీజేపీ ఆనవాయితీ అని తెలిపారు.పార్టీ సంస్థాగత ఎన్నికలు ఈనెలాఖరులో ముగిసిన తర్వాత వచ్చే నెల ఒకటి నుంచి ఏడు వరకు రాష్ట్ర వ్యాప్తంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ పాదయాత్రలు చేపట్టనుందని, ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ పై వ్యక్తమవుతున్న ప్రజా వ్యతిరేకతను అందిపుచ్చుకుని, ప్రజలకు రేవంత్ సర్కార్ ఇచ్చిన హామీల అమలు కోసం క్షేత్ర స్థాయిలో పోరుబాట పట్టబోతుంది అని తెలిపారు.ఈ సమావేశంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాములు, జిల్లా కార్యదర్శి రచ్చ కుమార్, జిల్లా, మండల, శక్తి కేంద్రం ఇంచార్జీలు మరియు వివిధ మోర్చాల బాధ్యులు బూత్ కమిటీ అధ్యక్షులు గట్టు రాంబాబు,కాగు నవీన్, మంగళపల్లి యాకయ్య, గడల శేఖర్,రాయపురం రాజకుమార్, విష్ణు వర్ధన్ చారి,విజయ్ కుమార్, చలపతి రాజ్, సంతోష్, శ్రీనాథ్, రవితేజ,భషీర్,శివ, సురేష్, భాస్కర్, శ్రీనివాస్ చారి,కడెం యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సెయింట్ పీటర్స్ ఫార్మసీ కళాశాలలో డయాబెటిస్ డే

హసన్పర్తి, నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య). హనుమకొండ విద్యానగర్ లోని సెయింట్ పీటర్స్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ కళాశాలలో గురువారం ప్రపంచ మధుమేహ దినోత్సవం జరిగింది. మధుమేహంపై అవగాహన కార్యక్రమాన్ని కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు, యజమాన్యం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధుమేహం యొక్క ప్రభావాలను అర్థం చేసుకోవడంలో, దీని నియంత్రణకు సరైన ఆహార నియమాలు, జీవనశైలి మార్పులు వ్యాయామం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు, అధ్యాపకులు, వివరించారు. మధుమేహం లేదా డయాబెటిస్ అనేది ఒక దీర్ఘకాలిక వ్యాధి, దీని కారణంగా రక్తంలో చక్కెర స్థాయిలు నియంత్రణలో సమస్యలు ఏర్పడతాయి. దీని నియంత్రణ కోసం సరైన ఆహార నియమాలు పాటించడం, రోగ నిరోధక శక్తిని మెరుగుపరచడం ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవాటు చేసుకోవడం వంటి ముఖ్యమైన అంశాలను ఈ కార్యక్రమంలో ప్రత్యేకంగా వివరించారు. డయాబెటిస్ ఉన్న పేషెంట్లు ప్రతిరోజూ పాటించవలసిన ఆహార నియమాలు, ఆరోగ్యకరమైన జీవనశైలిలో మార్పులు, వ్యాయామం ద్వారా కలిగే ప్రయోజనాలు వంటి అంశాలను తెలిపారు. డయాబెటిస్ ఉన్న వారికి మందులు సక్రమంగా తీసుకోవడం ఎంత ముఖ్యమో కూడా వివరిస్తూ, మధుమేహ బాధితులు నిర్లక్ష్యం చేయకుండా, ఆహార నియమాలను పాటించడం, సమయానికి మందులు తీసుకోవడం, వ్యాయామాన్ని అలవాటు చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరంగా జీవించవచ్చని ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఫార్మసీ విద్యార్థులు డయాబెటిస్పై వేసిన రంగోలి అందర్నీ ఆకట్టుకున్నాయి.



ఈ కార్యక్రమం లో కళాశాల చైర్మన్ టి. జయపాల్ రెడ్డి , ప్రిన్సిపల్ డాక్టర్ రాజేశ్వరి ధుర్కే, హెడ్ ఆఫ్ ది డిపార్ట్‌మెంట్ డాక్టర్ ప్రవీణ్ దేవానందన్, కడార్ల పరమేశ్వర చారి, ఫార్మాసీ అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధర్మసాగర్ లో జాతీయ బాలల దినోత్సవం





ధర్మసాగర్ నవంబర్ 14 (మేజర్ న్యూస్) మన పిల్లలకు సంతోషకరమైన బాల్యాన్ని ఇచ్చే భరోసా పేరుతో ధర్మసాగర్ జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథి , పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ధర్మ ప్రకాష్ మాట్లాడారు.భారతదేశ తొలి ప్రధానమంత్రిగా ఉన్న చాచా నెహ్రూ పుట్టినరోజు వేడుకలను బాలల దినోత్సవం గా చేసుకుంటామని ఆయన అన్నారు.బాల, బాలికల్లోని అంతర్గత శక్తులను వెలికి తీసేలా విజ్ఞాన ,వినోద మేలవింపులతో మానసి కోలాస క్రీడలు ,కవిత ,పద్మజా, కిరణ్ మై ,రామకృష్ణ, ప్రసన్నలతో కూడిన ఉపాధ్యాయ బృందం నిర్వహించారు .ఈ సందర్భంగా పాఠశాలలో నిర్వహించే కార్యక్రమాలను విద్యార్థులు అనుకరించారు. విద్యాకార్యక్రమాలు ,మధ్యాహ్న భోజనం, వివిధ విద్యాసంబంధ క్లబ్ కార్యక్రమాల గూర్చి విద్యార్థులు ఉపాధ్యాయులు ముఖాముఖిగా మాట్లాడుకున్నారు.ముగింపు సమావేశంలో ఉపాధ్యాయులు మాట్లాడుతూ నెహ్రూ తోనే భారత్ లో అత్యున్నత విద్య సంస్థలైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ,ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ ,నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ లాంటి సంస్థల ఏర్పాటుకు బీజాలు పడ్డాయి అన్నారు .విద్యార్థులు అంది వచ్చే ప్రతి అవకాశాన్ని వినియోగించుకొని దేశంలో ఇలాంటి ప్రతిష్టాత్మక సంస్థలలో సీట్లు సంపాదించి అత్యున్నత చదువులు చదివి భారతదేశాన్ని ప్రపంచంలో అగ్రగామి దేశంగా నిలుపుటలో తమ వంతు కర్తవ్యాన్ని నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కవిత ,పద్మజ కిరణ్మయి ,రామకృష్ణ ,ప్రసన్న లతోపాటు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# అధికారులపై దాడి అమానుష చర్య

**ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి**

**గోవిందు నవీన్ కుమార్**



పరకాల రూరల్ నవంబర్ 14 మేజర్ న్యూస్:వికారాబాద్ జిల్లా లగిచర్ల లో ఫార్మా కంపెనీ పరిశ్రమలు ఏర్పాటు కొరకు భూసేకరణ కోసం గ్రామసభ ఏర్పాటు చేస్తున్న సమయంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, అడిషనల్ కలెక్టర్ లింగ్య నాయక్ ఇతర జిల్లా స్థాయి అధికారుల మీద జరిగిన దాడి అమానుష చర్య అని హనుమకొండ జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవిందు నవీన్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవివిధ పత్రికల ద్వారా వివిధ ఛానల్లో ప్రత్యేక సాక్షి చెప్పిన ప్రకారం ఈ దాడి ఒక పథకం ప్రకారం చేసినదని రాష్ట్రంలో ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ కమిటీలను చేసి వారిని గ్రామాలకు రానీయకుండా అడ్డుకోవాలని చూస్తున్నా సంఘ విద్రోహ శక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారుతెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ చైర్మన్ లచ్చిరెడ్డి తెలంగాణ రాష్ట్ర డిజిపి కి వినతి పత్రం అందజేశారని దానికి పాల్పడ్డవారు దాన్ని ప్రోత్సహించిన వారిపై కూడా విచారణ శిక్షించాలని తెలంగాణ ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రభుత్వాన్ని కోరుతుంది. అని అన్నారు..

# అటవీ ప్రాంత భూముల ఆక్రమణకు పావులు కదుపుతున్న కాంగ్రెస్ నేతలు



## రంగంలోకి దిగిన కడియం అనుచరులు, ఇంటి అల్లుడు డాక్టర్ నజీర్ ధర్మసాగర్ అంటే మక్కువ అంటూనే ప్రజల సొమ్ము పై కన్ను వేసిన కడియం

## రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి , మాజీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య ఆరోపణ

ధర్మసాగర్ నవంబర్ 14 (మేజర్ న్యూస్): అటవీ ప్రాంత భూములపై కడియం శ్రీహరి అల్లుడు డాక్టర్ నజీర్ ఎన్నారై తో కలిసి ఆక్రమించుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశాడని రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి మాజీ శాసనసభ్యులు డాక్టర్ తాడికొండ రాజయ్య ఆరోపించారు. ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన కడియం శ్రీహరి తన కుటుంబ సభ్యులపై తీవ్ర విమర్శలు చేశారు. గతంలో ఓ పోలీస్ అధికారి, ఓ ప్రొఫెసర్, ప్రజాప్రతినిధులుగా కొంతమంది, నేడు ఎంపీ భర్తగా, కడియం శ్రీహరి ఇంటి అల్లుడుగా డాక్టర్ నజీర్ ప్రభుత్వ ఫారెస్ట్ భూములను ఆక్రమించుకునేదికై ప్రయత్నించడాన్ని ప్రజలు తిప్పి కొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ధర్మసాగర్ మండలంలో కడియం శ్రీహరి పెట్రోల్ పంపు నిర్వహిస్తుండగా దాంతోపాటు మిక్సింగ్ ప్లాంట్, దేవుని గ్రామంలో 20 ఎకరాల భూమి కొనుగోలు చేశారని ఇదంతా చట్ట ప్రకారంగా ఉందని ఆయన గుర్తు చేశారు. చట్టాన్ని అతిక్రమించి భూముల ఆక్రమణలు చేస్తే ప్రజలు ఊరుకోరని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వం ఉందని ప్రజల సంపదను కొల్లగొడితే వారిని ప్రజలంతా ఏకమై తరిమేస్తారని ఆయన ప్రభుత్వం ఉంది కదా అని కాంగ్రెస్ నేతలు కలెక్టర్ ను ఎమ్మార్వో ను ఫారెస్ట్ అధికారులను వాళ్ళకు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చుకునే విధంగా ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఫారెస్ట్ భూ అక్రమములకు పూనుకున్న ఎన్నారై రామ్ రెడ్డి, ఎంపీ కడియం కావ్య భర్త నజీర్లను ప్రజలు ఎదుర్కోవాల్సి ఉంటుందని ఆయన హితబోధ చేశారు. జిల్లావ్యాప్తంగా ఒక్క శాతం ఉన్న అటవీ భూములను రక్షించుకోకపోతే భవిష్యత్ తరాలు అన్ని రకాలుగా నష్టపోతారని నా ఆయన అన్నారు. ధర్మసాగర్ మండలం ముప్పారం, దేవునూరు, దామెర, ఎర్రగట్టు తదితరు ప్రాంతాల్లో కలుపుకొని 3950 ఎకరాల ఫారెస్ట్ ల్యాండ్ ఉందని తెలిపారు. ఇలాంటి వారు ఫారెస్ట్ భూములను ఆక్రమిస్తే చుట్టుపక్కల చెరువులు ఎండిపోతాయని, పశుపక్షాదులకు ఆహారం దొరకదని, సహజ సంపదను కోల్పోతామని, ప్రకృతి ప్రసాదించే స్వచ్ఛమైన గాలి, వర్షం పడ్డప్పుడు గుట్టల పై నుండి వచ్చే జలపాతాలను భవిష్యత్ తరాలు కోల్పోతారని ఆయన అన్నారు. ఈ అటవీ ప్రాంతం ఎక్కువగా దేవనూరు సరిహద్దులో 1095 ఎకరాలు, ముప్పారం లో 906 ఎకరాల విస్తీర్ణం కలిగి ఉందని అన్నారు. గతంలో ఈ భూముల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసిన టెక్స్టైల్ పార్క్ సైతం కడియం శ్రీహరి చేయబట్టే కోల్పోయామని ఆయన గుర్తు చేశారు. గతంలో రిజర్వ్ ఫాస్ట్ కు ఆనుకొని ఉన్న కొంత భూమిని పేదలైన రైతులకు ఇవ్వగా ఆ భూములను సైతం ఆక్రమించుకునేందుకై ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గతంలో డి మార్క్ చేసిన భూములను సైతం నేతలు కొల్లగొట్టాలని చూస్తున్నారని ఇట్టి విషయమై టిఆర్ఎస్ పార్టీ చూస్తూ ఊరుకోదని గ్రామ గ్రామాన నాయకులు కార్యకర్తలు ఒకటై ఆక్రమణం కోసం చూస్తున్న వారిని తరిమివేస్తారని అన్నారు. ఇనుప రాతి గుట్టలపై ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులతో మమేకమైన నాయకులు ఆక్రమించుకునేందుకై ఎన్నారై రామిరెడ్డి, నజీర్ల ప్రయత్నాన్ని ప్రజలు అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. 1995- 96 లో 40 ఎకరాల భూమిని పేద రైతులకు పంచారని ఆయన గుర్తు చేశారు. ఈ భూములపై ఒక ప్రొఫెసర్, ఒక పోలీస్ అధికారి, ఒక ఎన్నారై, నేడు స్వయాన ఎంపీ కడియం కావ్య భర్త నజీర్ ఆక్రమించుకోవడానికి ప్రయత్నించడాన్ని డాక్టర్ రాజయ్య తీవ్రంగా దుయ్యబట్టారు. ప్రొఫెసర్ ఆక్రమించుకున్న భూమిలో ట్రాన్స్ఫార్మర్, విద్యుత్ ఫోల్లు, కంటైనర్, బోర్ వేయించినప్పటికీ వాటిని ఫారెస్ట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నేటికీ కంటైనర్ బాక్స్ ప్రత్యక్షంగా సాక్ష్యం ఇస్తుందని రాజయ్య ఆరోపించారు. పోలీస్ అధికారి ఆక్రమించుకున్న భూమికి రెవెన్యూ అధికారులు, ఫారెస్ట్ అధికారులు చూస్తూ ఊరుకోవడంతో కాంపౌండ్ తిప్పారని అన్నారు. గతంలో ఎన్ఆర్ఐ గుట్టలు సదును చేయగా అప్పటి రెవెన్యూ అధికారులు ఫారెస్ట్ అధికారుల ఫిర్యాదుతో మిషనరీ సీజ్ చేసిన విషయం ఈ ప్రాంత ప్రజలు నేటికీ మర్చిపోలేదని అన్నారు. ఒకవేళ నిజంగా పట్టాలు ఉంటే సక్రమంగానే ఎవరి భూములు వారికి వర్తిస్తాయని డాక్టర్ రాజయ్య గుర్తు చేశారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు కలెక్టర్ అమరపాలి నేతృత్వంలో గుట్టల్లో ట్రెక్కింగ్ నిర్వహించామని ఆయన గుర్తు చేశారు. నాటి ఆర్డీఓ వాసు చంద్ర నేతృత్వంలో అప్పటి కలెక్టర్ ఆమ్రపాలి ఆదేశానుసారంగా నాలుగు మండలాల పరిధిలోని భూములను పరిశీలించి సమగ్రమైన నివేదికను సమర్పించారన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నాటి నివేదిక ఈ ప్రాంత వాసులతోపాటు కలెక్టరేట్లో భద్రంగా ఉంటుందని లేనిపక్షంలో ఇప్పటి కలెక్టర్కు తాము నివేదిక సమర్పిస్తామని అన్నారు. ఆక్రమ దారులు వినకపోతే ప్రజా ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో ధర్మసాగర్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కర్ర సోమిరెడ్డి, ధర్మసాగర్ మండలం టిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ లాల్ మొహమ్మద్, మాజీ ఎంపిటిసి మేకల విజయ్ కుమార్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు దేవనూరు, ముప్పారం గ్రామాలకు చెందిన రైతులు లక్క శ్రీనివాస్, అజయ్ ,రమేష్, దయాకర్ కందుకూరి శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# శారదా విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవం








పరకాల రూరల్ నవంబర్ 14 మేజర్ న్యూస్: పరకాల పట్టణ కేంద్రంలోని శారదా విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుక లు పాఠశాల ప్రిన్సిపాల్ మార్క సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. భారత దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని పాఠశాలలో స్వయం పరిపాలనా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులై తమ ప్రతిభాపాటలతో తరగతులను నిర్వహించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని మన సంస్కృతి సంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను ప్రతిబింబించే ప్రదర్శనలతో అలరించారు. ఈ కార్యక్రమాలో భాగంగా చిన్నారుల ప్రత్యేక వస్త్రధారణతో సభాస్థల కళకళలాడింది. పాఠశాల ప్రిన్సిపల్ మార్క సత్యనారాయణ. విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు నైతిక విలువలు, ఉన్నత ప్రమాదాలతో కూడిన విద్యను అభ్యసించాలని, విద్య ఒక్కటే మనల్ని సమాజంలో ఉన్నత స్థానంలో నిలబెట్టగలదని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయులు సుజని, నిరోష, రజీని, రజిత, నాగరాజు, అజోర్టన్ పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన సొసైటీ చైర్మన్



దుగ్గొండి నవంబర్ 14( మేజర్ న్యూస్ ):మండలంలోని చాపలబండ గ్రామానికి చెందిన పిన్నింటి సుందర్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబాన్ని మందపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు గుడిపల్లి శ్రీనివాస్ రెడ్డి గురువారం పరామర్శించారు. మృతుని కుమారుడు పిన్నింటి శ్రీనివాసును పరామర్శించి, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఆయన వెంట ఆరె కరుణాకర్ రెడ్డి, మాటూరి పరమేశ్వర్, కురంగడ్ల నరేష్, ఆరే తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసమస్యలుపరిష్కరించాలి




సిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు ఎమ్మెల్యే మురళి నాయక్ వినతిపత్రం అందజేత

నెల్లికుదురునవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య)మండల కేంద్రంలో గలప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలిసిపిఎం మండల కార్యదర్శి ఇసంపెల్లి సైదులు అన్నారు. బుధవారంమండల కేంద్రంలోకొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే మురళి నాయక్ కిసిపిఎం మండల నాయకులు వినతి పత్రాన్ని అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూమండల కేంద్రంలో గల 317, 34 , సర్వే నెంబర్ లో గల ప్రభుత్వ భూమిని దళారుల నుండి కాపాడిఇంటి స్థలం లేని నిరుపేదలకు పంచాలనిమునిగలవేడుశివారు నుండి పోయే కెనాల్ కాలువనుండిమామిడికుంటచెరువుకు కాల్వ ఏర్పాటుచేసినీరు అందించాలనిఇటీవల కురిసిన భారీ వర్షాలకు కూలిపోయినఇండ్లకు ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి పేదలను ఆదుకోవాలని ఇటీవలఅన్నారు.వర్షాలకు తెగిపోయిన చెరువులకుగుంటలకుతక్షణమేమరమ్మత్తులు చేయించి యాసంగికిరైతులకునీరుఅందించాలికోరారు. నైనాలగ్రామచెరువు కట్టకు ఇరువైపులగల సర్కార్ చెట్ల పొదలను తొలగించి రైతులను ఆదుకోవాలని తొర్రూర్ నుంచి కేసముద్రంటి ఎస్ఆర్టిసి బస్సును పునరుద్ధరించా లని వెంటనే అర్హులైన రైతులకు రైతు భరోసా రుణమాఫీచెల్లించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పెరుమాండ్ల బాబుగౌడ్,బాణాల యాకన్న,ఇసంపల్లి వెంకటయ్య, కృష్ణమూర్తి,నరసయ్య,తోట యాకయ్య,బోడ హాలియా,ఈరియా, శ్రీనివాస్ వీరన్నతదితరులు ఉన్నారు.

# విద్యార్థులు ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

### కన్నవారికి గురువులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలి

### మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు

పరకాల రూరల్ నవంబర్ 14 మేజర్ న్యూస్: భారత మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా పరకాల మండలం వెల్లంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమాదేవి అధ్యక్షతన బాలల దినోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది ఆంజనేయులు హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విద్యార్థులు ప్రత్యేక లక్ష్యం కలిగి ఉండాలని దాన్ని సాధించడానికి నిరంతరం ఇష్టంతో ఎంత కష్టమైనా సరే కృషి చేయాలని అప్పుడే వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని అన్నారు.అలాగే స్వీప్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వారి తల్లిదండ్రులకు 18 సంవత్సరాలు దాటి ఓటర్ల జాబితా లో పేరు లేకుంటే వెంటనే ఓటరుగా నమోదు చేసుకోవాలని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆటల పోటీలు మరియు ,రంగోలి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు, అనంతరం మండల విద్యాధికారి ఎస్.రమా దేవి మాట్లాడుతూ ప్రభుత్వం నుండి పాఠశాలకు



కావలసిన వసతులను అమ్మ ఆదర్శ కమిటీ ద్వారా సమకూర్చడం జరుగుతుందని ,ప్రతి విద్యార్థికి ప్రభుత్వం నుండి రెండు జతల బట్టలు ,మధ్యాహ్న భోజనం , రాగి జావా ,పాఠ్యపుస్తకాలునోటు పుస్తకాలు అందివ్వడం జరుగుతుందని వీటిని సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులను చదివించాలని ,ప్రైవేట్ పాఠశాలలకు పంపి డబ్బులు వృధా చేసుకోవద్దని తల్లిదండ్రులకు సూచించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పాఠశాల ఉపాధ్యాయులు నవీన్, బాబు,కళ్యాణి రాజారాం.జయ అనిత.మరియు అమ్మ ఆదర్శ కమిటీ చైర్పర్సన్ సంధ్య మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ మహేందర్ సింగ్ ఠాగూర్.విద్యార్థులు పాల్గొన్నారు..

# భక్తులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి






### - మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్

### - కందగిరి జాతర ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్



మరిపెడ,నవంబరు 14,మేజర్ న్యూస్(సూర్య): మహబూబాద్ జిల్లా కురవి మండలంలోని ప్రసిద్ధి చెందిన కందగిరి జాతర నేడు ప్రారంభం కానుంది.ఈ జాతరకు తెలుగు రాష్ట్రాల నుంచి భక్తుల రానున్న నేపథ్యంలో గురువారం జాతర ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ పరిశీలించి అధికారులకు పలు సలహాలు సూచనలు చేశారు.జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ సూచనల మేరకు మరిపెడ సీఐ రాజ్ కుమార్ గౌడ్ రూట్ మ్యాప్ విడుదల చేశారు.కందగిరి జాతరకు వచ్చే భక్తులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు.మరిపెడ నుంచి మహబూబాబాద్ హైవే పై గల కందికొండ ఆర్చి నుంచి అన్ని వాహనాలను లోపలికి(ఎంట్రీ) ఉంటుందని, అయ్యగారిపల్లి గ్రామం వైపు నుంచి బయటకు(ఎగ్జిట్) ఉంటుందన్నారు.లోపలికి వచ్చిన టూ వీలర్ వాహనాలకు భవ్య శ్రీ వెంచర్ ఎదురుగా గల ఎస్ఆర్ఎస్పీ కెనాల్ గుండా..వెళ్లి వెంకటేశ్వర స్వామి గుడి ఎదురుగా కేటాయించబడిన పార్కింగ్ సీ లో నిలపాలి. ఆటోలు,కార్లకు నాగులకుంట చెరువు వద్ద ఎంట్రీ పాయింట్ ఉండగా,నాగులకుంట చెరువు కట్టమీదగా వెళ్లి పార్కింగ్ ఏ, వెంకటేశ్వర స్వామి గుడి వద్ద ఉన్న పార్కింగ్ బి వద్ద పార్క్ చేయాలి.అనంతరం అన్ని వాహనాలు కూడా అయ్యగారి పల్లి గ్రామం నుంచి ఎగ్జిట్ ఉంటుందన్నారు.గుట్ట పైకి వెళ్లే భక్తులకు సాయంత్రం 4 గంటల అనంతరం అనుమతి ఉండదని, భక్తులు విలువైన వస్తువులు,ఆభరణాలను, అధిక మొత్తంలో డబ్బులు తీసుకొని రావొద్దని సూచించారు.పోలీసు సూచనలు పాటించి కందికొండ జాతరను విజయవంతం చేసేందుకు సహకరించాలని సీఐ రాజ్ కుమార్ కోరారు.ఎస్పీ వెంట తొర్రుర్ డిఎస్పీ కృష్ణ కిషోర్, ఎస్.బి ఇన్ స్పెక్టర్ చంద్రమౌళి,సీసీఎస్ ఇన్ స్పెక్టర్ శంకర్ నాయక్, సీరోల్ ఎస్.ఐ నగేష్,ఆర్.ఐ భాస్కర్,సిబ్బంది పాల్గొన్నారు.

# స్టడీ అవర్స్‌లో బాలికలకు ఇబ్బందులు

### మోడల్ హాస్టల్ ను ప్రారంభించాలి

### - ఎమ్మెల్యేకు వినతి పత్రం అందచేత

### - యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు

మరిపెడ,నవంబరు14,మేజర్ న్యూస్(సూర్య):మరిపెడ మండల కేంద్రలోని మోడల్ కళాశాలలో కొన్నేళ్ల క్రితమే నిర్మించిన వసతి గృహాన్ని ప్రారంభించాలని కోరతూ యూఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి వీరబాబు గురువారం ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా వీరబాబు మాట్లాడుతూ మోడల్ కళాశాల ఏర్పాటు చేయకుండా అధికారులు తాత్సారం చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మోడల్ కాలేజీ బాలికల హాస్టల్స్ ప్రారంభమైనప్పటికీ మరిపెడ మోడల్ ఇంటర్ బాలికల హాస్టల్ ప్రారంభానికి నోచుకోవటం లేదని,చొరవ తీసుకుని ప్రారంభించేలా చూడాలని విప్ రాంచంద్రునాయక్ ను కోరినట్లు తెలిపారు. మారుమూల గ్రామాల నుంచి మారుమూల తండాల నుంచి బాలికలు రవాణా సౌకర్యం లేక తండాల నుండి రాత్రి వేళలో స్టడీ



అవర్స్ అయినా ఇబ్బందులు పడుతున్నారన్నారు.అదే విధంగా డిగ్రీ కళాశాలకు సొంత భవనం ఏర్పాటు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో అక్షిత్, సంతోష్,సాయి,ప్రవీణ్, సుమన్,రాఖి,నరేష్, సందీప్,రవి,సంజయ్, ప్రణయ్,తదితరులు పాల్గొన్నారు.

## హసన్పర్తి సుజాత విద్యా నికేతన్ హైస్కూల్లో ఘనంగా బాలల దినోత్సవం



హసన్పర్తి, నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య). 66వ డివిజన్ హసన్పర్తి మండల కేంద్రంలోని సుజాత విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల లో గురువారం బాలల దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల కార్యక్రమం పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా 66వ డివిజన్ కార్పొరేటర్ శ్రీ గురుమూర్తి శివకుమార్ హాజరై మాట్లాడుతూ.. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు కాబట్టి విద్యార్థులు క్రమశిక్షణతో బాగా చదువుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని, దేశానికి సేవ చేయాలని కోరినారు. ఈ రోజుల్లో పిల్లలు టీవీలకు స్మార్ట్ ఫోన్లకు అలవాటు పడి చదువును నిర్లక్ష్యం చేస్తూ అనేక చెడు వ్యసనాలకు గురవుతున్నారని, మన సుజాత విద్యానికేతన్ పాఠశాల విద్యార్థులు చక్కటి క్రమశిక్షణతో అనేక పర్యావరణహిత కార్యక్రమాల్లో పాల్గొంటూ ఆదర్శంగా నిలుస్తున్నారని తెలిపినారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతరాం కర్ణ మాట్లాడుతూ.. ప్రతి సంవత్సరము పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించుకుంటున్నామని, గతంలో ప్రభుత్వం నిర్వహించిన సృజనోత్సవ కార్యక్రమాల్లో మన పాఠశాల విద్యార్థులు పాల్గొని జిల్లా, రాష్ట్ర స్థాయిలో అనేక బహుమతులు సాధించడం జరిగిందన్నారు. పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు సహ పాఠ్య అంశములు క్రీడలకు ప్రాధాన్యమిస్తూ విద్యార్థులు సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడుతున్నామన్నారు. ముఖ్య అతిథి చెప్పినట్లుగా సెల్ఫోన్లకు టీవీలకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టి ఉన్నత ఫలితాలు సాధించాలని విద్యార్థులకు ఉద్బోధించినారు. అనంతరము విద్యార్థులకు ఆటల పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, వెంకట్, ప్రవీణ్, అచ్యుత్, పి. వెంకటేశ్వర్లు, రాధాకుమారి, సబిహా, వై అరుణ, పి సుధారాణి, సిహెచ్ సంధ్యారాణి, సిహెచ్ సుచిత్ర, ఎస్ సంధ్య, గీత, ప్రవళిక, భవాని, దేవిక, లావణ్య, సరిత పాల్గొన్నారు.

### ముగిసిన 10వ జోనల్ స్పోర్ట్స్ మీట్

### - చివరి రోజు ఉత్కంఠగా కబడ్డీ పోటీలు

### - గెలుపొందిన విజేతలకు బహుతులు అందించిన

### - డీఎస్పీ కృష్ణ కిషోర్

### - ప్రిన్సిపల్ కు అభినందనలు



మరిపెడ,నవంబర్ 14,మేజర్ న్యూస్(సూర్య):అట్టహాసంగా నాలుగు రోజుల పాటు జరిగిన సోషల్ వెల్ఫేర్ సొసైటీ గురుకుల పాఠశాలల ఐదు జిల్లాల 11వ జోన్ స్పోర్ట్స్ మీట్ గురువారం ముగిశాయి. చివరి రోజు కబడ్డీ పోటీలు ఉత్కంఠగా సాగాయి.ఐదు జిల్లాలకు చెందిన 11 సోషల్ వెల్ఫేర్ పాఠశాలల నుంచి హాజరైన క్రీడాకారులు పోటీల్లో రెట్టించిన ఉత్సాహంతో పాల్గొన్నారు. అండర్-14,17,19 విభాగాల్లో జరిగిన ఈ క్రీడల్లో ఉత్తమ ప్రతిభను కనబర్చిన విద్యార్థులు గెలుపొంది బహుమతులు పొందారు. ఓటమి చెందిన విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని కనబరుస్తూ మిగత పాఠశాలల విద్యార్థులకు తోడ్పాటునందించారు. నాలుగురోజుల పాటు జరిగిన ఈ కార్యక్రమం ముగింపు రోజు తొర్రుర్ డీఎస్పీ కృష్ణ కిషోర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించారు. తొలుత కబడ్డీ జట్లను పరిచయం చేసుకుని ఫైనల్ మ్యాచ్ ను ఆసక్తిగా తిలకించారు.బహుమతి ప్రదానం అయిపోయాకా స్పోర్ట్స్ మీట్ ముగిసినట్లు జోనల్ జడ్వో స్వరూప ప్రకటించారు.క్రీడల్ని విజయవంతంగా నిర్వహించిన ప్రిన్సిపల్ దయాకర్ ను అభినందించి సన్మానించారు.అనంతరం క్రీడలను విజయవంతంగా నిర్వహించిన పీఈటీలను, పీడీలను,ఉపాధ్యాయులను సత్కరించారు.

## సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి

### - పార్టీ మండల కార్యదర్శి గుండగాని మధుసూదన్

మరిపెడ,నవంబరు14,మేజర్ న్యూస్(సూర్య):డోర్నకల్ పట్టణంలో ఈనెల 16.17 లలో జరగబోయే సిపిఎం పార్టీ మహబూబాబాద్ జిల్లా 3వ మహాసభలను నూ జయప్రదం చేయలని పార్టీ మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్ పిలుపునిచ్చారు.గురువారం ఆయన మరిపెడ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ 16,17వ తేదీల్లో జరిగే మహాసభల ముఖ్య ఉద్దేశం గత మహాసభ నుండి ఈ మహాసభ వరకు పార్టీ తీసుకున్న కర్తవ్యాల మీద చర్చించి భవిష్యత్తు కర్తవ్యాలను నిర్మించుకోవడమన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాల వల్ల దేశం రాష్ట్రం అప్పుల్లోకి వెళ్లిపోయిందని ఆయన ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు పార్టీ పూర్తి కాలం నాయకుడు బాణాల రాజన్న,కందాల రమేష్, బోడపట్ల రాజశేఖర్,కొండ ఉప్పలయ్య,దొంతు మమత, తదితరులు పాల్గొన్నారు.

## నేడు 'డయల్ యువర్ డీఎం'



మహబూబాబాద్,నవంబర్14మేజర్ న్యూస్(సూర్య):ఆర్టీసీ ప్రయాణికులకు మెరుగైన సేవలందించేందుకు శు క్రవారం సాయంత్రం 4 గంటల నుంచి 5 గంటల వర కు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మహబూబాబాద్ డిపో మేనేజర్ ఎం. శివప్రసాద్ తెలిపారు. ప్రయాణికులు తమ సూచనలు, సలహాలు తెలియజేయడానికి 8500324880కు ఫోన్ చేయవచ్చని సూచించారు. ప్రయాణానికి ఆర్టీసీ బస్సులే ఉత్తమమని ఆయన చెప్పారు.

## అంగన్వాడీ కేంద్రంలో జాతీయ బాలల దినోత్సవం వేడుకలు



దేవరుప్పుల నవంబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల కేంద్రంలోని ఐదవ అంగన్వాడీ కేంద్రంలో జాతీయ బాలల దినోత్సవం వేడుకలను గురువారం అంగన్వాడీ టీచర్ కే. భాగ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజును పురస్కరించుకొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పిల్లలకు చాచా నెహ్రూ వేషధారణ వేసి, నెహ్రూ ఔన్నత్యాన్ని విద్యార్థులకు తెలియజేశారు. నేటి బాలలే రేపటి పౌరులు అని, ప్రతి ఒక్కరూ విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవాటు చేసుకోవాలని పిల్లలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా ఉప్పుల రేణుక చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

### అదనపు కలెక్టర్ ను కలిసిన టిజిఓ సంఘం నాయకులు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, నవంబర్14,మేజర్ న్యూస్ (సూర్య): నూతనంగా పదవి బాధ్యతలు స్వీకరించిన రెవిన్యూ అదనపు కలెక్టర్ కె .వీరబ్రహ్మ చారి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క తెలంగాణ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ రఫీ అందజేశారు. ఆయన వెంట కార్యదర్శి కొప్పు ప్రసాద్ ఉపాధ్యక్షుడు సురేష్ ,సోమ్లా, రంజిత్, ట్రెస్స జిల్లా అధ్యక్షుడు భగవాన్ రెడ్డి,తదితరులు ఉన్నారు.

# విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలి



### - విద్యార్థులు వ్యక్తి గత శుభ్రత పాంటిచాలి
### - విద్యాలయాలు ఆధునిక దేవాలయాలు
### - విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి
### - ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి
### - ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్
### - మోడల్ గురుకులంలో సైన్స్ ల్యాబ్ గది, కంప్యూటర్ ల్యాబ్ ప్రారంభం

మరిపెడ,నవంబరు 14,మేజర్ న్యూస్(సూర్య): విద్యాలయాలు ఆధునిక దేవాలయాలు అని, అందులో విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసిస్తూ ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా.జాటోతు రాంచంద్రునాయక్ ఆకాంక్షించారు.బాల్యం నుంచి కష్టపడి వ్యక్తి గత పనులను కూడా స్వతహాగా చేసుకుంటే భవిష్యత్తులో ఎంతటి కష్టాన్ని కూడా భరించగలిగే మనసిక స్థైర్యం ఏర్పడుతుందని అభిప్రాయపడ్డారు. గురువారం ఆయన మరిపెడ మండల కేంద్రంలోని మోడల్ పాఠశాలలో నూతనంగా నిర్మించిన సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్ లను ప్రారంభించారు.తొలుత నెహ్రూ జయంతి,బాలల దినోత్సవం సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యయులైన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఛాఛా నెహ్రూ జీవితం గురించి,కాంగ్రెస్ పార్టీ విద్యా వికాసం కోసం దేశంలో స్థాపించిన విశ్వవిద్యాలయాలు,ఉపాధి కల్పన గురించి విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తోందని, కార్పొరేట్ స్థాయి ప్రమాణాలు పేద విద్యార్థులకు అందించటమే తమ లక్ష్యమన్నారు.అంతే కాకుండా ప్రపంచంతో పోటీ పడాలంటే సాంకేతిక విద్య అంత్యంత ఆవశ్యకమని, అందుకోసం విద్యార్థులకు అందుబాటులోకి కంప్యూటర్ ల్యాబ్ తీసుకొస్తున్నామన్నారు. విద్యార్థులు వ్యక్తి గత శుభ్రతతో పాటుగా పరిసరాలను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.తాను కూడా గురుకల విద్యార్థినే అని,విద్యను అభ్యసిస్తూనే క్రీడలు,పరిశుభ్రత పట్ల కూడా మక్కువ ఎక్కువగా ఉండేదని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటి కొమ్ము యుగంధర్ రెడ్డి,కేసముద్రం మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ పెద్దబోయిన ఐలమల్లు, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజుద్దీన్,ప్రిన్సిపల్ షేక్ అక్తర్ పాష,పేరెంట్స్ కమిటీ చైర్మన్ గండి విష్ణు,మాజీ సర్పంచ్ కృష్ణ,మండల నాయకులు పానుగోత్ రాంలాల్,బోర గంగయ్య,షేక్ అఫ్జల్,కారంపూడి ఉపేందర్, వీసారపు శ్రీపాల్ రెడ్డి,కొంపెల్లి సురేందర్ రెడ్డి,గుండగాని వెంకన్న,గంధసిరి బిక్షపతి, సర్వర్ పాషా,భాషిపంగు రవికాంత్,లెజెండ్ పర్శరాములు,చెన్నూరు మహేష్,బయ్య లింగయ్య తదితరులు ఉన్నారు



# మత్స్యకారులకు అండగా ప్రజా ప్రభుత్వం

### తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి రెడ్డి

తొర్రూరు నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య )మత్స్యకారుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అన్నారు.పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి ఆదేశాల మేరకు గురువారం తొర్రూరు పెద్ద చెరువుతో పాటు మండలంలోని గోపలగిరి గ్రామంలో ఉన్న పెద్ద చెరువులలో మత్స్యశాఖ అధికారులతో కలిసి ప్రభుత్వం పంపిణీ చేస్తున్న ఉచిత చేప పిల్లలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొడుగు శ్రీనివాస్ తో కలిసి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ గంగపుత్రుల ఆర్థిక అభివృద్ధియే ధ్యేయంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేప పిల్లలు పంపిణీ చేసినట్లు తెలిపారు,అన్ని కుల వృత్తుల అభివృద్ధికి సీఎం రేవంత్ రేడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలోని చెరువులలో చేప పిల్లలు పంపిణీ చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని,చేపల ఉత్పత్తి గణనీయంగా పెంచడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో మత్స్యశాఖ జిల్లా అధికారి బి.వీరన్న, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలువాల సోమయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు హనుమాండ్ల నరేందర్ రెడ్డి, జీనుగా రవీందర్ రెడ్డి, గజ్జి దర్గయ్య, తొర్రూరు సొసైటీ అధ్యక్షులు శంకర బోయిన యాకన్న, ఉపాధ్యక్షులు గంధం చంద్ర మూర్తి,ప్రధాన కార్యదర్శి అలవాల రాము,గోపలగిరి ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గంగారబోయిన సుధాకర్, కార్యదర్శి పులిగుజ్జ మహేష్,అధికారులు విష్ణు, వేణు, శ్రీనివాస్, ముదిరాజ్ సంఘం నాయకులు రెడ్డబోయిన మహేష్, పి. రామచంద్రు, హరికృష్ణ, పూర్ణచందర్, మురళి, మల్లయ్య, రవి, ఉపేందర్, యాకన్న, మురళి, ఏకాంబరం తదితరులు పాల్గొన్నారు.



# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పేద కుటుంబానికి చేయూత



### పి డి జి లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి

తొర్రూర్ నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య )లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూర్ వారి ఆధ్వర్యంలో మండలపరిది లోని అరిపిరాల గ్రామానికి చెందిన పేద మహిళ కుటుంబానికి స్థానిక రామచంద్ర నర్సింగ్ హోమ్ లో పి డి జి లయన్ డాక్టర్ రాజేందర్ రెడ్డి గారి చేతుల మీదుగా 25 కేజీల నాణ్యమైన బియ్యము, బెడ్ షీట్లు, చీరలు, కోతుల బెడద వలన ఇంటి పై భాగము పాడైపోవడంతో ఇంటి పై భాగాన్ని రక్షించుటకు ఒక టార్పాలిన్ ను అందించనైనది. లయన్ రాజేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు వారు చేస్తున్నటువంటి సేవలు అమోఘమని, ఎప్పుడు ప్రజలతో మమేకమై, వారి కనీస అవసరాలను తీరుస్తున్నందుకు అధ్యక్ష కార్యదర్శులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లయన్స్ నవీన్ కుమార్, తమ్మెర విశ్వేశ్వరరావు గారు అరిపిరాల గ్రామవాసులు పాల్గొన్నారు

## ఇనుగుర్తి మండలంలో పలు ఎరువుల దుకాణాలపై జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ



ఇనుగుర్తి, నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రం మరియు చిన్న ముప్పారం గ్రామంలోని పలు ఎరువుల దుకాణాలపై గురువారం మహబూబాబాద్ జిల్లా వ్యవసాయ అధికారి విజయ నిర్మల ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.తనిఖీలలో భాగంగా ఆమె పలు ఎరువుల దుకాణాలను సందర్శించి స్టాక్ రిజిస్టర్,బిల్ బుక్స్,ఇతర ధ్రువ పత్రాలను పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రతి ఎరువుల దుకాణాల నిర్వాహకులు విధిగా స్టాక్ బోర్డ్,బిల్ బుక్స్,స్టాక్ రిజిస్టర్,సేల్ రిజిస్టర్ మరియు సంబంధిత ధ్రువ పత్రాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించుకోవాలని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా నిర్వహించే ఎరువుల దుకాణాలపై చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్,వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ పాల్గొన్నారు.

## సిద్దార్థ హైస్కూల్ లో స్వయంపాలన దినోత్సవం కరస్పాండెంట్ ప్రిన్సిపల్ ముత్తినేని జయప్రకాష్ ఆధ్వర్యంలో



తొర్రూరు నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య)భారతదేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్ లాల్ నెహ్రూ పుట్టిన రోజు,బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పట్టణ కేంద్రంలోని సిద్దార్థ హై స్కూల్ లో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా రోజువారికి భిన్నంగా పాఠశాలకు చెందిన దాదాపు 33 మంది విద్యార్థులు వివిధ సబ్జెక్టుల ఉపాధ్యాయులై తరగతులలో బోధించారు. డీఈవోగా సౌజన్య, ప్రిన్సిపాల్ గా లోకేష్ వ్యవహరించారు.బోధనా వృత్తి అన్ని వృత్తుల కంటె ఎంతో కఠినమైనదని,ఎన్నో సవాల్లతో కూడుకున్నదని అందుకు ఉపాధ్యాయులు ప్రతి రోజూ ఎంత సాధన చేయవలసివస్తున్నదో ఈ ఒక్క రోజు అనుభవం మాకు తెలియజేసినదని ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ ముత్తినేని జయప్రకాశ్ మాట్లాడుతూ విద్యార్థులు తోటి విద్యార్థులకు ఉపాధ్యాయులుగా వ్యవహరించి పాఠాలు బోధించడం గర్వకారణమన్నారు.ఉత్తమ ప్రతిభ కనబరిచిన యాక్టింగ్ టీచర్స్ కు బహుమతులతో పాటుగా ప్రశంసా పత్రాలను అందించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముత్తినేని సోమేశ్వర రావు,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు, బోధనేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి బాలలే రేపటి పౌరులు



మరిపెడ,నవంబర్ 14,మేజర్ న్యూస్(సూర్య):నేటి బాలలే రేపటి పౌరులుని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ అర్జున్ నాయక్ అన్నారు.దేశ మొట్టమొదటి ప్రధాన మంత్రి జవహర్‌లాల్ నెహ్రూ దేశానికి ఎక్కువ కాలం ప్రధానిగా సేవలు అందించారని అన్నారు.బ్రిటిష్ పాలనలో చతికిలపడ్డ దేశాన్ని తనదైన దార్శనికత, ముందుచూపుతో పురోగతి దిశగా నడిపించారని 1889 నవంబర్ 14న పుట్టిన నెహ్రూకు పిల్లలన్నా,గులాబీలన్నా అమితమైన ప్రేమ అని అన్నారు.అందుకే భారత తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు.నెహ్రు ఎక్కడికెళ్లినా.. పిల్లలను వెతికి మరీ ఆప్యాయంగా పలకరించేవారు.వారికి కానుకలను ఇచ్చి ఉత్సాహపరిచేవారు.ప్రధాని కాకముందు స్వతంత్ర పోరాటంలో భాగంగా ఆయన పలుమార్లు జైలు జీవితం అనుభవించారు.పిల్లలంటే ఎంతో ఇష్టమైన నెహ్రూకు తన కుమార్తె ఇందిర అంటే ఎనలేని అభిమానం.అందుకే ఆయన జైలు గోడల మధ్య నుంచి ఆమెకు అనేక ఉత్తరాలు రాసేవారు.స్వతహాగా రచయిత అయిన నెహ్రు తన కుమార్తెకు రాసిన ఉత్తరాల్లో బోలెడు మంచి సంగతులు చెప్పేవారు.పిల్లలు ఎలా ఉండాలి? ఎలాంటి విషయాలు నేర్చుకోవాలి? సమాజంలో మంచి, చెడులను ఎలా గ్రహించాలి? సమస్యలను ఎలా అధిగమించాలి తదితర అంశాలను కూలంకషంగా వివరించేవారు.నెహ్రూ నింపిన ఉత్సాహం, ధైర్యంతోనే ఇందిర 'ఉక్కు మహిళ'గా రూపొందారని,ప్రధానిగా సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకొని దేశాన్ని ముందుకు నడిపారు.తన కుమార్తె ఇందిరకు నెహ్రు రాసిన ఉత్తరాలు నేటి తరానికి పాఠాలయ్యాయి.ఆయన చెప్పిన ఆ మంచి మాటలు మనం ఎప్పటికీ ఆచరించదగినవే అని అన్నారు.పిల్లలకు కూడా పండిట్ నెహ్రూ అంటే వల్లమానిన ప్రేమ. ఆయణ్ని ముద్దుగా 'చాచా నెహ్రూ', 'చాచాజీ' అని పిలుచుకుంటారు.1964లో నెహ్రూ మరణించిన తర్వాత ఆయన పుట్టిన రోజును 'బాలల దినోత్సవం'గా నిర్వహించాలని భారత ప్రభుత్వం నిర్ణయించిందని అందుకే నాటి నుంచి నవంబర్ 14 ను బాలలే దినోత్సవంగా జరుపుకొంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గుగులోతు మంగీలాల్,జి.కవిత,లింగాల మహేష్ గౌడ్, వెంకటేశ్వరరావు,సందీప్, ఆదిలక్ష్మి,సారిక విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే వరి ధాన్యం అమ్ముకోవాలి





## ప్రభుత్వం అందించే 500 రూ,,బోనస్ పొందాలి

## కొనుగోలు కేంద్రాలలో రైతులను తరుగు పేరుతో మోసంచేయొద్దు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే రేవూరి

పరకాల రూరల్ నవంబర్ 14 మేజర్ న్యూస్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులను రాజులను చేయాలని లక్ష్యంతో ఏకకాలంలో రైతు రుణమాఫీ చేసి ప్రపంచంలోనే అగ్రగామిగా నిలిచిందని ఇచ్చిన మాట తప్పకుండా రైతులు పండించిన సన్న వరి ధాన్యానికి మద్దతు ధర ప్రకటించి బోనస్ ఇచ్చేలా చర్యలు చేపట్టిందని కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యం అమ్ముకొని రైతులు ప్రభుత్వం అందించే బోనస్ పొందాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు. గురువారం నడికుడ మండల కేంద్రంలో మరియు మండలంలోని నార్లపూర్ గ్రామంలో గ్రామైక్య మహిళా సమైక్య సంఘాల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి హాజరై ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూరైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని,గత ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని అన్నారు.ఏ గ్రేడ్‌కు రూ. 2320, కామన్ రకానికి రూ.2300 ధర చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్నట్లు ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17% మాయుచర్ ఉండాలి అని అన్నారు.

నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లుల కు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమే సన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకు ఈ విషయంపై అవగాహన కల్పించాలని సూచించారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో మౌలికసదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు. రవాణ, హమాలీలు, గోనె సంచుల కొరత రాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి డిఆర్ డిఏ ఏపీడి సుధీర్ డిఆర్డిఏ డి పి ఎం ప్రకాష్ ఆర్డీవో నారాయణ తహసిల్దార్ నాగరాజు ఎంపీడీవో శ్రీనివాస్ ఏవో జై సింగ్ ఏపిఎం రమాదేవి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ సీనియర్ నాయకులు మల్లారెడ్డి.సీసీలు.కుమారస్వామి.రేణుక.నడికూడ మరియు నార్లపురం కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు నడి కూడ మహిళా సంఘం కమిటీ సభ్యులు తాళ్లపల్లి స్రవంతి..లక్ష్మి.పవిత్ర.శైలు.కావ్య. నార్లపురం మహిళా సంఘం కమిటీ సభ్యులు.స్వరూప.ఉమా.సౌందర్య.శోభ.చంద్రకళ.రేణుక.మరియు రైతులు హమాలీలు తదితరులు పాల్గొన్నారు.



## టీఎస్ యుటిఎఫ్ మండల కార్యవర్గంఏకగ్రీవ ఎన్నిక
## అధ్యక్ష కార్యదర్శులుగా రంజిత్ కుమార్,జనార్దన్





నెల్లికుదురు నవంబర్ 14 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోనిటీఎస్ యుటిఎఫ్ మండల కార్యవర్గంఎన్నికైనట్లుజిల్లా అధ్యక్షులు మురళీకృష్ణ తెలిపారు.గురువారంమండల కేంద్రంలోటీఎస్ యుటిఎఫ్ మండల కార్యవర్గాన్నిజిల్లాఅధ్యక్షులు ఏమురళీకృష్ణ ఆధ్వర్యంలోమండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరంమురళీకృష్ణ మాట్లాడుతూమండలం లోని మునిగలవీడు హై స్కూల్ లో విధులు నిర్వహిస్తున్నఉపాధ్యాయులు రంజిత్ కుమార్‌ని మండలఅధ్యక్షులుగా, మదనతుర్తి యుపిఎస్ పాఠశాల లోవిధులునిర్వహిస్తున్నజనార్ధన్‌ని ప్రధానకార్యదర్శిగా ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులునరేంద్ర కుమార్,సునీత, కోశాధికారిగా భాస్కర్, కార్యదర్శులుయాకూబ్,లక్ష్మయ్య, యుగంధర్,సాయి ప్రసన్న,ఆడిట్ కమిటీ కన్వీనర్ గాఏరాజయ్య ,ఆడిటర్ రవీందర్,ఆడిట్ సభ్యులుగా అనూష లనుఏకగ్రీవ ఎన్నికైనట్లు తెలిపారు.

## కందికొండ జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జాటోత్ రాంచందర్ నాయక్

### భక్తులకు అధికారులు అందుబాటులో ఉండాలి

### అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూడాలి



కురవి,నవంబర్ 14,మేజర్ న్యూస్ (సూర్య):నేడు కందికొండ జాతర జరగనున్న సంధర్భంగా కందగిరిగుట్ట వద్ద గురువారం ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే జాటోత్ రాంచందర్ నాయక్ పర్యటించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశాలిచ్చారు.రాష్ట్ర నలుమూలల నుండి రానున్న భక్తులు ఇబ్బందులకు గురి కాకుండా చూడాలని అన్నారు. కురవి మండలంలోని కందికొండ గుట్ట దిగువ బాగాన భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన వసతులను ఆయన పరిశీలించారు.కార్యక్రమంలో ఎండిఓ వీరబాబు, మండల పార్టీ అధ్యక్షులు అంబటి వీరభద్రం,మాజీ జెడ్పీటిసి బండి వెంకట్ రెడ్డి,ఆలయ కమిటీ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి,సీరోల్ మండల ఉపాధ్యక్షులు మలిశెట్టి వేణు,ధర్మకర్త బాలగాని శ్రీనివాస్ సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు కొర్ని అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



కేసముద్రం,నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): బాల దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మండలం లోని ఎంపీ యుపీఎస్ రంగాపురం పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠములు బోధించారు. అనంతరం పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు గోపాల శ్రీధర్ మాట్లాడుతూ... విద్యార్థులందరూ చిన్నప్పటినుండి కష్టపడి చదివితేనే ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి జీవితంలో మంచి స్థాయిలో స్థిరపడాలని సూచించారు.స్వయం పరిపాలన దినోత్సవం లో పాఠశాల ప్రధానోపాధ్యా యులుగా ప్రభాస్, ఉపాధ్యాయులుగా సాహితీ,మేఘన,దీపక్, సాత్విక్, ధనుష్,కవిత, తేజ,యశ్వంత్ వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవి, షాహిదా,రమేష్, సరిత, ఓమ సంతోష్,కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం







కొత్తగూడ నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య): మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోగురువారం రోజు బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపాల్ భానోత్ వెంకన్న మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ పుట్టినరోజు సందర్భంగా బాలల దినోత్సవం అన్ని పురస్కరించుకొని దినోత్సవం జరుపుకున్నామని కళాశాలలో స్వయం పరిపాలన దినోత్సవంలో అధ్యాపకులుగా నటించిన విద్యార్థులకు తరగతి గదిలో ఉపాధ్యాయులు ఏ విధంగా విద్యార్థులకు విద్యను బోధించు చున్నారో ఈరోజు ఉపాధ్యాయులుగా నటించిన విద్యార్థులకు అర్థం చేసుకుంటారని అధ్యాపకులుగా నటించిన విద్యార్థులు అందరూ చాలా బాగా బోధించారని తమ వద్ద విద్య నభ్యసించిన విద్యార్థులు అభివృద్ధి సాధించినప్పుడే ఉపాధ్యానికి నిజమైన సంతోషం కలుగుతుందని ఉపాధ్యాయ వృత్తి చాలా పవిత్రమైన వృత్తి అని విద్యార్థి అభివృద్ధికి తల్లి తండ్రి తర్వాత ఉపాధ్యాయుడేదోహదపడతాడని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కళాశాల విద్యార్థులుపాల్గొన్నారు.

# అయ్యప్ప స్వాముల హృదయాలను గెలుచుకున్న ముస్లిం యువకుడు





### వెల్లివిరిసిన మతసామరస్యం

### అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసిన ముస్లిం యువకుడు

### “అన్నదాత సుఖీభవ” అంటూ నిండు మనస్సుతో ఆశీర్వదించిన అయప్ప స్వాములు

### గత మూడేళ్లుగా ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో భిక్ష ఏర్పాటు చేస్తున్న ముస్లిం యువకుడు. ఎస్ కే సల్మాన్ పాషా

కొత్తగూడ నవంబర్ 14 (మేజర్ న్యూస్ (సూర్య) కొత్తగూడ మండల కేంద్రంలో మతసామరస్యంవెల్లివిరిసింది. హిందూ-ముస్లిం ఐక్యతకు అద్దం పట్టే ఘటన ఇది. ఓ ముస్లిం సోదరుడు.. అయ్యప్ప మాలధారులకు భిక్ష ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించి,మత సామరస్యాన్నిచాటుకున్నాడు. మతాలువేరైనా.మనుషులంతా ఒక్కటే అనే భావనతో అన్నదానం చేసిన ఘటన మహబూబాబాద్ జిల్లా లో నీ కొత్తగూడ మండల కేంద్రంలో చోటుచేసుకొంది.మండల కేంద్రానికిచెందినఎస్.కె.సల్మాన్ పాషా అనే ముస్లింయువకుడు గురువారం నాడు మండల కేంద్రంలో నీ గాంధీనగర్ లో ఉన్న అయ్యప్ప గురు స్వామి యాదగిరి గోవర్ధన్ కుటీరంలో అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేసి స్వయంగా సల్మాన్,వడ్డించిమతసామరస్యాన్నిఘనంగాచాటాడు..ప్రతి సంవత్సరం కార్తీక మాసంలోనే గత మూడేళ్లు నుండి అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు చేస్తున్ననాని అదే విధంగా ఈ సంవత్సరం కూడా భిక్షను ఎర్పాటు చేసినట్లు సల్మాన్ తెలిపారు.భిక్ష ఏర్పాటు చేసిన సల్మాన్ ను గురు స్వామి యాదగిరి గోవర్ధన్ ఆధ్వర్యంలో లో అన్నదాత సుఖీభవ అంటూ నిండు మనస్సుతో సల్మాన్ ను ఆశీర్వదించారు. భగవంతుని దృష్టిలో అందరూ సమాన మేనని, హిందు, ముస్లింలు కలిసిమెలిసి మెలగాలన్నదే తన అభిమతమని.. అందుకే భిక్షను ఏర్పాటు చేసినట్టు ఆయన చెప్పారు. ప్రతి ఒక్కరూ కుల, మతాలకు అతీతంగా ఉండాలని సల్మాన్ ఆకాంక్షించారు.తన మతంపై ప్రేమ ఉందని, అదే సమయంలో ఇతర మతాలపైనా గౌరవం ఉందని సల్మాన్ తెలిపారు.. కులాలు, మతాల పేరుతో ఘర్షణకు దిగి మత సామరస్యాన్ని దెబ్బతీస్తున్న ఈ సమాజంలో సల్మాన్ చేసిన ఈ పని మంచి సందేశాన్ని పంపింది. ముఖ్యంగా మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా హిందువులు, ముస్లింల మధ్య సామరస్య సందేశాన్ని అందించిందిఅని పలువురు అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో గురు స్వామి యాదగిరి గోవర్ధన్,వాసం వీరాస్వామి,యాదగిరి కిరణ్ కుమార్,మల్లెల వీరాస్వామి,వాట్టం సుదర్శన్,సురేష్,రాజన్న పాల్గొన్నారు.

# రామసముద్రంలో చేప పిల్లలు పంపిణీ చేసిన మత్స్యకారులు

### ముఖ్యఅతిథిగా పాల్గొన్న పంచాయతీ కార్యదర్శి అంజద్ అలీ

తొర్రూరునవంబర్14 మేజర్ న్యూస్(సూర్య) రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేసిన చేప పిల్లలనుమండలం లోని గుర్తూరు గ్రామచెరువు రామ సముద్రంలోగ్రామ పంచాయతీ కార్యదర్శిఅంజద్ అలీ చేతుల మీదుగా కొబ్బరికాయలు కొట్టి మత్స్యకారుల ఆధ్వర్యంలో గురువారంచేప పిల్లలను పంపిణీ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ చేస్తూవారి జీవన ఉపాధిని ప్రోత్సహిస్తుందని అన్నారు.మత్స్యకారులుఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనిఅభివృద్ధి దిశగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలోసొసైటీ అధ్యక్షులు పిల్లి



నాగరాజు,మాజీ సొసైటీ అధ్యక్షులుసింగరం కుమార్ సింగారం శ్రీనివాస్,డైరెక్టర్లుసింగరం కిరణ్ కుమార్,మురళి,మత్స్యకారులు పిల్లిసత్తయ్య, బోయిని రాజన్న,ఐలయ్య,రాంబాబు,చందర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ మండల నాయకులు దావెర అనిల్ కుమార్ జన్మదిన వేడుకలు



దేవరుప్పుల నవంబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని కోలుకొండ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దావెర అనిల్ కుమార్ జన్మదినోత్సవ వేడుకలను గురువారం కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయం ఆవరణలో మండల పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలువాతో ఘనంగా సత్కరించి కేక్ కట్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నల్ల అండాలు, కొడకండ్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దారావత్ సురేష్ నాయక్ నియోజకవర్గ యూత్ అధ్యక్షులు రాజేష్ నాయక్ జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి తోటకూరి పాండు కృష్ణ మండల ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఇనుముల నాగరాజు భూక్య సజ్జన్ నాయక్ కాడబోయిన గణేష్ ఎండీ రసూల్ నాయకులు బోనగిరి యాకస్వామి పులిగిల్ల వెంకన్న బానోత్ భాస్కర్ గుగులోతు రాజేందర్ దౌపాటి నర్సింహా రెడ్డిరాజుల రమేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఉప్పుల ఉప్పలయ్య బానోతు శ్రీను నునావాత్ నరసింహా భూక్య యాద పల్లపు రవి జక్కుల గంగరాజు గుగులోత్ నరేందర్ రాగడి సోమన్న విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు కొంగరి ఉమేష్ చింత నిఖిల్ తోటకూరి వెంకన్న కాంటూరి నర్సింగరావు సురేష్ మధు సోషల్ మీడియా కో-ఆర్డినేటర్లు గనుపాక ప్రదీప్ సాత్విక్ అశోక్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతులకు గొప్ప సదవకాశం

### ఎస్బిఐ ఆర్సెటి లో జర్దోషి మగ్గం వర్క్ ఉచిత శిక్షణ

### వివరాలు వెల్లడించిన సంస్థ డైరెక్టర్ బాస రవి



హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య:భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ నిర్వహించు జర్దోషి మగ్గం వర్క్ శిక్షణ కార్యక్రమాలు ప్రారంభమవుతాయని సంస్థ డైరెక్టర్ బాస రవి ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు వరంగల్ రూరల్, హనుమకొండ, భూపాలపల్లి, జనగాం, ములుగు, మహబూబాబాద్ జిల్లాల అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవని ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకొవాలన్నారు.ఈ మేరకు అభ్యర్థుల యొక్క అర్హతలు వెల్లడించారు. వయోపరిమితి 18-45.సం గలవారై తెలుగు లో చదవటం రాయటం రావాలని, చదువు కొనసాగిస్తున్న విద్యార్థులు అర్హులు కాదని స్పష్టం చేశారు. తెలుపు రేషన్ కార్డ్ కలిగి వుండవలెనని అన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 4 పాస్ పోర్ట్ సైజు ఫోటోలు, రేషన్ కార్డ్, ఆధార్ కార్డు, విద్యార్హత జిరాక్స్ కాపీలను తీసుకొని భారతీయ స్టేట్ బ్యాంకు - గ్రామీణ స్వయం ఉపాధ శిక్షణా సంస్థ (ఎస్బిఐ ఆర్సెటి)సంస్కృతి విహార్ టిటిడిసి, హసన్ పర్తి లో 2.12.2024 లోగా పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు.శిక్షణ కార్యక్రమం 2.12.2024 నుండి ప్రారంటమగుతుందని,శిక్షణ కాలంలో ఉచిత భోజనం, వసతి సదుపాయం కల్పించబడును. కోర్స్ సంబంధించిన మెటీరియల్ కూడా ఉచితంగా ఇవ్వబడును.శిక్షణ పూర్తి చేసిన అభ్యర్థులకు యోగ్యతా పత్రం (సర్టిఫికేట్) ఇవ్వబడును.మరిన్ని వివరాలకు, 9849907873, 9704056522 6281260878, 9949108934, నంబర్లను సంప్రదించగలరని తెలిపారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన చిలువేరు సమ్మయ్య గౌడ్

### సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యం,నిత్యావసర సరుకులు అందజేత

కేసముద్రం,నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య):కేసముద్రం విలేజ్ పరిధిలోని చైతన్య నగర్ కాలనీకి చెందిన కొమ్ము ముత్తమ్మ ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న గోపా డివిజన్ అధ్యక్షులు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ గురువారం మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని వ్యక్తం చేశారు.అనంతరం సమ్మయ్య గౌడ్ సమ్మిగౌడ్ ఫౌండేషన్ తరపున మృతురాలి కుటుంబానికి 50 కిలోల బియ్యం,నెలకు సరిపడా నిత్యవసర వస్తువులను అందజేసి మృతురాలి కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ పరామర్శలో సమ్మి గౌడ్ వెంట ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య,కొండేటి కళాధర్, పబ్బతి ప్రశాంత్ గౌడ్, కొమ్ము రాహుల్, రవి, జల్లంపల్లి తేజ,గ్రామ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి,కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ మాసాడి శ్రీనివాస్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కీర్తి సురేందర్,కాంగ్రెస్ పార్టీ మండల ఓబీసీ అధ్యక్షులు చిట్ల సంపత్,గ్రామ




కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు ఎన్నమాల మహేందర్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు అజ్మీర రమేష్, పెంద్యల లక్ష్మణ్,కీర్తి సుధాకర్,పందుల సారయ్య,ఎస్.కె యాకూబ్,ఎండి మైబూబ్,వల్లందాసు మురళి,కొమ్ము రామకృష్ణ,కొమ్ము మధు,కొమ్ము భరత్, ఆకాష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల డీలర్స్ తో సమావేశం

### మండల వ్యవసాయ అధికారి నవీన్

వెంకటాపురం నూగూరు నవంబర్ 14 సూర్య మేజర్ న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో విత్తన, పురుగుమందులు మరియు ఎరువుల డీలర్స్ సమావేశం మండల వ్యవసాయ అధికారి నవీన్అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ
డీలర్ లు అందరూ నాణ్యమయిన ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు మాత్రమే రైతులకు విక్రయించాలని, ఎమ్మార్పీ ధరలు మించి అమ్మకూడదని తెలిపారు, అలాగే రైతులు ఆయిల్ పామ్ పంటలు వేసే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు, రాబోయే యాసంగి కాలమునకు సంబంధించి నాణ్యమైన విత్తనాలు, పురుగుమందులు, గడ్డి మందులు మరియు రసాయనిక ఎరువులైనటువంటి యూరియా, డి ఏ పి, కాంప్లెక్స్ ఎరువులను రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. అన్ని సరుకులకు సంబంధించి కంపెనీ నుంచి బిల్లులు, ప్రిన్సిపల్ సర్టిఫికెట్లు ఎప్పటికప్పుడు స్టాక్ రిజిస్టర్ నందు పొందుపరచాలన్నారు. రైతులకు నాణ్యమైన పురుగుమందులు, గడ్డి మందులు అవసరం మేరకే జాగ్రత్తగా విక్రయించాలని హెచ్చరించారు.రైతులకు విధిగా




కొనుగోలు రశీదు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అంతే కాకుండా కాలం చెల్లిన ఎరువులను, పురుగు మందులను విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని,అలాగే రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులో ఉంచాలన్నారు. ఈకార్యక్రమంలో ఎరువుల, విత్తన, పురుగు మందుల షాపు డీలర్స్ తో పాటు జిల్లా ఉపాధ్యక్షులు తోట మల్లిఖార్జున్ , వ్యవసాయ విస్తరణ అధికారులు శ్యామ్ కుమార్, ప్రియాంక, శ్రీకన్య లు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన ఇంచార్జీ తహసీల్దార్

కేసముద్రం,నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మండలం మహమూద్ పట్నం, కేసముద్రం గ్రామ పరిధిలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేసముద్రం ఇంచార్జ్ తహసీల్దార్ రాగం ఎర్రయ్య గురువారం పరిశీలించారు. ధాన్యం విక్రయానికి తెచ్చిన తర్వాత రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు.రైతులు ధాన్యం కేంద్రానికి ధాన్యం విక్రయానికి తెచ్చే ముందు బాగా ఆరబెట్టి, శుభ్రం చేసి ప్రభుత్వం నిర్దేశించిన నాణ్యత ప్రమాణాల ప్రకారం తీసుకురావాలని కోరారు. సన్న, దొడ్డు ధాన్యం విక్రయానికి వేరువేరుగా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, సన్న ధాన్యానికి అదనంగా క్వింటాలకు రూ.500 బోనస్ ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. ధాన్యం సేకరణ పూర్తి చేసి కాంటాలు కాగానే గోదాముకు తరలించేందు కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ధాన్యం కొనుగోళ్లలో జాప్యం లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు ఇంచార్జీ తహసిల్దార్ ఎర్రయ్య తెలిపారు.



## రైతును రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

దామెర:సూర్య(మేజర్ న్యూస్) రైతులను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.గురువారం పెద్దాపూర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి పెద్దాపూర్ లో ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూఎ గ్రేడ్ ధర2320 రూపాయలు కామన్ రకానికి 2300 రూపాయలు చెల్లిస్తుందని, రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు.సన్న రకం ధాన్యానికి 500 బోనస్ అందిస్తున్నట్లు, ప్రభుత్వం నిర్ణయించిన ప్రకారం 17శాతం మాయిచర్ ఉండాలని అన్నారు.నిబంధనల మేరకు తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని, లారీలలో మిల్లులకు తరలించిన ధాన్యాన్ని అన్లోడ్ చేసే దగ్గర జాప్యం జరగకుండా చూడాలనీ సూచించారు.కేవలం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలలో మాత్రమేసన్నధాన్యానికి బోనస్ లభిస్తుందన్నారు. రైస్ మిల్లులో విక్రయాలకు బోనస్ వర్తించదని ప్రతి ఒక్క రైతుకుఅవగాహన



అన్నారు.ధాన్యం కొనుగోలుకేంద్రాల్లో మౌలికసదుపాయాల కొరత లేకుండా అధికారులు చూసుకోవాలని తెలిపారు .రవాణ, హమాలీ కొరత,గోనె సంచుల కొరత లేకుండా చూడాలని అన్నారు. తదనంతరం ఊరుగొండ పి ఎ సి ఎస్ ఆఫీసులో చైర్మన్, డైరెక్టర్ల సమక్షంలో రివ్యూనిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ బొల్లురాజువైస్ చైర్మన్ రాజా స్వామి, డైరెక్టర్లు చంద్రమోహన్, మధుకర్,శ్రీనుతదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపూర్ ఎస్ ఐ ని సన్మానించిన ఫ్రెండ్స్ యూత్ అసోషియేషన్ సభ్యులు

**-మీ సేవలను ఇలానే ఎల్లప్పుడూ అందించాలని కోరిన యూత్ సభ్యులు**



వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 14మేజర్ న్యూస్ సూర్య :మండల కేంద్రంలోని పాపయ్య పల్లి గ్రామపంచాయితీలో ఏర్పాటుచేసిన ప్రత్యేక గ్రామసభకు ప్రజాసమస్యల పరిష్కారానికై అడిగి తెలుసుకునే విషయావగాహన నిమిత్తమై ముఖ్య అతిథిగా విచ్చేసిన వెంకటాపూర్ మండల ఎస్ ఐ జక్కుల.సతీష్ ని మర్యాదపూర్వకంగా కలిసి షాలువాతో సన్మానించిన ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్ సభ్యులు,అధ్యక్షులు, భూపెల్లి రాకేష్,

పల్లేర్ల సతీష్,జానపట్ల రాజ్ కుమార్,సీనియర్ సలహా దారులు బండారిసురేష్,భూపెల్లి.సంపత్,కేడం సురేష్, తదితరులు, మరియు గ్రామపెద్దలు ఈకార్యక్రమంలో పాల్గున్నారు.

## సమగ్ర ఇంటింటి సర్వేను ఆకస్మిక తనిఖీ చేసిన అధికారులు





వర్దన్నపేట.నవంబర్14(మేజర్ న్యూస్ సూర్యసమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో భాగంగా ల్యాబర్తి మరియు కొత్తపెల్లి గ్రామాలను గోవింద రాజన్ జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి మరియు రామిరెడ్డి జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారి వరంగల్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ కార్యక్రమంలో జి. వెంకట రమణ ఎంపీడీవో వర్ధన్నపేట, అన్వేష్ పంచాయతీ కార్యదర్శి కొత్తపెల్లి , శ్రీకర్ పంచాయతీ కార్యదర్శి ల్యాబర్తి తదితరులు స్టాఫ్ పాల్గొన్నారు.

## చంద్రమ్మ జ్ఞాపకార్థం విద్యార్థులకు టిఫిన్ బాక్సులు, స్టడీ మెటీరియల్స్ అందజేత



దేవరుప్పుల నవంబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండల కేంద్రానికి చెందిన కీర్తిశేషులు అంబటి చంద్రమ్మ ఇటీవల మరణించగా వారి జ్ఞాపకార్థం మనువలు మనువరాండ్లు అంబటి రమేష్ అండాలు, అంబటి సోమయ్య విద్య దంపతులు, మొలుగూరి మొగులయ్య పద్మ, గూడ నర్సయ్య సునీత దంపతులు వారి కుటుంబ సభ్యులు మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు టిఫిన్ బాక్సులు, స్టడీ మెటీరియల్స్ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుల గణనకు వ్యతిరేకంగా బీజేపీ

**- బీసీ సమాజం పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి లేదు**

**- కుల గణన వ్యతిరేకిస్తున్న పార్టీలు ఖబడ్దార్**

**- కుల గణన పై ప్రజల్లో చైతన్యం నింపడంలో ప్రభుత్వ వైఫల్యం**

**- ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేసే ప్రయత్నం చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి**

**- కులాన్ని నమోదు చేసుకోవాలని బీసీ లకు పిలుపునిచ్చిన జాజుల శ్రీనివాస్ గౌడ్**

**- అన్ని కుల సంఘాలు ప్రజలకు కుల గణనపైన అవగాహన పెంచాలి - తీగల ప్రదీప్ గౌడ్**

**- ఎన్నికల లోపు కులాల లెక్కలు తేల్చాలి- రవి కృష్ణ గౌడ్**

**- ఉద్యమాల ద్వారానే కులగణన సాధ్యమైంది -ప్రొఫెసర్ కూరపాటి**



హన్మకొండ, నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం చేపట్టిన కులగణన కు వ్యతిరేకంగా బీజేపీ పార్టీ కుట్రలు చేస్తుందని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ మండి పడ్డారు. తాను చేపట్టిన కుల గణన చైతన్య యాత్ర లో భాగంగా గురువారం కాజీపేట ఫాతిమా జంక్షన్ లోని ఫంక్షన్ హాల్ లో ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మీడియా తో మాట్లాడుతూ కులగణన వ్యతిరేకిస్తున్న పార్టీ లకు పుట్టగతులుండవని హెచ్చరించారు. బీజేపీ పార్టీ కి బీసీ సమాజం పట్ల చిత్తశుద్ధి లేదని విమర్శించారు. సంక్షేమ పథకాలకు, సమగ్ర కులగననకు ఎలాంటి సంబంధం లేదని ప్రజలు భయందోళనలు వీడాలని అన్నారు.బీసీ రిజర్వేషన్ల పెంపుకే రాష్ట్రంలో సమగ్ర కులగణన జరుగుతుందని దీనివల్ల ఎవరికి నష్టం వాటిల్లబోదని తెలిపారు.కులగనన సేకరణకు వచ్చే ప్రభుత్వ ఉద్యోగుల విధులకు ఆటంకం కలిగిస్తున్న వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.కులగణన పై అగ్రకులనేతలు కుట్రలు చేస్తున్నారని బీసీ సమాజం కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపించారు.బీసీ కులాల లెక్కలు తేలే సమయం ఆసన్నమైందని,బీసీ కులాలు తప్పనిసరిగా కులగణన లో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.బీజేపీ నేతలకు చిత్తశుద్ధి ఉంటే కులగణపై కేంద్రాన్ని ఒప్పించాలన్నారు.కులగణపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి మీడియా ద్వారా రాష్ట్ర ప్రభుత్వం విసృత ప్రచారం కల్పించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.ప్రజలను చైతన్యం చేసి కులగణన పై ప్రజల్లో ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదన్నారు.

జాతీయ అధికార ప్రతినిధి తీగల ప్రదీప్ గౌడ్ మాట్లాడుతూ...కుల గణన పై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత అన్ని కుల సంఘాలపైన ఉందన్నారు. కులగణన ను బీసీ ప్రజలు నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్ తరాలను మోసం చేసినట్టే అన్నారు. రాష్ట్ర అధ్యక్షులు రవి కృష్ణ గౌడ్ మాట్లాడుతూ ... స్థానిక ఎన్నిక ల లోపు కులగణన పూర్తి చేయాలన్నారు. కులగణన ను అడ్డుకోవాలని చూస్తే దేనికైనా తెగిస్తామని హెచ్చరించారు. 30ఏళ్లు గా బీసీ ల కోసం పాటు పడుతున్నామని లెక్కలు తేలే కదా అడ్డు పడితే ఊరుకోబమన్నారు.ప్రొఫెసర్ కూరపాటి మాట్లాడుతూ..ప్రభుత్వం కుల గణన పైన ఇంకా ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. రాజ్యాధికారం సాధించేవరకు ఉద్యమాలు కొనసాగాలన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదురాజ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, బచ్చు ఆనందం, గౌడ రాష్ట్ర సంఘం అధ్యక్షులు బొనగాని యాదగిరి గౌడ్, బీసీ సంఘం నాయకులు ఏడునూరి రాజమౌళి, అసిస్టెంట్ ప్రొఫెసర్ చిర్ర రాజు, బీసీ విద్యార్థి నాయకులు అరెగంటి నాగరాజు, డాక్టర్ కూరపాటి రమేష్, అడ్వకేట్ సాయిని నరేందర్, తాడిశెట్టి క్రాంతి కుమార్, చిప్ప వెంకటేశ్వర్లు, జనగాం శ్రీనివాస్, కాసగాని అశోక్, మడిశెట్టి నాగరాజు పటేల్, తుపాకుల రవి, బీసీ సంఘం మహిళ నాయకులు మాధం పద్మజ దేవి, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపూర్ లో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ మండల సమావేశం




**-హాజరైన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్.**

**-వెంకటాపూర్ మండల నూతన కమిటీలు ఎన్నిక**

వెంకటాపూర్(రామప్ప) నవంబర్ 14 మేజర్ న్యూస్ సూర్య :ములుగు జిల్లా వెంకటాపూర్ మండలకేంద్రంలో ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ, అనుబంధ విభాగాల మండల స్థాయి సమావేశం మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాడపాక శ్యాం మాదిగ అధ్యక్షత జరిగిన ఈ సమావేశానికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి బుర్రి సతీష్ మాదిగ హాజరై మాట్లాడుతూ. ఎస్సీవర్గీకరణపై కమిటీలు,కమిషన్ల పేరుతో కాలయాపన చేయకుండా తక్షణమే ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే సిఎం రేవంత్ రెడ్డిని నమ్మి టీచర్ల ఉద్యోగ నియామకాల ద్వారా మోసపోయామని న్యాయం కోసం ధర్మ యుద్ధాన్ని కొనసాగిస్తా మని ఆయన అన్నారు. ప్రభుత్వం స్పందించి ఎస్సీ వర్గీకరణ ప్రకారమే ఉద్యోగ నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు.మాదిగ జాతికి జరుగుతున్న నష్టాన్ని జాతికి వివరిస్తూ చైతన్యం చేస్తూ మాదిగ గూడెంలు,పల్లెలు ఉన్న మాదిగ యువత మాదిగ జాతి ప్రజలు అహర్నిశలు శ్రమించాలని మందకృష్ణ మాదిగ జాతి భవిష్యత్తు కోసం తీసుకునే ఉద్యమ కార్యాచరణలో అందరూ భాగస్వాములు కావాలని అందుకు నూతన కమిటీలను నిర్మాణం చేయాలని సమావేశం లో వాక్యాణించారు. ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ అనుబంధ సంఘాల నూతన నిర్మాణాలు చేస్తూ వారిని చైతన్యం చేస్తూ అన్ని గ్రామాల నుండి మాదిగ యువత వచ్చేలా సమీకరించి ఎమ్మార్పీఎస్ బలోపేతం చేయడమే లక్ష్యంగా పనిచేయాలని. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన నిర్మాణాన్ని చేపడు తున్నామనిఅన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జాతీయ నాయకుడు ఇరుగు పైడి మాదిగ,ఎంఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు మడిపల్లి శ్యాంమాదిగ,ఎమ్మార్పీఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు పుల్లూరు కర్ణాకర్ మాదిగ, మాదిగ ఉద్యోగుల సమాఖ్య ములుగు జిల్లా కో ఆర్డినేటర్ నెమలి నర్సయ్య మాదిగ, తుడుందెబ్బ రాష్ట్ర కార్యదర్శి ఈక జగ్గారావు, తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు చింత కృష్ణ, ఎమ్మార్పీఎస్ గోవిందరావు పేట మండల అధ్యక్షుడు ఎనగందుల మొగిలిమాదిగ,వెంకటాపూర్ మండలంలోని మాదిగ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

**సమావేశంలో వెంకటాపూర్ మండల నూతన కమిటీల ఎన్నిక**

అనంతరం వెంకటాపూర్ మండల కమిటీలు ఎన్నుకున్నారు.ఎమ్మార్పీ ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా మోరె లింగ స్వామి మాదిగ,ఎమ్మార్పీఎస్ వెంకటాపూర్ మండల అధికార ప్రతినిధిగా అల్లం కొండ కుమార్ మాదిగ, ఎంఎస్పీ వెంకటాపూర్ మండల అధ్యక్షుడిగా దొమ్మటి రమేష్ మాదిగ, ఎంఎస్పీ వెంకటాపూర్ మండల కార్యదర్శిగా కర్ణాకర్ మాదిగ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

# తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్




### విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

### మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య:భారత మొదటి ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీ చిఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ పూల మాల వేసి నివాళులు అర్పించారు.బాలల దినోత్సవం, మానవతావాది తోపుడు బండి సాదిక్ స్మారకార్థం గురువారం రోజున వడ్డేపల్లిలోని ఒయాసిస్ చారిటబుల్ ట్రస్ట్ విద్యార్థులకు పుస్తకాల పంపిణీ, అల్పహారం అందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...భారత దేశ మొదటి ప్రధాని నెహ్రూ కి పిల్లలు అంటే ఎంతో ఇష్టమని అన్నారు.దేశ భవిష్యత్ తరగతుల గదుల్లో, చిన్నారుల చేతుల్లో ఉందని అన్నారు.ప్రపంచంలో అత్యధిక యువ శక్తి కేవలం భారతదేశంలోనే ఉందని అన్నారు.షేక్ సాదిక్ అలీ మానవతావాది అని కొనియాడారు. చిన్నారులకు ఉచితంగా పుస్తకాలు అందించి, వారి జ్ఞానాభివృద్ధి తోడ్పాటునందించిన మంచి మనసు ఉన్న మనిషి అని కొనియాడారు.చంద్ర ప్రకాశ్ అనాథ పిల్లలను చేరదీసి వారి బాగోగులు చూసుకోవడం అభినందనీయమని అన్నారు.ఒయాసిస్ చారిటబుల్ ట్రస్ట్‌కు ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 30 ఏండ్లుగా వారు చేస్తున్న సేవలను కొనియాడారు.కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఇమ్మడి రాజు లోహిత, బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు నర్సింగ రావు(చిన్న), విద్యార్థి నాయకులు గండ్రకోట రాకేష్ యాదవ్, స్నేహిత్, నాయకులు ఆకుల మధు, మహేందర్, ప్రదీప్, ఉమేర్, హుస్సేన్, రవి, జేకే, అనిల్, నాగరాజు, విజయలక్ష్మి, సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభించిన ఎమ్మెల్యే నాయిని




హనుమకొండ ప్రతినిధి , నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య: 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను గురువారం వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. హనుమకొండలోని జిల్లా గ్రంథాలయంలో ఏర్పాటు చేసిన ఈ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జ్యోతి ప్రజ్వాలాన్ చేసి కార్యక్రమాన్ని ప్రారభించారు. దాదాపు వారం రోజుల పాటు సాగె వారోత్సవల్లో గ్రంథాలయ పాటకులు పాల్గొనాలని, యాజమాన్యం నిర్వహించే వివిధ క్రీడా పోటీలలో పాలు పంచుకోవాలని ఎమ్మెల్యే నాయిని పిలుపునిచ్చారు. గతంలో రాజకీయ ప్రస్థానంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా పదవి చేపట్టానని నాట ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక చొరవతో 20రూపాయలు ఉన్న ఇంటర్నెట్ సేవాలను కేవలం 5 రూపాయలకే ప్రవేశపెట్టిన విషయాన్ని గుర్తు చేశారు. హనుమకొండ జిల్లా గ్రంథాలయాల్లో చదువుకొని ఉన్నత స్థాయిలో నిలిచినా పూర్వ విద్యార్థులు గ్రంథాలయ అభివృద్ధికి ముందుకు రావాలని ఎమ్మెల్యే నాయిని పిలుపునిచ్చారు.వారం రోజుల్లో నూతన చైర్మన్ నియామకం జరగనున్నదని, అన్ని విధాలుగా గ్రంథాలయాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రంథాలయం సిబ్బందికి వేతనాల జాప్యం పట్ల రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్తానని త్వరలో శాశ్వత పరిష్కరం కల్పిస్తామని అన్నారు.

## ఘనంగా జవహర్ లాల్ నెహ్రూ జయంతి

కేసముద్రం,నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): భారతదేశ మొట్టమొదటి ప్రధాని, దివంగత జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు,టౌన్ అధ్యక్షులు రావుల మురళి, టీపీసీసీ సభ్యులు గుగులోత్ దస్రూ నాయక్, సీనియర్ నాయకులు బండారు దయాకర్ తో పాటు పలువురు నాయకులు జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జవహర్ లాల్ నెహ్రూ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు దామెరకొండ ప్రవీణ్ కుమార్,మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ ఆయుబ్ ఖాన్, మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న, మైనార్టీ మండల అధ్యక్షుడు రఫీ ఖాన్, తరాల సుధాకర్,ఎండీ తాజొద్దీన్,పోకల శ్రీనివాస్, గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వేంకట్ రెడ్డి,జల్లె యాకాంబరం,ప్రతాప చారి,ఎండీ రషీద్ ఖాన్, బాదావత్ శంకర్,ఎండీ నవాజ్



అహ్మద్,వెలిశాల కమల్, బాదావత్ సుమన్, నయీం,గుంటి రామచందర్,బాలు నాయక్,హనుమ, ఎండీ అలీం, మద్ది శ్రీనివాస్ రెడ్డి,కళాధర్,బధ్య, బాల్ మోహన్, ఉప్పునుతల శ్రీను,గొట్టం రమేష్,సురేష్, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతూ మృతి



కేసముద్రం,నవంబర్ 14, మేజర్ న్యూస్ (సూర్య): అనారోగ్యంతో బాధపడుతూ ఓ వ్యక్తి రైల్వే స్టేషన్ సమీపంలో మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. ఎస్ ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం... గూడూరు మండలం, రాజనపల్లి గ్రామ పరిధిలోని కాలనీ తండాకు చెందిన ధరావత్ రవీందర్ (27) గత కొంతకాలంగా టి.బి జబ్బుతో బాధపడుతూ గుంటూరులోని ఓ హాస్పిటల్ లో చికిత్స చేయించుకుంటున్నాడు. ఈ క్రమంలో బుధవారం ఉదయం గుంటూరు వెళ్లి చికిత్స చేయించుకుని, తిరుగు ప్రయాణంలో గురువారం ఉదయం కేసముద్రం రైల్వే స్టేషన్ లో దిగి అస్వస్థతో బాధపడుతూ రైల్వే స్టేషన్ ఆవరణలో రక్తపు వాంతులు చేసుకొని అక్కడికక్కడే మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు.విషయాన్ని బంధువుల ద్వారా తెలుసుకున్న మృతుడి భార్య అనూష స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

## ఉచిత మెగా నేత్ర వైద్య శిబిరం



కేసముద్రం,నవంబర్ 14 మేజర్ న్యూస్ (సూర్య):మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండల కేంద్రంలో శరత్ కంటి ఆసుపత్రి, కేసముద్రం వ్యవసాయ మార్కెట్, కేసముద్రం,ధన్నసరి సహకార సంఘాల చైర్మన్లు గంట సంజీవరెడ్డి, మర్రి రంగారావు,దీకొండ వెంకన్న ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని హరిహర ఫంక్షన్ హాల్ లో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 450 మందికి పైగా కంటి పరీక్షలు చేయించు కున్నారు.వందమందికి కంటి శస్త్ర చికిత్సలు చేయడానికి సిఫారసు చేశారు.

## స్థానిక సమస్యలపైహుస్సేన్ నాయక్ ని కలిసిన మండల బిజెపినాయకులు



నెల్లికుదురు నవంబర్ 14 మేజర్ న్యూస్(సూర్య) మహబూబాబాద్ జిల్లాలో పర్యటించినజాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోతో హుస్సేన్ నాయక్ ని గురువారం మండలబిజెపి శ్రేణులుమహబూబాబాద్ జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసిమండలంలోనిపలు సమస్యలపైవివరించగా సానుకూలంగా స్పందించారనిమండల నాయకులు తోట రమేష్ తెలిపారు.కలిసినవారిలోనల్లానిపాపారావు,కుక్కల ఐలయ్య,చందురాజ,ప్రభాకర్రెడ్డి,సురేష్,రంజిత్,శివసాయి,సుధాకర్,యాకిరెడ్డి,సురేష్,సుందర్,మనోజ్ తదితరులుఉన్నారు.

## సమగ్ర సర్వేను పరిశీలించిన జెడ్పీ సీఈఓ విద్యాలత



వేలేరు నవంబర్ 14 సూర్య న్యూస్ ఇంటింటి సమగ్ర సర్వేకు మండల ప్రజలు సహకరించాలని జిల్లా జెడ్పీ సీఈఓ విద్యాలత కోరారు. గురువారం ఎంపీబీఓ లక్ష్మీప్రసన్నతో కలిసి మండలంలోని మల్లికుదుర్ల, గుండ్లసాగర్,పీచర, వేలేరు గ్రామాల్లో జరుగుతున్న సమగ్ర ఇంటింటి సర్వేను ఆమె పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఎమ్యూనేటర్లు తప్పులు లేకుండా సర్వే చేయాలని,గ్రామాల్లోని అన్ని కుటుంబాల వివరాలను విధిగా సేకరించి రికార్డుల్లో నమోదు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల సూపర్వైజర్లు, గ్రామపంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## సోమయ్య పార్థివదేహానికి నివాళులర్పించిన నల్ల శ్రీరాములు



దేవరుప్పుల నవంబర్ 14 (మేజర్ న్యూస్ సూర్య):దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల సోమయ్య అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న దేవరుప్పుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు సోమయ్య పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు కాసారపు ధర్మారెడ్డి, బోనగిరి యాకస్వామి, పులిగిల్ల వెంకన్న, రెడ్డిరాజుల రమేష్, బానోతు రామచంద్రు, గూగులోతు నరేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు కూకట్ల కొమురయ్య, మాజీ సర్పంచ్ పులిగిల్ల మల్లయ్య, కాంటూరు నర్సింగరావు, మాసంపల్లి నరసయ్య, గ్రామ యూత్ అధ్యక్షులు పులిగిల్ల అఖిల్ త దితరులు పాల్గొన్నారు.

# అధికారులపై దాడులను పార్టీలకు అతీతంగా ఖండించాలి




### పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హన్మకొండ ప్రతినిధి, నవంబర్ 14, మేజర్ న్యూస్ సూర్య:విధి నిర్వహణలో ఉన్న వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఐఏఎస్ పై కొంతమంది రైతుల పేరు మీద జరిపిన దాడికి , కొడంగల్ డెవలప్మెంట్ అథారిటీ యొక్క ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి మీద జరిగిన దాడిని హనుమకొండ జిల్లా ఉద్యోగ సంఘాల జేఏసీ పక్షాన తీవ్రంగా ఖండిస్తు కలెక్టరేట్ ఆవరణలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జ్ లు ధరించి పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ దాడి ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి చాలా సీరియస్ గా వున్నారని దాడిలో పాల్గొన్నవారిపై,వారిని ప్రోత్సహించినవారిపై తప్పక కఠిన చర్యలు వుంటాయని అన్నారు.జరిగిన సంఘటనలను పార్టీలకు అతీతంగా ఖండించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి గా ఉంటూ ప్రజా సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తూన్న అధికారులను దూషించడం,బెదిరించడం సరియైనది కాదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న సర్వేకు అడ్డంకులు సృష్టిస్తూ, ప్రెస్ మీట్ లు పెడుతూ అధికారులను నిలదీయమని కొంత మంది ప్రజలను రెచ్చగొడుతూన్నారని వారు తమ పద్ధతీ మార్చుకోవాలని హెచ్చరించారు. చట్టానికి ఎవరు అతిథులు కారని ఎప్పటికైనా చెడుపై తప్పనిసరిగా మంచి గెలుస్తుంది అని అన్నారు.ఉద్యోగులకు అనునిత్యం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులకు సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తూ భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూస్తుందని అన్నారు.ఈ ధర్నాలో టీ ఎన్ జీ ఓస్ కార్యదర్శి బైరీ సోమయ్య,అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణు గోపాల్,కోశాధికారి పనికెల రాజేష్,కేంద్ర సంఘం నేతలు శ్యామ్ సుందర్,కత్తి రమేష్,రాము నాయక్,సారంగపాణి, మోయిజ్, లక్ష్మీ ప్రసాద్, గెజిటెడ్ అధికారుల సంఘం నేతలు మురళీధర్ రెడ్డి,డాక్టర్ ప్రవీణ్,అన్వర్, చంద్ర శేఖర్ ,శ్రీనివాస్ రెడ్డి, పాక శ్రీనివాస్,మాధవ రెడ్డి,గౌపు రఘుపతి రెడ్డి,పెన్షనర్ల సంఘం నేతలు సర్వర్ హుసేన్,గోవర్ధన్,ఎలక్ట్రిసిటీ జేఏసీ సంపత్ రావు ,ఉద్యోగ సంఘాల నేతలు రాజమౌళి,సురేష్,రాజేశ్వర్ రెడ్డి,భగవన్ రెడ్డి, రాజేష్ ఖన్నా,గోపి కృష్ణ,ప్రవీణ్,అశోక్,రాజీవ్, అనూప్,ప్రణయ్,పృధ్వీ,శ్రీనివాస్, యమున, సరస్వతి, పావని,శ్రీలత, రాజమణి,రజిత,స్వాతి,మెహబూబ్, రఫీ,ప్రణీత్,రవి, తదితరులు పాల్గొన్నారు.

# పంచకూట శివాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించిన వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల





కుడా చైర్మన్ ఇనగాల

### వెంకట్రామ్ రెడ్డి ని సన్మానించిన ఆలయ కమిటీ

ఆత్మకూరు నవంబర్ 14 ఆత్మకూరు మండల కేంద్రంలోని పంచకూట శివాలయాన్ని సందర్శించిన ఇనుగాల వెంకట్రామ్ రెడ్డి శ్రీ పార్వతీ సమేత మహాదేవ స్వామి పంచకూట ఆలయ పునప్రతిష్ట జరిగిన సందర్భంగా గురువారం రోజున దేవాలయాన్ని ఇనగల చారిటబుల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్ట్ డాక్టర్ పి వివేకానంద్ రెడ్డితో కలసి మహాదేవ స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించిన వరంగల్ కూడా చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డి ఈ సందర్భంగా ఆలయ కమిటీ వంగాల బుచ్చిరెడ్డి, కమిటీ సభ్యులు బూర కిషోర్, రేవూరి దేవేందర్, పాపని రవీందర్, రేవూరి జైపాల్ రెడ్డి ఊపుల సుదర్శన్ తోట కుమారస్వామి, సిరాపురం సంపత్, తదితర కమిటీ సభ్యులు వారిద్దరిని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా ఇనగాల మాట్లాడుతూ 11వ శతాబ్ద కాలం నాటి నుండి ఈ ఆలయాన్ని పునర్నిర్మానం చేయాలని సంకల్పంతో 5 ఏండ్లు కృషి చేసిన ఆలయ పునర్నిర్మాణ కమిటీని అభినందించారు.. ఈ ఆలయానికి సహకరించిన దాతలకు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు.మాజీ జడ్పీటీసీ కాకేర్ల రాదిక రాజు,స్థానిక మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బరుపట్ల కిరీటి, మండల నాయకులు వడ్డేపల్లి ప్రసాద్,మాజీ సర్పంచ్ బూర రాజేందర్, చిదిరాల రాంరెడ్డి, కోమాండ్ల చెంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

